నగు రామకృష్ణుని నర్హామారీతి
వర్ణించు కవిరాజె వరుఁ డన్నిగతుల.

రై - ల్వే లై. మ.

సంస్థానమున రైలు సాగింపనెంచి
బెంగాలు నాగపూర్ పేరను బరఁగు
రైలువేయధికారి ప్రతతితోఁ దనదు
సీమమును జర్చింపఁ జిత్తాన నెంచి

తనరాజ్యమున రైలు దారినిఁ దానె
స్వయముగ నీక్షింపఁ బయనమై నాఁడు
జయపురి, బొరిగొమ్మ నరవినిఁ గాంచి
నవరంగపుర భూమి నరిచెడు వేడ్కఁ
బరికించి యచ్చటి ప్రజ లతిసూక్ష్మ
పద్ధతి లక్కఁతోఁ బ్రతిమలు మఱియుఁ
బెట్టెలు, బరిణెలు వివిధరీతులుగ
నలుపుట వీక్షించి సన్నద్ధు లిచ్చి
వారికి లక్కను వనములయందుఁ
గడుస్వల్పమగు పన్ను కట్టుచుఁ బడయ,
అటనుండి యుమరుకోటను నూరు కరిగి
యచ్చటి కానన మంతయుఁ గాంచి
రైలును నడపెడు రథ్యలఁ గనుచు
నడ్డుదారుల గుండ నరిగినాఁడపుడు
విజయనగరమున వెడలిన యట్టి
రాయపూర్ రైలువేర్లైనున కాని
కాగ్రిలు రాయఘడయన్ గ్రామంబునకును.

పంచదారమఅ.

అరిగి యచ్చటి భూములారసి చెఱకుఁ
దోఁటలు నాటింపఁ దోరమౌ లాభ
మగు నంతియేకాదు యంత్రము నొకటి
పంచదారను జేయఁ బాదు కొల్పెదను
ఈసీమము నెఱవేర్ప నెంతేనిఁ దగును
గున్నము సుబ్రావు కుదురైనవాఁడు
వానిని బిలిపించి వలయు భూములను

రా మ కృ ష్ణ ము

దరఖాస్తుపై నిచ్చి ధనమిచ్చి పైఁగఁ
బ్రోత్సాహమును జేసి పోషింతు జనుల
నని యెంచి సుబ్రావు నాక్షణమ్మున నె
రావించి పొలమిచ్చి రావు తమ్మునకుఁ
గూడను బొలమిచ్చి గుణపురమునకు
నేఁగి. యచ్చటనున్న పృథ్వీనిఁ గాంచి
తన కసిస్టెంటును దగు బంధువైన
రామశేషయ్యకు వ్రాసిచ్చె భూమి
సుఖపడుమని చెప్పి శూరుఁడాతండు

క ల్యా ణ సిం గ పూ రు పి తూ రీ.

కల్యాణసింగపూర్ కడ పితూరీలు
రేఁగినవని విని రివ్వున నేఁగె
ఏజెంటునకు వ్రాసి యేతేరఁ దనదు
వెంటఁ బటాలముల్ వేలకొలంది
ఏఁగియేఁగినతోడ నెల్ల మూలలకు
నాపటాలమ్ముల నంపి యెందెందుఁ
జెలరేఁగి దుండగుల్ చెఱచుచున్నారో
కనిపట్టి కడువడిఁ గాల్చుఁడీ యంచు
నానతినిడి వారి హోవడి నాఁగి
రైతులఁ బిలిపించి ప్రణయమ్ము మీఱ

ము స్తా జ రీ ర ద్దు.

కష్ట నిష్ఠురములఁ గనుఁగొని వారిఁ
గాపాడి నభయంబుగాఁ బల్కెనపుడు

ఆత్మహాగ్నులు తాఁక నగుఁగాని వేఁడి
సహాసంబుగా నీరు చల్లనిదెగద.
ప్రాఁతజాకీ లీయవలదని చెప్పి
ముస్తాజరీవల్లఁ బూర్వమునుండి
రైతులు పడుచున్న రాపిడిపోవ
ముస్తాజరీ రీతి పూర్తిగ నపుడు
పోఁగొట్టి వారికిఁ బూర్ణమోదంబు
కలిగించి శాంతిని గలిగించి ప్రజకుఁ

కలకత్తా ప్రయాణము.

గ్రిచ్చుజ చనినాఁడు కలకత్త పురికి
రైలువేయధికార్ల రావించి నాఁడు
వారికి విందులు పచరించి నాఁడు
విందుకుడ్చిన వెన్క వివరించినాఁడు
రాయఘడ్‌లో నున్న రైలున కంటె
యమునకోటను దాఁటి యొయ్యాన నద్ది
నవరంగపురమును నటు బోరిగొమ్మ
రామగిరియును బరాబరి దాఁటి
మల్కానగిరి మోటు మఱి కూనవరము
భద్రాద్రి దాఁకను బఱవంగ రైని
జేయుఁడు భూమియు స్లీపర్లు మేము
ఉచితంబుగా మీకు నుత్సాహ మొప్ప
నిత్తుము, భద్రాద్రి యేలూరుల నడు
దారి మహారాష్ట్రీ దక్షిణ రైలు
కంపెని వారలు కావింతురీ రైలు.

నావిని వారక లచ్చంతమోదంబు
చెంది యాక్షితినే చేయుదు మనుచు
వాగ్దాన మొనరింప వత్తె యటంచు
మన రామకృష్ణుఁడు మఱిమఱి పొంగి
నాత్రేయసునకు వచ్చె వచ్చి నంతటనె

విశాఖపట్టణము హవామహల్.

రాచకేళికిఁ దగ్గ రమ్య సౌధంబు
తనజేని కచ్చుటఁ దనరారకుంట
దక్షాకు లొచ్చని తలపోసి యెడఁద
సంభ్రమంబుప్పిక్కనే చక్కఁ గట్టించె
బ్రాసాద మొక్కటి వర్ణింప వశమె
దాని యందంబును దానిదౌ తీరు
పదితాళ్ల యెత్తుగా వసుధాస్థలంబు
పూడ్పించి దానికి ముందును వెనుక
బ్రహ్మాండమగు ప్రాతిప్రహరినిఁ బెట్టి
ప్రహరికి మధ్యగాఁ బ్రాసాదవరము
గట్టించె నాగ్రాను గల సెలప్రాళ్లు
వేనవేల్ తెప్పించి వెల్ల వేయకయె
తెల్లఁగా మెఱసెడు దివ్యమౌ శిలలు
అరుణకాంతుల నీను నట్టివౌ శిలలు
ఆకుపచ్చగనుండు నట్టివౌ శిలలు
నీలిరంగులఁ గ్రక్కు నెఱవైన శిలలు
వానిపై నడిచెడు వారల రూపు
లగపడు నిగనిగ లడరెడు నట్టి

కృత్రిమ స్థలములు కోమల శిలలు
గలుగు నా ప్రాసాద గరిమంబు గాంచి
హోళిమై మింటిపై సరిగెదు నట్టి
వైమాని కావళి వైజయంతముగ
వగచి గ్రద్దన వచ్చి పరికించి చూచి
రామకృష్ణాక్షరరాజి వీక్షించి
వెలువెలఁ బాఱుచు వెడలుచు నుండు.
వైటుహాలును గాంచి వచ్చిన యట్టి
వైస్రాయి యంతటి వాఁడును గూడ
నామేడ పోఁడిమి నారసి సంత
యెచ్చెరుపాటు తా నాత్మలోఁ జెందు
ప్రాసాద రాజమై వజలు సర్దాని
పైభాగమునయందు బారులు దీరి
స్ఫూర్తిమిన్ కాంతలు హేలమై సలుప
దారుస్థలకములు దాపిన పెద్ద
హాలును గట్టించె నందఱు మెచ్చ
సౌధాన కెదురుగా సాయాహ్నములను
విశ్రాంతి గైకొన వివిధ జనంబు
సొగసైన రంగులసోఫాలు దీర్చి
సోఫాలపైఁ గూరుచుండిన వారి
కభిలతరంగాలయందుండి వచ్చు
చల్లని గాలులు శ్రమదీర్చుచుండు.

సంస్థానాభివృద్ధి.

శ్రమమెఱుంగని మన రామకృష్ణుండు
ఆ హావామహాలునయందుఁ గూర్చుండి

రా మ కృ ష్ణ ము

తరతరంబులనుండి తగవుల తెగక
బాధించుచున్నట్టి వ్యాజ్యంబు లెల్లఁ
బ్రాడ్వివాకత్వంబు వాక్చతురతయుఁ
గనుపర్చి తీర్పఁగాఁ గాంక్షించి యపుడు
మాడుగుల జమీనాయు మఱి పాచిపెంట
బెసముకటకమ్ముల విభులకుఁ దమకుఁ
గల తగాదాలదా కల సూపెట్టింగి
దూరమూాయి రాజుల సందఱుఁ గలిసి
కుడిచిన చోటునఁ గూర్చుండఁగాఁ బోక
కూర్చున్న చోటునఁ గునుకఁగాఁ బోక
పవలును రాత్రియుఁ బయనముల్ చేసి
యాజమీందారుల కలవెన్ను లిచ్చి
క్షితిపతికిని వాని చెలియలి కున్న
తగవులఁ దీరిచి తగుకీర్తి గాను
తన రాజ్యసీమలోఁ దద్రాజ్యములను
గలుపక; సంతృప్తి గాంచక మంత్రి

సం స్థా నా దా య వృ ద్ధి.

సామ్రాజ్య భాగ్యంబు సాలునాలుపకుఁ
పండ్రెండు లక్షలు పై దాఁట దన్న
మాటను బోఁగొట్టి మఱియాఱు లక్ష
లాదాయ మరుదెంచు నట్లుగాఁ జేసి
గౌతమీగంగను కంఠ మాలికగఁ
దనరాజ్య లక్ష్మికిఁ దగఁజేయ నెంచి
భద్రాచలము రాజు పజ్జకు నరిగి

యమ్మాఁగా నెంచిన యతని రాజ్యంబు
శేరంబు నాశించి వీలుఁగా నెంచి
యూతని యభిమత మంతయు నెఱిఁగి
క్రిమ్మాజ వచ్చెదగా యని పలికి
సంతోషపెచికా సమితిపైఁ దేలి

ఆంధ్ర విశ్వకళా పరిషత్తు.

చెన్నపురమ్మును జేరఁగాఁ జనియెఁ
జేరిన తోడనే చిత్ర మదేమొ
శ్రీరామచంద్రదేవ్ క్షితిపేంద్రు పటము
పత్రికలందెల్లఁ బ్రకటింపఁ బడియె.
ఆంధ్ర విశ్వకళాలయసభకు నతని
హోరిఛాన్సలరుగఁ బ్రభుత్వము నిలిపె
నని యది కాంచుచు నాంధ్రదేశంబు
నందలి వారెల్ల హర్షించి నారు
రామకృష్ణుని శక్తిఁ బ్రణుతించి నారు.

జయపురాగమనము.

అటనుండి పయనమై యరుదెంచె నతఁడు
జయపురంబునకును జయవెట్ట జనులు
దారిలో గుడివాడ దగ్గఱనున్న
పచ్చి బాలెంతయా భార్యను గాని
పసిపాపనుం గాని పరికింప లేదు
కార్యభారంబునఁ గాల్రిలుచు నుంట.

రా మ కృ ష్ణ ము

శ ర దృ తు వు.

కుంభజన్ముఁడు మింటి కొమ్మునఁ బొడమె
నింపుగ దిసివన్నేఖు లన్నియును
కలఁకలు విడనాడి కడు నిర్మలముగ
నుడికాసు నీళ్లుల మాంద్రిగాఁబాతె
శారద కాలమన్ జనుఁడు మంత్రికిని
విరిసిన జెల్లుపూ వింజామరముల
వీచెను మెల్లఁగా విశదభావమున
ఆరఁగాఁ బండిన యా వరిచేలు
క్రైవాలి మంత్రికిఁ గావించె నతులు
వంకంబు లింకఁగా బాటలు పోలిచెఁ
బంకమింకిన యట్టి వారి చందమున.
తడిపొడి ధాన్యంబు తట్టలోఁ బోసి
కొనివచ్చు కాంతలు కొంప చేరకయ
చిత్తజల్లునఁ దల చీరలు దడియఁ
జెట్లమాటున కేఁగి చీరలు పిడిచి
రంతలో నెండరా నరుసంబు చెంది
క్షణములో నింటికి సరసర నరిగి
యుత్సాహమునఁ గొల్చు నడకంగఁ బెట్టి
యెండలోఁ జాఁపపై నెండఁగాఁ బెట్టి
యాకాశమున మబ్బు నట్టె వీక్షించి
పాలకేడ్చెడు చంటి పాపల నింటఁ
బడవైచి కడుఁ దడఁబాటును జెంది
లబలబ లాడుచు లంఘింప నటకు
నింతలోఁ బెంపుడు నిజ్జు లాకొల్చు

బొక్కఁచుండఁగ దారిఁ బోయెడు పుష్ప
లావిక లడి కని శావం బెసంగఁ
గలువకాండల వాని గద్దించి మోఁద
నాకందమున వారి నగ్గించి తడయ
కాధాన్యమును పట్టు లందుల నింపి
పరుగున నింటి లోపలవై చి క్రొనిరి.
గోరాజు క్రొమ్ముల గోరాడ గట్టు
ఫ్రలు కదిగినంతనే పొలిచెడు కత్తి
కరణిగా గగనంబు గనువిం దొనర్చు
గాడవళ్ళచే నిరఁ గోతురన్ భీతి
వరిచేలు మింటికిఁ బఱచెనో యనఁగఁ
బఱచెను జిలుకలు వదనంబు లందు
వరిమెన్ను లిటునటు వ్రాలి పిఁగంగ.
సత్తు ముంగరలతోఁ జనుచున్న స్త్రీలు
గ్రుడ్లతోఁ జను చీమ గుంపట్లు తోఁచె.
భాసుర శారద వాసర నిశలఁ
బుచ్చపూవుల నారఁ బోసిన యట్లు
వెలుఁగొందె వెన్నెల విశదంబుగాను
బిండారఁ బోసిన విధముగా నున్న
పండు వెన్నెలలోన బాల బాలికలు
వెన్నెల వత్తుల వేడ్కఁతో నాడ
నత్తింటి యందున్న యల్లుఁ గుఱ్ఱండు
పండుకొండని వారిఁ బదరంగ సాగ
మాజోలి నీ కేల మాబావ! నీవు
పండుకో మాయక్క పాపము తాను

రా మ కృ ష్ణ ము

నిద్రి లేకుండఁగా నీరాక వార్చు
నని వెక్కిరింపఁగా ననుఁగు మజ్జఁడలు
తలవాంచి యాతఁడు తనగది కేఁగె.
అంతలో ముసలమ్మ లావులింతలకు
చిటికెల తాళముల్ చిక్కన వైచి
రంపజ్జ మీరింక రండు లోపలికి
మంచులో నాపుట మంచిది కాదు
అంచు వాక్రొనుచున్న యవ్వల నవ్వి
పిల్లలు గంతులు వేసిరి మిత్రుల
పిల్లలు కేకలు వేయుచు నుండ
నిద్దుర పట్టక నింపాదిగాను
చుట్టలు ముట్టించి చూడఁగా వచ్చి
యురుఁగులగోడలె యాసాను గాఁగఁ
గూర్చుండి పెద్దలు గుసికిపాటులను
చేయుచు నుండఁగాఁ దెల తెల్లవాఱె.

వ స రా వే డు క లు.

మంగళ గీతముల్ మధురమ్ముగ గాను
పాడుచు వందులు వసుధాతలేశు
మేలుకొల్పుచు నుండ మేళ తాళముల
దేవినిఁ బూజింపఁ దివిరి యర్చకుఁడు
సాగరమ్మున నుండి జలములు తెచ్చె.
అంతలో మంత్రి తా నచటికి వచ్చి
కోటలోబురుజుపై కొమ్మున నెత్తె
సూర్య పతాకంబు చూపఱు పొగడ

దసరాకు వయ్యాది తగు చిహ్నమాట
జయప్రద పౌరులు జయవెట్టి నారు
చుట్టాల రమ్మనుచును వ్రాసినారు
కొంపలు శై చేసికొన్నారు నెమ్మి
కుప్పలు నూర్చి కొల్తుము గాని
గుడ్డల నరువిమ్ము కోమటిబాబు !
దసరాలు వెళ్ళుటే తడవుగా బాబు !
బారంగిచేల్ కోసి పట్టుక వత్తు
కోకగుడ్డొక్కటి కోడలిదాని
కివ్వండి యనుమాన మింత లేకుండ
నాసంగ తీయూరి నడిగడ్డ నున్న
యండలు మీరిప్పు డడుగంగ వచ్చుఁ
డిరకాసు లేకుండఁ దెచ్చి యిచ్చెదను
సెట్టిగారూ ! వేగఁ జీర యివ్వండి;
మారాజు దసరాకు మామూలు లిచ్చు
మామూలు మీకిత్తు మాపాని కొక్క
కోటుగుడ్డీయుఁడీ కుదురు లేకుండ
వేఁపించుచున్నాఁడు వేగిర మిడుఁడి
సెట్టిగారూ ! లెంకు శీఘ్రంబుగాను
బదిగంట లాయెను బనియున్న దండి
అని కోమటిండ్లపై నందఱు జనులు
నీఁగలు మూఁగిన ట్లైగఁ బ్రాఁకుచుండ
నంగడి వీధుల నలబల మెచ్చె
పేఁటలఁ గోటను వేడుకల్ హెచ్చె
ఉద్యోగు లాకరిపై నొక్కరు పడుచు

నిటునటు వడివడి నేఁగుచు నుండ
నుత్సవంబులఁ గాంచ నుత్సాహ మడరఁ
పలుస్థలంబుల నుండి పలువిధజనులు
కాపులు దాపులు గానరాకుండ
వేఁపుచు ఘూర్ణిలి దిప్పుచు రాఁగ
మింటిపై నాషాఢ మేఘముల్ గాంచఁ
గనుఁగొని నెమ్మళ్లు క్షామ్రఘ రాగ్రిములఁ
పింఛమ్ములను విప్పి పెంటులం గూడి
స్వేచ్ఛగా నృత్యముల్ చేయఁగాఁ దొడఁగె
నారస పక్షు లాఘాయలఁ గాంచి
వాక్షి కార్ద్యములుగా వగచుచు లోన
ఱెక్కల నల్లార్చి ఱెక్కించి మెడలు
గొంతెత్తి కేంద్రించి కూయఁగాఁ దొడఁగె.

భి ల్లు లు, ప ర దే శా గ తు లు.

అవికాంచి భిల్లులు న్యాత్మ లుప్పొంగఁ
గోటను గాంచఁగా గుంపు గుంపులుగ
సత్తుతోఁ జేసిన సరిక్రొత్తనగలు
గాళ్లను జేతులఁ గంఠాలఁ దాల్చి
సప్త వర్ణంబుల జానొంపు సట్టి
చాలిచాలని వస్త్ర చయములఁ దాల్చి
చెవులలోఁ బూవులఁ జెరివి చక్కఁగను
ఆముదమ్ముల రాచి యంటఁగా నొక్కి
తల కొక్కరీతిగాఁ దలకాయ దువ్వి
నాఱల కంచుకాల్ చక్కఁగాఁ దాల్చి
చిఱుచిఱు నవ్వుల చిఱుతపాపలను

నక్షత్రకోటిక నభువీథులఁ బడి
వచ్చుచుఁ బోవుచు బారులు దీర;
నన్యదేశాగతు లైనట్టి వారు
వారల సొబగులు వారల భాష
వారల వేషాలు వారల కులుకు
వారల గరగర వారల హొయలు
వారల భావాలు వారల రుచులు
వారల వన్నెలు వారల కందు
వారల నడకలు వారల చూపు
వారల యేపులు వారల కోపు
వారల నృత్యంబు వారల పాట
వారల కేకలు వారల పనులు
వారల కట్టులు వారల బొట్టు
వారల హావాలు వారల పసలు
వారల తెలువులు వారల తీరు
వారల తిర్యముల్ వారల నీటు
అచ్చెరువాటుతో నారయు చుండ
బాజా బజంత్రీలు వాయిద్యమ్ములను
ఉత్కళాంధ్రమ్ముల నొత్తుచు నుండ
మండల నృత్యముల్ మగువలు సలుప
గెస్టుహౌసుల నున్న కేవ లాంగ్లేయ
సోదరుల్ చకితులై చూచుచు నుండిరి.

పరదేశీయులకు విందులు.

సత్రిమ్ములందున్న సకలలాతిథులును
గుణుపుర పట్నాలు గూడారి గుడము

రా మ కృ ష్ణ ము

జయపుర బియ్యము శాకపాకములు
పూర్ణాల చేతులు మామిడి పండ్లు
కొట్టాప్పాటి గోధుమల్ గుమ్మడి పండ్లు
బొంకొమ్మ పేజలు పొట్ట కొక్కులును
కోరపట్టిపై నూలు కోళ్ళు కేరట్లు
లాపిగాఁ గలయట్టి యఖిలపదార్థ
ముల వంటకమ్ములు పొలుపుగాఁ జేయఁ
గడుపార భుజియించి గజ్జుసఁ దేర్చి
గమగమ వలచెడు కర్పూర వీటు
లారగించిర తింపు లరగెడు దాఁక
నములుచు నిటునటు నడయాడుచుండఁ

ద స రా ద ర్బా రు.

బూర్వము జయపుర భూపాల వరుల
కాదిపీఠం బౌచు నలరారి నట్టి
నందాపురము నుండి న్యాయైక మతులు
రాజ పురోహితుల్ రాఁ బ్రసాదములఁ
గైకొని మంత్రియు క్ష్మానాథవరుఁడు
దుర్గార్చలకును సంతోషంబు తోడ
ముదల యొసంగఁగాఁ బూజారు లంత
రక్త వర్ణాంచిత లాజలతోడ
నర్చించి దేవిని నా ప్రసాదంబు
రేనికి మంత్రికిఁ బ్రీతిమై నీయ
దేవి ప్రసాదంబు దివ్యాక్షులకును
అద్దుక భుజియించి యామీఁద వారు

'రక్తగ్రీవు' యను రక్తిమై నెక్కు
రాజు, దర్బారెల్ల రక్త వర్ణములఁ
జెన్నొందెఁ జెంగల్వ చెన్ను వహించి.
రక్త దీపమ్ముల రక్త వస్త్రముల
రక్తకాంతుల నీను రాజలాంఛనల
నాసభా మంటప మంతయుఁ గూడ
నరుణ కాంతులఁగూడి వ్యాపించు నట్టి
సాంధ్యకాలమువోలె సాక్షాత్కరించె.
గైరికరసమట్లుగాఁగ దైవాత్తె
లాక్షా ద్రవంబునలాగున మెఱసెఁ
జిఱువేరు రంగుల శ్రేణి వహించె
మందార పువ్వుల మాద్రిగా వెలిఁగె.
మంకెన పుష్పంబు మాడ్కిగా నడరె
నారక్త కాంతిలో నారక్తకంఠ
నాదముల్ పంచమ నాదమ్ములట్లు
మనములఁ దనియింప మంజులభణితి
గణికా సమూహముల్ గానమ్ము చేసె;
గానమాధుర్యముల్ కర్ణాలఁ గ్రోలి
రూపమాధుర్యముల్ చూపులఁ ద్రావి
సభ్యులు సంతుష్టి సారము గనిరి.
సప్తమి యష్టమి చన నిట్లు పోయి

వార్తాకయంత్రము.

నవమి-నాఁడేన్గులు నడ గొండలట్లు
బారులు తీరిచి ప్రాఁగోట నుండి

రామకృష్ణము

తొంబది తొమ్మిది; తోరణపు శివి
సుస్వరంబుల తోడ నూరేఁగ సాఁగె.
రామచంద్రుండును రామకృష్ణుండు
ఇలరామ కృష్ణుల సగిదిగాఁ రాము
ఒంగపు టంకాశ్వ మ్మైఁ గూరు చుండ
నేస్తుల ముంగట హేషలు చెలఁగఁ
పంచధారలతోడ వాజులు నడవఁ
బౌరాంగ్లవాద్యముల్ బారులు తీరి
యెడనెడ హారతు లిచ్చుచు నుండ
జనరాల దిబ్బను స్థలము నొద్దకును
ఊరేగుచును కరి యూథమ్ము లేఁగఁ
బ్రిభుమంత్రు లిర్వు రంబారుల నుండి
యల్లనఁ గ్రిందికి నవతరింపంగ
జన సమూహంబులు జయవెట్టినారు
అచ్చోట నున్నట్టి యాసనంబులను
రాజు దివానును బ్రిఖ్యాత జనులు
ఏజెంటుదొరయును హృష్ట పుష్టాత్ము
లై కూరుచుండిన యంతట నొక్క
సన్నని దారంబు సాఁగఁగాఁ గట్టి
దారంబునకు నడి తావున నొక్క
వంకాయ వ్రేలగా వైచిరి దాని
నేకఘ్ని చేకొని యేజగాజెట్టి
ఒక్కటే దెబ్బకు నూడంగఁ గొట్టు
నాజెట్టి ఘనుఁడని యగ్గింత్రు ప్రజలు
ఒక్కరి వెంబడి నొక్కరు గాఁగఁ
జనుదెంచి వంకాయ సరిదాఁకు నట్లు

కొట్ట దుపాకులు గురిపెట్టి కొట్టి
సెప్పరు కొట్టిన యేనియుఁ గాని
వంకాయ పరిక్కకేఁ బఱవవు గుండ్లు.
ఒక్కరు వెంబడి నొక్కరు గాఁగఁ
దెల్లమతాబులు తెగఁ గాల్చినారు
పప్పులో సకుగులు పడవైచినారు
ఇంతలో శ్రీరామ కృష్ణుండు లేచి
కేళిమై నేకఘ్నిఁ గేలను దాల్చి
యాలీఢపాదుఁడై యచ్చట నిలిచి
వామనేత్రము మూసి వలపటి కంట
గుఱిచూచి వంకాయఁ గొట్టఁ దుపాకి;
సయ్యది ముక్కలై యవనిపైఁ బడియె.
దారంబు తెగకుండ దానినిఁ గొట్టు
టాశ్చర్య మాశ్చర్య మని యెల్లవారు
కరతాళములు వైచి కరము నుతింప
శ్రీమహారాజును చిఱునవ్వు నవ్వె.
ఆనాఁటి కాసభ యారీతిఁ గడవ
నెవరియిండ్లకు వార లేఁగుచుఁ దాము
సచివాగ్రగణ్యుని చాకచక్యంబు
అన్ని విషయముల నపరిమేయంబు
అంచును వాకొని రాత్మలు దనియ
విజయదశమినాఁడు విభుఁడు దర్బారు
తీర్చెడు సొబగును దిలకింప నెంచి
నవమీ విశేషముల్ నానా విధాల
నాలుబిడ్డలఁ గూడి యన్యోన్య మైత్రిఁ
జెప్పుక సుఖనిద్ర చెందినా రంత

రా మ కృ ష్ణ ము

తెల్లవాఱంగనే తేనీళ్ళు ద్రావి
పడక కుర్చీలలో వ్రాలిచి మేను
ఉల్లాసమున నాఁటి యుత్సవంబులను
గూర్చి పఠియించు కొనుచుండఁ గానె
కోటలో నాలుగు కొట్టినారంచుఁ
పనివాండ్రు వచియింప పుస్తకమ్ములను
బోనాడి శిరములు పొల్పుగా దువ్వి
కొంగ్రొత్త వస్త్రాలు కోర్కెమైఁ దాల్చి
బాకుల దోఁచి పౌరులందఱును
దర్బారు గాంచఁగాఁ దరలినా రంత

ద ర్బా రు వ ర్ణ న ము.

స్వర్ణకాంతుల నీను సరిగంచు లాహ్పు
నల్లని కోటులు నల్ల లాగులును
నల్లని టోపీలు నల్లని జోళ్ళు
నల్లని నడికట్లు నవకంబు తోడ
ధరియించి దేవిడీ దగ్గఱ నిల్చి
తౌర్యత్రికంబు లతందరిత నెఱపు
చుండంగ మంత్రియు సర్వాధవుండు
దుర్గా ప్రసాద మస్తోకంపు భక్తిఁ
గైకొని దర్బారు గావింప రాఁగ
జనులెల్ల నిలఁబడి జయవెట్టినారు

రా మ చం ద్ర దే వ మ హా రా జ వ ర్ణ న ము.

నవరత్న ఖచితమై నయనముల్ దనుపు
బొమ్మిడీకమ్మది మూర్ధాన వెలుఁగ

మంజులాకారముల్ మకర కర్ణికలు
కర్ణకేష్కాలికలఁ గ్రాలుచు నుండఁ
కిమ్మీర కాంతులు కెలఁకులం బ్రాఁకఁ
జేసెడు మాణిక్య శృంగార హార
ములు కంఠమందునఁ బొలుచుచు నుండ
జలతారు పనితోడఁ జక్కులు దనుపు
మొకమలుకుబుసము ముదిపంప్రలాగు
జిలుగుచెడావులు చెంగలింపంగ
రతనాల యుంగరాల్ రాణించు కేలఁ
గనకంపు టోజుగల కరవాల మమర
నెలవాలవేదిక నిండఁ బఱచిన
రత్నకంబళముపై రమణీయకాంతిఁ
జెలఁగు సాలగ్రామ సింహాసనమున
శ్రీరామచంద్రుండు క్షితితలేంద్రుండు
ఆసుధర్మా మధ్యమందు భాసిల్లు
సింహపీఠికయందుఁ జెలువొందు నట్టి
దేవేంద్రుఁ డట్లుగఁ దేజరిల్లంగ

రామకృష్ణ వర్ణనము.

కాశ్మీర కాంతలు కరపల్లవముల
జిలుగైన జలతారు చేర్చి నేసి
నట్టి గులాబిరం గడరు నుష్ణీష
మొక చెంగు వీఁపుపై నూఁగాడు చుండ
నొక చెంగు మీఁదికి నొప్పారు చుండ
రాజపుత్రుని మించు రంగైన ఠీవి

సాహసం పోకనాఁ జొప్పడఁ జుట్టి
ఉష్ణీష మాటును దాల్చి యొసపరికాసెఁ
బిగించి వేళ్లఁగాఁ దరవారి యొకటి
మంత్రి యుగంధరు మాడ్కిగా రామ
కృష్ణుఁడు కేశజేవి కెలన నిల్చుండి
పాదఘట్టనను బెట్టి పరికించి సభను
కవులకుఁ గనుసైఁగ గావించి నంత

సత్యనారాయణరాజకవితాగోష్ఠి.

తనయాత్మ కాత్మమై తనరారు వాఁడు
కవివతంసుండన్న ఖ్యాతిగలాఁడు
మూర్తీభవించిన పుష్పబాణుండు
పుంభావ వాణియై పొలుచు నాతండు
బహువిధ కావ్యముల్ వ్రాసిన వాఁడు.
పండిత రాజనఁ బరఁగెడు వాఁడు
తెలుఁగురాజను పేరఁ దేజగలట్టి
డైన సత్కవి లేచి యట వ్యక్త మధుర
కంఠముతో నిల్చి కమ్రభావముల
భాసిల్లు పద్యముల్ పఠియించినాఁడు
ఏరాజమంత్రుల యీడికేకీర్తి
హంసలు స్వర్ధునియందున మునుఁగు
నేరామకృష్ణుల యెసఁగెడు త్యాగ
మీక్షించి కల్పక మికిలించు పంక్తు
కామధేనువు సదా గడ్డినే మేయుఁ
బుడుకుఁగల్లెప్పుడుఁ బుడమినే యుండు

వా రామకృష్ణుల వారికి సంతసఁ
కవులు వర్ణిలుగాఁ వర్ణించుచు చుండఁ
బాలతు లంగములుగాఁ బొగడుచు నుండ
పాఠకుల్ పరదేశమందలి ప్రజలు
గాఁ గీర్తనము చేయుఁ; గర్మందు లెల్ల
వారి యుదారత వారి ధార్మికత
వారి సదారతయును వారి ధీరతయుఁ
గాంచి కాంచినతోడఁ గారణ జన్మ
మూర్తికి.పేరని యెంచుచు నుందు
రనుచు నాలంకృతి వ్యామిశ్రితముగ
వర్ణించినంతనే ప్రభువరు నాజ్ఞ

కవిరాజసత్కారము.

శేముషీధుర్యుఁడౌ శ్రీరామకృష్ణుఁ
డచ్చటి తనకృషి యంతయుఁ గూడఁ
దేటతెల్లంబుగాఁ దెలియంగఁ జేసి
వెంటనే యీకీర్తి వినిచె మృదూక్తి
నాకును మిత్రుఁడు నాసతి గురువు
సత్యనారాయణ సద్రాజ కవికిఁ
గొట్టాడు గ్రామంబు కుఱఁగట నున్న
ఆసనా గ్రామంబు నందొక నూఱు
ఎకరాల భూమిని నిచ్చె నృపుండు
మఱియు సనుస్లవ మంత్రియై నాకుఁ
జననాఁట మిత్రుఁడౌ సీ వి రావునకు
మంకిడి యనునూర మఱి నాల్గువంద

రామకృష్ణము

తెక్కాల భూమిని నిచ్చె భూభుజుండు
వీరిద్దఱును నిటు వివిధకీర్తులుగ
సాగులు చేయంగ నడిగి చూపింత్రు
శిష్యు చెవరచేయఁ జెప్పెనుకీర్తి
ఇనుక నార్కృచే నిల మున్ను తెలుఁగు
లగవట్టి వీరి క్రీడాలువికులకు
రంగుమకు సాపటి వ్యావసాయమందు
ననవుసు సభయెల్ల నానందవార్ధిఁ
దేలుచుఁ జప్పటుల్ తిరిపి వాయించఁ
బ్రాంత బాకీలతో పాటుగా నెల్ల
శిస్తు వసూలును జేసినయట్టి
యధికారులను బిల్చి యాదర మొప్ప
నొక్కొక్క నెలజీత మొక్కొక్కరికిని
బారితోషికమిచ్చి పలు వోట్ల నుండి
వచ్చిన కవులకు వరగాయకులకుఁ
జిత్రకారులకును సీమదొరలకుఁ
కాశ్మీర శాల్వాలు కౌశేయకములు
గుజుపుర కత్తులు గుఱుతుగా నిచ్చి
యానాయమునుగూడ నిత్తఱి నచట
జరిగిన యుత్సవాల్ జరిగినయట్లు
ఫోటోలు తీసిన బుద్ధిమంతులకు
హెచ్చు వసదనము లిచ్చిన యంత
సభలోన నున్నట్టి సభ్యుల కెల్లఁ
గర్పూర హారముల్ కమ్మ కస్తూరులు
కప్పూర వీడెముల్ గంధంపుఁ బొట్లు

కస్నైర కీరముల్ పసుపతో నిచ్చి
కస్సైరు నాలించి ఫరసేంద్రు సెలవు
గైకొని-మేడకుఁ బ్రసన్నుఁ జనియె.

గుడిపాడ ప్రయాణము.

ఇంతలో నాకాశ మెల్లయు విఱిగి
పైఁబడు నట్లుగాఁ బట్టెను మబ్బు
ఉఱుములు మెఱుములు నుప్పతిల్లంగఁ
జెకర ధారలఁ గరకల తోడఁ
గడవలఁ బోసిన కరణిగా వాన
వేళలు నాళులు నేకమౌనట్లు
జోరునఁ గురియఁగాఁ జొచ్చె నత్తఱినిఁ
గార్యభారముననో కాకున్న దృష్టి
దోషమ్ముచేతనో తాలిజాము నందె
చలివేఁకిఁ గృష్ణుని-సద్దేహ మంటె
మామూలు నాళ్ళనె మక్కువ తోడఁ
గుదురుగా నన్నంబు గుడువని యతఁడు
బాసనీఁ డిడినట్టి వంటకంబులను
జిహ్వాగ్రమునయందుఁ జేర్పకుండఁగనె
చేకద్దుకొని లేచి సేద దేఱంగఁ
బడకకుర్చీలోన వ్రాల్చె నెమ్మను
అరమోడ్పుఁ గనులతో నటునిటు దొర్లి
యేమియుఁ దోఁచక యీక్షించు చుండ
సేవకుఁ డొక్కఁడు చెచ్చెర వచ్చి
'బీబీకి జ్వరబాధ పీడించు చుండె

రామకృష్ణము

వెంటనే బెజవాడ వెడలి రావలయు,
ననియున్న తంత్రిని నందంగఁ జేసె;
అదికాంచి యించుక యడవడ చెంది
నంక్షేలో వేళ్ళాక్క యడియరి వచ్చి
వంగి సలామును భక్తిమైఁ బెట్టి
'ప్రియ ! రామకృష్ణుఁడా బెజవాడ యందు
ఆంధ్ర విశ్వకళాలయ స్నాతకోత్స
వము జరుగుచుగానఁ బదినాళ్ళలోన
ప్రోఘాన్నలకు కిద్ది పూర్తిగాఁ జెప్పి
మా సభ కరుదెంచు మద్రాసు గౌర్న
రధ్యక్షుఁడుంగ నిట్టు"లతివినయమున
విన్నవించు నతఁడు విను; రిజిష్ట్రారు
అనియున్న నొక కమ్మ నందిచ్చి నప్పె
పఠియించి యచ్చోటు పాసి వేళ్ళాక్క
కార్యాలయమునకుఁ గదలిచని యట
వేడ్కల సందడిఁ జేర్కొని యున్న
ఆఫీసు ఫైల్సుపై నక్షులు త్రిప్పి
సరసర కలమును సాగించినాఁడు
నిల్చియున్న సిపాయి నిల్చియే యుండె
నింతలోఁ గోటలో నెలుఁగెత్తి పాడె
సద్వంది గణము లుషఃకాల గీతు
లదివిని గడియార మారసి మంత్రి
కాల్యకృత్యమ్ములు గడువడిఁ దీర్చి
రాజును దర్శించి రానెంచి కోట
కరిగి నృపాలున కన్ని సంగతులు

విస్మయం బొనరించి వేవేగ వచ్చి
కారులోఁ గూర్చుండి కదలె విశాఖ
పట్టణమ్మున కేఁగఁ బ్రక్కఁ గూర్చుండఁ
పండితరాజు సద్భావంబుతోడఁ

జ్వ ర బా ధ — సే వ.

కారులోఁ గూడను గాగితంబులను
జూచుచుండుటఁ జేసి సుఖనిద్ర లేమిఁ
గూఁతు పెండ్లయుఁ గారు కుదుపును నెపఁపఁ
గాయంబుఁ దగ్గయుఁ గాఱియువెట్ట
హావామహాల్ కేఁగు సంక్రలో జూత్రై
యగ్గలంబాయెఁ దాపట్లుండి గూడ
గుడివాడకునుజని కూఁతును గాంచి
రావలె నని యెంచి ప్రయత్నించెఁ గాని
తొలినాఁట పడిపట్టి తోరంపు వాన
రాకపోకలు లేవు రైళ్ళకు నప్పుడు
తంతివార్తలు గూడ స్తంభించిపోయె.
ఝంఝానిలమ్ముచే సంక్షుభితమగు
వారాశి పోల్కిఁగా భావంబు కలఁగ
ధీరుఁడైన దివాను దిగులును జెంది
మంచము పట్టెను మఱుక్షణమందె
పరిమితి దాఁటెనా పాడు జ్వరంబు
పరిచర్యలను జేయ భద్రింబు గాను
దాదులఁ బెట్టె వైద్యవిభుఁడు వచ్చి
నిలుగుచు ములుగుచు నెంజలి పడుచు

రామకృష్ణము

మున్ను బిత్రానియొద్ద నోపికతోడఁ
గపిరాజు గూర్చుండి గనుపెట్టియుండి
కలుపరాత్రియు మహాభక్తితోడఁ
బలుకాడు శేషప్రభుఁ డగుసేవ చేసె.

చంద్రగ్రహణము.

నాఁడు చంద్రగ్రహణంబు కావుటను
జయపురంబునుండి ఝాన్సపతీంద్రుండు
కింఛిలో స్నానంబు గావింప నెంచి
తన యమాత్యుండున్న తన యువామహాలు
నకువచ్చి మంత్రి యానము వీక్షించె
రాజును దేరఁగా రామకృష్ణుండు
కందోయినిఁ దెఱచి కరములు మోడ్చి
మ్రొక్కి నిట్టూర్చి నృపుండొక పాఱు
క్షణములో రావించి గ్రహణకాలమున
రామకృష్ణునిచేతఁ బ్రవిమల భక్తిఁ
దిలదాన మిప్పించెఁ దేవులు నశింప
నభవుని కరుణయో యాదాన మహిమొ
వైద్యు హస్తగుణమ్మొ వచియింప లేము
మఱునాఁటి కావేఁకి మటుమాయమాయె.

ఆంధ్రవిశ్వకళాపరిషత్పట్టప్రదానోత్సవము.

బాటలేర్పడె రైళ్ళు పఱతెంచుటకును
సుఖముండె శిశువనుచున్ వచ్చెఁదంతి.
క్రమముగాఁ గోల్కొని రామకృష్ణుఁడు మ
హారాజుతోడ నేకాంతమునందు

నెస్సరియో యోజించి యెంతేని ప్రొద్దు
పట్టప్రదానోత్సవంపుఁ గార్యములు
ముందుగాఁజని సరి పుచ్చంగవలయు
నంచును బెజవాడ కరుదెంచి నారు.
దాసదాసుల తోడు తను; రాజమంత్రు
లాహాఢ్య్య వర్యుఁడౌ నా కాశినాథు
నాగేశరాయు ఘనవదాన్యవరుని
దుర్గా విలాసంపుఁ దుంగ సౌధాన
విడిసిరి పదపడి వేగిన వెంటఁ
బట్టప్రదానోత్సవంబును నెఱప
దుర్గా కళాలయా స్త్రాకాచ్ఛ భూమిఁ
కై సేయఁగా జేసెఁ గళలీన నంత
సమచక్కి గార్డ్నరు నాణెంపుఁ బీఁట
గూర్చుండ జయపుర క్షోణీనాథుండు
వానికి వలపట వరపీఠమందుఁ
గూర్చుండె డాపలి కుర్చీలలోన
రామలింగారెడ్డి రామకృష్ణుండు
నుపవిష్టు లై రెంతొ యుత్సాహ మొప్ప
వారికిఁ జుట్టును వరుసలు దీర్చి
స్నాతకుల్ గూర్చుండ్రి సరసాసనముల
నెదుటను జక్కఁగా నేర్పర్చినట్టి
మంచెలఁ జూపఱు మలయుచునుండి
రంత మహారాజు హాలులో నున్న
పదిమంది కందువ పరికించునట్టు
లిటునటుఁ జూచుచు నీక్షింప మంత్రి

వెంటనే పూరాతంము పిఘంటు గ్రహింప
జేబులోఁ బత్రంబు చేకొని పైని
చేయంగ, వెంటనే క్షితిపుడు దేవి
సకియుంచె స్వాతే పత్రంబు వంకే
మంత్రాను గార్లుపు పుఘురాతి పుఘుర
వాక్యాల స్వాతేక పపలకు పెట్టి
సోషకోగస్వాలు ముసుజేసి యంతేఁ
బట్టిమునే పెటపముల్ వపుస్మై సిదు,
రామలింగారెడ్డి, రాజు, గార్లపుసు
అర్పించి తనచేత లక్ష్మయుఁ దెలిపె.
రామకృష్ణుండంతఁ బ్రభువదు నాక్షఁ
బరికించి సభ్యులఁ బలికినాఁ డిటుల
తేకటి తేలు నెంతేఁ బ్రీతిఁ గ్రోల,
మూఁపటి వేళను మాచేయునట్టి
విందును గుడుపంగ వేంచేయవలయు
ననవుడు నందఱు నానంద మొంది
యొవరియిండ్లకు వారు తేఁగినారంత

టీ పార్టీ.

మధ్యాహ్న వేళను మాధవాఫీసుఁ
డొసఁగెడు టీపార్టీ కొక్కరొక్కరుగ
నరుదెంచి కుర్చీల యందుఁ గూర్చుండ
స్వీట్సును సోడాలు శీధురసములు
పోర్కులు బిస్కట్లు పోషణింపంగఁ
దేనీటితో పాటు తెచ్చుచుఁ గ్రోలి
రామకృష్ణుని కీర్తిఁ బ్రణుతించి చనిరి.

విందు.

క్రమ్మఱఁ దొమ్మిది గంటల వేళ
పాతిరి విందుకై రా, వారలెల్ల
నొక్కొక్క పీటపై నొక్కొక్క సబ్బు
నొక్కొక్క తువ్వాలు నొక్కొక్క 'మెనూ'
పెట్టిరి తొలుదొల్తఁ, బిమ్మట సతిథు
లాసీనులై పంక్తి నాకులఁ బఱచి
గుంటూరు గోంగూర గుడివాడ వెన్న
మైసూరు పాకాలు మైసూరు రసము
అరవల సాంబారు నావకాయలును
కాజేజి పప్పును గమ్మని పులుసు
అప్పడాల్ వడియాలు నమలాన్నములును
గారెలు మండెఁగల్ కాఁగిన నేయి
రసగుల్ల చెఱకుపాల్ రవ్వలడ్డులును
వైష్ణవ పులిహోర వ్యాపారిచట్ని
పిచ్ఛిలదధియును పెసరట్టు కూర
మామిడి పండ్లను మధుర మధురస
లరఁటి పండులు మంచి హల్వాలు చారు
లుక్కెఱ చక్కెర బొబ్బట్లు 'కాలి'
పూలు బటానీలు పొరిఁటిన కూర
తిమ్మనంబులు నాది దివ్యపదార్థ
ములతోడ విందిడ మొగమోట లేక
భుజియించి యందఱు బొజ్జలు నిముచు
కొనుచును నెడనెడ కొబ్బరి నీర
ములు మంచును గులాబి పూరసము గలు

రామకృష్ణము

గం ధ్రాపి పడితేసఁ గాలేక తేటి
గమగమ వలచెడు కమ్మని పిడె
ములు చెఱకొట్టుచు ముట్టించి నాకు
కమ్మ సారాకుతో లాహిరిఁ గొప్ప
కీ రెట్లు కాసిలు చే ముప్పుకొంచు.
కాల్చి నీఘలంటుడఁ గానిది నష్టి
దొనసిగట్టుల నారసి పీకిఁ
బోఫ్రవాక్ మెఱుఁగుడఁ బుఱ్ఱలు గాఁగ
వ చి దగ్జ కేఁగి పట్టుకొని తమ
చేతులు చుట్టఁ జన్నవోవుచును
పంచుగొంకులగుండఁ జనివారు పిదప
వింబు కుసుమలయొక్క వేడ్కల తోడ.

కనక దుర్గ పూజ.

నెలనెల వేసఁగా విభుఁడేగి, నాఁడు
జయపురి కంతట సచివాగ్రిగణ్యుఁ
డిను నాజ్ఞఁ గైకొని యేఁగి దుర్గాల
యమునకు నాతల్లి నర్చించి యనియె
"అస్మదీయాన్వయ మభివృద్ధి చెందఁ
గనకదుర్గాంబికా కైంకర్య మిచట
మున్నాట యఱవది పూఁటలు గూడ
నాదు గోత్రమ్ముతో నాదు పేరటను
జరిగింపుఁడీ నాదు జన్మమున్నంత
దాఁకను బ్రతినెల తప్పకుండఁ గను
ముప్పది రూప్యముల్ పుత్తెంతు నంచు."
అదివిని యర్చకు లాశీర్వదించి

జయప్రదపరుగుట.

దంపతులు గుడివాడ కరిగెను భార్యఁ
కూఁతురును గాపుఁగాఁ గోర్కె లిగుర్ప
స్వరపతి వేచిన భర్తను భార్య
ప్రణయార్ద్ర దృష్టులఁ బరికించుచుండఁ
ఇచ్ఛఁ బ్రతికిన నిజసుతను దండ్రి
ప్రేమామృతాక్షుల వీక్షించుచుండ
వారి యగాధంపు భావాబ్ధులుబికి
బాష్పాంబువులు గాఁగ బాఱంగఁ దొడఁగె.
అన్నము పున్నము నరయని చిన్ని
పాప తల్లికరాలఁ బన్నుండి జనకుఁ
గాంచి చేతులుచాఁచి కలకల నవ్వఁ,
జిన్నారి నవ్వుతోఁ జెలఁగెడు బిడ్డ
నక్కున నద్దుక యానంద మొంది
రెన్నాళ్లు లచ్చటఁ బ్రీతితో నుండి
ప్రియురాలి బిడ్డను వెంట నిడుకొని
జయపురి కరిగెను జనములు పొగడ.

ఓడినెల్ కమిటీ.

ఇంతలోపలఁ దన యినురాష్ట్రమెల్ల
నుత్కళ రాష్ట్రమం దొగిఁ జేర్పనెంచి
యుత్కళుల్ సలిపెడు నుత్సాహ యత్న
మునఁజేసి యరుదెంచెఁ బాలిపాలి మంచు
'నోడెనల్' సంఘము త్యుత్సాహ మొప్పఁ
దత్సంఘమును గాని తనరాజ్య మెల్లఁ

రామకృష్ణము

ప్రిన్సిపీ ద్వీపమునం బ్రవిష్టుండై గను
నిర్దిష్ట ప్రణాళికలు తయారు చేసి సంస్థాన
ముఖ్యులకు నుత్సాహము కల్పించుచు రాష్ట్రి
మంతనం జేసియుంగా దని యడఁజేసి
జయమునకై కృషి సర్వ విధాల
వారలఁ దెలియించి ప్రభువుతోడ
మంతనమునుండి యూ మహానాడు సమితి
శ్రీమహారాజేంద్రు చెంతకును గొని
వచ్చి యప్పుడు ప్రభు వాంఛిత మనుచు
వారు రాజేంద్రునిఁ బ్రోత్సింప జేఁయు
మృదుమధురోక్తుల నెఱిఁగించె విన్న
వినఁడయ్యె సత్ఫలాలు విశదంబుగాను
కాశ్మీర దేశ భూపాలునకంటె
మందముస్ఖలించుట నాది మహారాజు
మే మోగ్రులముగాము మీ రెంచినట్లు
నాయేలు రాజ్యమునందున్న యట్టి
జను లుత్కళులు గారు చర్చించి చూడ
నాటవికులు గాని; యంతియే గాదు
మూఁడుభాగము లాంధ్ర భూమియె నాది
తెలుఁగు దివానుల ధీశక్తిచేత
నే, యభివృద్ధి యెంతేనియుఁ బొందెఁ
దరతరంబులనుండి తత్తమైన నాదు
సంస్థానమంతయు సన్మతులార !;
కాన మీరాంగల క్ష్మానాథులకును
నాదు రాజ్యమును నేనాఁట నుత్కళము

సంపూఁ గలుపఁగా దంచునా ప్రార్థ
నంబుగా వేగ మనవి చేయుఁడనుచు
లిఖితరూపంబుగా లేఖను వ్రాసి
వ్రాలిడి మంత్రిచే వ్రాలిడఁ జేసి
వారి కొసంగఁగా వారు చేయునది
క్షేమునిఁ జనికి ఒల్ శీఘ్రంబు గాను
మంత్రిక్షేమముమీకిని మదులందుఁ బొంగి.

మహారాజు పెండ్లిప్రయత్నము.

తనదు క్షీశక్తి నత్యంతంబు వృద్ధి
సర్వతోముఖముగా క్ష్మాపతి పొందు
చున్నను సంతతి యొకవమి లేని
కెపలోనఁ జింతిల్లి యెగ్గతమందుఁ
ప్రభువుతో యోజించి పయనమై చనియెఁ
గలకత్త యనియెడు ఘనపురంబునకు
వెళ్ళినయంతనే విన్నాణి యతఁడు
హోదాకుఁ దగినట్టి యున్నతసౌధ
మొకదానిఁ గైకొని యుండి తా నందు
నేపాల రాజేంద్రునిసుతను దనమ
హారాజునకు వివాహమును జేయింపఁ
గానెంచి తన్మంత్రిఁ గలకత్త కరుగు
డెమ్మనుచును ప్రతి దినమును దంతి
పైఁదంతి నిడి పడి వాని రాఁజేసి
సంతు లేకుంట మాక్ష్మాపతి మరలఁ
బెండ్లాడ నెంచె మీవిభుకూఁతు నిచ్చి

రా మ కృ ష్ణ ము

యుద్ధావహ మొనరింపఁ దొండరఁబోకుఁ
శాస్త్రానుమ్యుల నగ్రగణ్యుండవు
సూక్ష్మబుద్ధిశోభిత చతురుండవు నగుట
మహారాజసమ్మాన్యుఁడు; మంత్రీంద్ర! మీర
లస్పర్థా మొనరింప నక్కఱలేదు
ఉభయరాజకీయముగా సంధిసెసంగ్క్షి
నాప్రభు నేపాల నాథుని మంత్రి
తనజైనికంచెయుఁ దంతిమూలముల
నెఱింగింప నాతండు హర్షి సంతసించి
తనపుత్త్రు నొక్కనిఁ దనమంత్రి యున్న
నెడ కంప శ్రీరామకృష్ణుండు వారి
సజ్జాతుఁ దగునట్లు తన తెల్వి చూపి
పింపులువేసుకక్ వివిధరీతులుగఁ
గావించి మెప్పించెఁ గావింపఁ జెంక్షి.

పై ప్రాయి య ను మ తి.

సర్వస్వతంత్రుఁడై త్వాఁ యేలుచుంట
నేపాల సామ్రాజ్య నేత యవ్వాని
వియ్యంబు జయపుర విభుఁడొందుటకును
రాజప్రతినిధి వరంబు సందవలెఁ
గానఁదదాజ్ఞను గైకొన నెంచి
నేపాలరాట్సుతు నేపాలమంత్రి
నామంత్రిణముచేసి యచ్చోటు వీడి
మద్రాసు చనుదెంచి మధ్యాహ్నవేళ
గౌన్నరుదర్శించి కథయెల్ల వినిచి

గాక్ష్నప నొప్పించి గాక్ష్నరుద్వార
ముఁ జైసురాయికిఁ బుత్తెంచి తన మ
హారాజు పెండ్లికి నాజ్ఞయిచుఁడని
విజ్ఞాపనమ్మును; వెంటనె వచ్చి
చేరె జయపురముఁ, జేరినతోడ
నే కోటకేఁగి యావృత్తాంతమెల్లఁ
బూప గుర్చిచ్చినకీతి భూపాలుతోడఁ
దెలియఁగాఁ జేసెను దేహముప్పొంగ
ఊఁకొని భూభుజుఁ డోంకారమొంది
రామకృష్ణునిఁ జాలఁ బ్రస్తుతియించె

మ హా రా ష్ణ.

కోటలో మంత్రియుఁ గువలయేశుండు
మంతనంబుండి యేమాటలాడికొని
రో యవి యెల్లయు నూరెల్ల పొక్క
నానోట నానోట, నందురు గాదె
కలుగు గోడలకును గర్ణంబులంచు.
ఊరెల్లఁ బ్రాఁకిన యబుసాఁగు నొక్క
యంతఃపురమ్మున యందున్నరాణి
చెవిలోన నెవతెయో చెలికత్తె యూఁదెఁ
దనభర్త వేఱొక్క తరుణిఁ బెండ్లాడు
ననువార్త రాజ్ఞికి నటమట గూర్ప
దల్లికి వివరించి తగులేఖ వ్రాసెఁ
గూఁతులేఖను గాంచి కొఱకొఱ లాడి
బలరామపురినుండి వడిబయల్దేఱె

నమస్కారంబునకు బ్రాహ్మణపతి యత్త.

గాసిపాత్రుఁడు.

ఇంతలో నొక్కెడ నిదియెల్లఁ దెలిసి
బ్రాహ్మణనాథు నెయ్యుండు గాసిపాత్రుండు
పాతకంబున నష్టపడుమహల్లవోలె
నష్టంగోలుగ వచ్చి మనిమె నీరీతి
భూపాల! నేపాల భూపాల పుత్రిఁ
ఒకనాయందువాసకు బహుదూరమయ్యె
మంత్రివాలులు నీవు మన్నించకయ్యె
తలపనిలేదిక నేదనంతరంబు
తనదారిఁ దానేఁగుఁ దమమంత్రిగారు
మనలాభనష్టముల్ మనయోగుబాగు
లాతనికేలికి నరయుమోరాజా
నామాట పాటింపు నామైత్రి దలంపు
కాదంటివా చూడు కానఁగలగతులు
అంచును బడిబడి యవనీంద్రుతోడఁ
జెవి నోరు గట్టుక చెప్పుచు నుండ
వైస్రాయి కడనుండి వచ్చె ననుమతి

మహారాజ అత్తగారు.

ఆసమయమునందె యవనీతలేంద్రు
నత్తగారరుదెంచి యల్లునితోడఁ
దెరచాటుగానుండి తెలిపె నీరీతి
సంతానమునుగోరి జామాత! నీవు

పెండ్లాడఁదలఁచితేఁ బెండ్లాడవచ్చు
నీ భార్య చెల్లెలి నీలాబ్జవేణి
నీరాజసీమయే నీకునుఁ జాలుఁ
గట్నాల కోసమై కాంక్షింపఁ బోకు
నేపాలభూపాలునికొమార్తె; మేము
నాపాటి కట్నాల నర్థించి తేని
నీమఁగాఁ గలమయ్య యింకేల బెంగ
అనుచు మహారాజు నాసనం బెత్తి
కొండొక యోజించుకొని యావులించి
సేవకునిం బిల్చి శీఘ్రంబ పోయి
పెద్దదివానును బిల్చుకరమ్మ
అని యానతీయఁగా నాతఁడు వోయి
రాజాజ్ఞ తెలుపఁగాఁ బ్రాజ్ఞుఁడౌ మంత్రి

మహారాజు అశ్లీల వాక్యములు.

కథ యడ్డు తిరిగెనుగాఁ దలపోసి
వెంటనే కారుపై వెడలెఁ గోటకును.
మంతిరి గనుఁగొని మానవనాథుఁ
డుల్లంబు కుతకుత యుడికిపోవంగ
హీన స్వరంబుతో నిట్టులుపలికె
రామకృష్ణా! నీవు రాత్రియుఁబవలు
నిల్లువాకిలి నాక యెల్లదేశములు
తిరిగిన యూరును దిరుగకుండంగఁ
ఘూర్కిన యూరను గుడవకుండంగ
నావృద్ధిఁ గోరుచు నానావిధాలఁ

రా మ కృ ష్ణ ము

గష్టముల్ పొందితి కాని యేనాఁడు
సుఖపడి యెఱుఁగవు సుంతైనఁ గాని
పూలిపెక్షలతోఁడ నానందమొప్ప
క్షణకాలమైనను గడపలేదీవు
పేర్పైనెనట్టి నీపాలనమున
నాతితీక్ష్ణమ్మును వాత్స్యష్ణ మూచు
పాలయుచు నుండెడు మలయమారుతము
సోఁకఁగ దగ్దయు సుఖపడు నట్లు
నా ప్రజలందఱ ననంత సుఖంబు
పొందిరి నీవింత పొందవు సుఖము
త్రిస్థితి నిన్న నే దిన మొక్కయూరు
నిక్కములన్నియు నిలిచియే యుండె
నేనెప్డు చూతునో యెఱుఁగంగరాదు
అపహరించిన వెన్న లాయె నీచేత
లని నోవఁగాఁ బోకు మయ్య నీవెప్డు
నీఋణంబును దీర్ప నేర నేనైన
దైవతంత్రమ్మును దాఁటఁగారాదు.

మ హా రా జు ల క్ష్మి చే రు ట.

అనుడు ప్రగ్గడ ప్రభు వాడిన మాట
లాలించి యందలి యర్థంబు లెల్ల
విపరీత భావముల్ వెలయించుచుండ
గాత్రములో దడదడ లాడుచు ననియె.
ఇదియేమి రాజేంద్ర! యిట్లందువీవు
ఉదధిగాంభీర్య! యోయుర్వీంద్ర! నీవు

ప్రాకృతము నట్లుగాఁ బలుకంగఁ దగునె
పట్టినలోటేమి వసుమతీనాథ!
వివరింపు నాతోడ విషయంబదేమొ
బలను దాకట్టిడి దాని సాధింతు
తామస్వార్థా యెంచి తలఁకంగ వలదు
అనవుడు నృపతితా నట్టె నిట్టూర్చి
చిడిముడి పడుచును జెప్పె నీరీతి
శేముషీధన! నీవు చేసిన చేఁత
లెస్సండదు కాదని యేసన లేదు
కాని మహారాజ్ఞిఁ గన్నమ్మ వచ్చి
సంతతికై నాదు చాన చెల్లెలినె
పెండ్లాడు మనియెన్నొ విధములఁ గాను
బలవంతమును బెట్టె వలదన లేక
యూఁకొంటి వేఱుగా నూహింప కీవు
నంగీకరింపుమా యనవుడు మంత్రి
తా యథా రాజా తథా మంత్రి యనెడు
పలుకూఁది యిట్లనె వసుధేశుతోడ
నాలస్య మైనచో నమృతంబె విషమ
వునవెదరు గనుక భూపతీ! యిప్పుడ
మూరుతంబును బెట్టి భూదేవు నొకని
రావింతు ననిచెప్పి బ్రాహ్మణు నొకని
రావించి పెట్టించె లగ్నంబు నంత
భూపతి తద్దయు మోదంబు నొంది
యిట్లనె మంత్రితో నింపు దీపింప
ముందు మేమేఁగుదుము వెనుక నీవు
బనులెల్ల సరిదీర్చి పయనమై రమ్ము

రా మ కృ ష్ణ ము

రామకృష్ణా! యనఁ బ్రణుతులు చేసి
ప్రభువును బ్రిభ్వినిఁ బ్రభుసత్తగారిఁ
బహుమానంబు చేయించి పంపించె మంత్రి.

అ ప శ కు న ము లు.

దేవిడి విడి కారు దేవ్ర ఘాటునకుఁ
జనియెనో లేదో యచ్చట టైరు పగిలె
నాఁగిన కారుపై నజవంగఁ దొడఁగె
నుత్తర దిక్కుగా నొక్కటే రీతి
మాలకాకుల మూఁక మార్మ్రోయు దెసలు
సమయమ్మునుబట్టి శకునముల్ గలుగు.
నెట్టులో నాటైరు నిటునటు నతికి
నడపించె డ్రైవరు నరనాథుఁ డంత
రైలుపై నరిగెను లక్ష్మణపురికిఁ
బదినాళ్ళలో నింకఁ బరిణయోత్సవము
సర్వమంగళముగా జరుగంగఁ గలదు
అత్తవా రింటిలో హాయిగా నుంటి
నస్మదీ యాన్వయ మభివృద్ధి చెందుఁ
బదిమందిలో నేను బ్రస్తుతిఁ గాంతు
ననుచు లోలో రాజు నానంద మొందు.
ప్రసవ ఫలోపేత వసుమతీజంబుఁ
గాంచి పాంథుఁడు దానిగాటంపునీడ
విశ్రాంతిఁ గొననెంచి వెడలును గాని
తద్వృక్ష కోటరాంతరభాగ మందుఁ
గాకోల విషవహ్నిఁ గ్రక్కెడు త్రాచు
గలదంచుఁ దలఁచునే కలనైనఁ గాని.

మహారాజు సన్నిపాత జ్వరము.

అది యయోధ్యాభూమి యందలి భాగ
వతాటచేఁ గాఁబోలు నారామచంద్రి
దేవుని గొనకొని తెచ్చె నక్కడకుఁ
గాలపురుషుఁ డెంత గడుసరివాఁడో
కళ్యాణదినములు కడు దగ్గఱాయె
రేపొ మాపొ యింక రివ్వున వచ్చి
వ్రాలు దివానును బ్రభునవిధమున
నించి తా మ్రొక్కఁగా నెంచినగుడియె
విఱిగి మైఁ బడినట్లు వెచ్చని వేఁకి
విభుదేహమును బట్టి పీడింపఁదొడఁగె.
ప్రతిఘటికను నది పాముకాటట్టు
లాపాదమస్తకం బలమి బాధింప
స్మృతిదప్పి యేలిక సారెసారెకును

మహారాజు కలవరించుట.

రామకృష్ణా! రావె రా రామకృష్ణ!
స్మృతి తప్పిసారెకు నేలిక తాను
ఎక్కడ నున్నాఁడ వేమనుచుంటి
జయపురిం జేర్చవే సరగ నన్నీవు
కోపమా నామీఁదఁ గూడ రావేమి ?
తాపమా నామీఁదఁ దడయుదు వేల
యింతికి లోఁగిన యున్నఁడనటంచుఁ
గాంతాళమును జెంది కదలిరావొక్కొ
మంచి చెడ్డెఱుఁగని మామూలు మనిసి

రా మ కృ ష్ణ ము

గాసి శాస్త్రులకు వానిఁ గాడన లేక
యీ కొంటి సెపెండ్లి కేసంచు నెంచి
నాపిరాయిఁ బిలిచితే న్యాయమే నీకు
రామో యి ! వేగమే రా రామకృష్ణ !
యనుచును సంభ్రమించి యడలుచు నుండఁ
బిల్లాయనను వారు పరికించి చూచి

తం తి వా ర్త.

లాభంబు లేదని రామకృష్ణునకు
తాన్గపతి చాలఁగా జబ్బుగా నుండె
వెంటనే లక్నోకు వెడలి రమ్మంచుఁ
దంతివార్త్రిడినారు తలఁకుచుం జాల.
ఇంతలో లక్నోకు నేఁగఁగా నెంచి
పెండ్లికి స్వయముగా విక్రమదేవ
వర్మ ! నిన్ బిల్వఁగా వార్తేరునకును
బయనమై చనుదెంచి ప్రార్థింపఁ బోవు
సమయాన మీరు మీజాతక చక్ర
మప్పుడే వచ్చిన యట్టి జోస్యునకుఁ
గనుపర్చ నాఁతఁడు కాఁగల పీవు
నెలనాళ్ళ లోపల నిక్కముగా మ
హారాజ వనవుడు నది విని రామ
కృష్ణుఁ డెడందలో నెంతేనిఁ గలఁగి
పల్లటిల్లిన యట్టి వదనంబుతోడ
నిశ్చేష్టుఁడై యట నిలుచుండి తమ్ము
నాహ్వానమును జేసి నంతలోఁ దంతి

వార్తరాఁగఁ గాంచి భావంబు పగులఁ
గన్నీరు మున్నీరుగాఁ గార్చుచుండ
రామకృష్ణా! వెళ్ళిరా! భీతి లేదు
మావాఁడు జీవించు మఱి వెంగగానకు
మనఁగానె పై లెక్క యరిగె లక్నోకు.

రామచంద్రదేవమహారాజు నిర్యాణము.

మంత్రివచ్చిన వార్త మానవేంద్రునకు
నెఱిఁగింప బంధువు లించుక తెప్ప
లల్లార్చి వీక్షించి హస్తంబు సాఁచి
మంత్రిప్రసంగవు తన మంచము మీఁదఁ
గూర్చుండ సైగను గొండొక్క చేసి
చేతిలోఁ జేయిడి చెప్పఁగ నదియొ
ప్రియతించి విడనాడెఁ బ్రాణవాయువులు.
మంత్రియుఁ జుట్టలు మగువయు నత్త
గొల్లుమం చేడ్చిరి గోలుగోలునను
వసుధ యంతయుఁ బాడువాఱిన యట్లు
తోఁచఁగాఁ బ్రగ్గడ దోదూయమాన
మానసుండై ఒట్ట మాటు గావించి
కొని మోమునకు; నెడఁ గుతకుత యుడికి
గుండె రాయిగఁ జేసికొని లేచి యపుడ
గవర్న రేజెంటుకు క్ష్మాపతి మరణ
వార్తను దెలుపుచు వైరిచ్చి దాను
ప్రభునిమృతకళేబరమును బ్రయాగ
కును దీసికొనిచని కుతపకాలమున

నా త్రివేణీ సైకతామలస్థలిని
మంచిగంధపుఁ జతి పూసవాఁకికు
సహఘటమ్మును జేర్చి యంటించినంత
గబగబని యగ్నిభట్టారకుండు
క్షణములో రాజేంద్రు కాయంబు బూది
గావించె నది గాంచి గంగలోకేఁగి
శ్రీరామకృష్ణుఁడు చేసి స్నానంబు
అశ్రుతర్పణమిచ్చి యరుదెంచినాఁడు

రామకృష్ణ. గవర్నరేజెంటు.

వాల్తేరు పటికిని వచ్చినవెంట
గవర్నరేజెంటును గలసికొన్నాఁడు
తిన్నఁగా విక్రమ దేవవర్మ! తమ
సన్నిధానమునకుఁ జనుదెంచినాఁడు
ప్రాజ్ఞులౌ తమరు శ్రీరామకృష్ణునకు
స్వాగతం బిడి చాల చల్లనినుడుల
నాదరించిన యంత నాతండు తమ్ము
గనుఁగొని కాయంబు గగ్గురు పొడువఁ
దజ్ఞులు, జ్ఞానులు దైవజ్ఞులైన
తమజాతకప్పుఁ జర్య తథ్యమై పొలిచెఁ
బండితా వాక్యము పార్థుని శరము
వ్యర్థము కాదని వారీంద్రు గాదె
గుణాలుబ్ధముల్ సిరుల్ గుణితించి చూడఁ
గావుటనే మిమ్ముఁ గ్రచ్చఱ వచ్చి
జయపుర సంస్థాన జయలక్ష్మి కోరి

వరియించెఁ గైకొని వర్ధిల్లుఁడేను
సెలవును గైకొందుఁ ! జెన్నపురికిని;
జని నాదుత్రాంటిచో నన్ను క్షేపదవిఁ
జేకొని సుఖియింతు సెలవిండసంగ
విక్రమేశ్వర ! నీవు వెళ్ళఁగా వలదు
మావానియొద్దను మసలిన యట్లె
నాయొద్దఁ గూడ ననారత మీవు
సర్వాధికారివై చరియింప వచ్చు
నీచేఁత కెన్నండు నేచేయ నడ్డు
నావుడు నీమంత్రి నగి యిట్టు లనియె

శ్రీ వి క్ర మ దే వ వ ర్మ.

విక్రమేశా! విను విన్నపం బొకటి
మీకుమారుఁడు రామమేదినీశ్వరుఁడు
వచియించె నాతోడఁ బలుమాఱు లిట్లు
ఆంధ్ర విశ్వకళాలయ మభివృద్ధిఁ గన
పెక్కొల్లిజ్జి కాలేజి శేవమైఁ బెట్టఁ
గలవాఁడ నని కాని కాలగర్భమున
నాతఁడు గలియుట నది జర్గ లేదు
తత్కార్యములు మీరు తడయకుండగను
గావింతురేని మీ కాంక్షనే దీర్తు
మీకొల్వుకాఁడనై మెలఁగుదు నేను
ననవుడు మీరును హర్షంబు నొంది
రామకృష్ణుని విశాలమతికి మెచ్చి
యట్టులే తప్పక యాచరించెదను

రా మ కృ ష్ణ ము

ఆంధ్రాభివృద్ధియే యాత్మాభివృద్ధి
గాంచుచు పురజను కంజనేత్రుండను
సాధువైన కార్యంబు సాగించుచుఁ గాత
మనుమహారాజును పిలుపుమా ! రామకృష్ణ !
ప్రాంతములోని యాసిసి పోవును సన్న
దానంబె ఘనమని దలఁతురు బుధులు
జన్మజన్మంబుల జను సంతతి వచ్చు
జ్ఞానదానము చేయఁగాఁ గల్గుపుణ్య
మెంతేని వచియింప నెవ్వరు నేతు
రక్షాలు నీవాంఛ యాంధ్ర లోకంబు
అర్థింప నొసఁగింతు నని పురసుక్తి
గాఁ బలుకుచుంటివిఁ గానఁ బ్రియంబు
గల్గి తొంటివిధముగాఁ జరింపుమన
మన రామకృష్ణుఁడు మది ముద మొంద
విక్రమేశా ! మిమ్ము వెంట నిడుకొని
వచ్చె జయపురికి బలుమూరుతేమున.

శ్రీ వి క్ర మ దే వ వ ర్మ ప ట్టా భి షే క ము.

శ్రీశ ! నీ పట్టాభి షేకంపు గాథ
వివరింతు సంగ్రహ విధముగా వినుము
నీదు రాకను గోరి నిఖిల వృక్షములు
నెనురాగమును జెంది నట్లు చిగిర్చె.
పులకరించినరీతిఁ బూలఁ గాయలను
ముద్దు మురిపెముగ నే ప్రొద్దును గూర్చె
సహకార శాఖపై సఖితోడఁ గూడి

సకల జనములకు సహకారి వైన
నినుఁగూర్చి కంఠంబు నింగికిఁ జాఁచి
పంచమంబునఁ బాడెఁ బంచమ మ్మప్పుడు
సింహాసనమ్మున శ్రీవిక్రమేశ !
కూర్చుండ నీవు నీకుడిప్రక్క రామ
కృష్ణుఁడు డాపల నేజెంటు నుండ్రి
నీకును నెదురుగా నిఖిలాప్త జనులు
నుద్యోగి బృందంబు నూర్జిత మతులు
పండితుల్ గవులును బంతులు దీర్చి
యాసీనులై యున్న యంత శ్రీరామ
కృష్ణుఁడు నిలఁబడి హృష్టాత్ముఁ డౌచు
సభ్యుల కిట్లనె సరసోక్తు లవర
జనకమహారాజు చందాన మనల
సాఁకంగ నిత్తఱిఁ జనుదెంచి నట్టి
విభుధాగ్రగణ్యులు విక్రమదేవ
వర్మమహారాజె ప్రజలార మనకుఁ
బ్రభువులు వీరు శ్రీరామచంద్ర నర
విభునకు సాక్షాత్తు పినతండ్రిగారు.

దానములను బ్రకటించుట.

వీరి త్యాగంబును వీరి దానంబు
వివరించుచున్నాఁడ వినుఁడయ్య మీరు
ఆంధ్ర విశ్వకళాలయాభివృద్ధి కయి
యేఁటేఁట నొకలక్ష యిత్తురు రాక
లాఁడుపిల్లలు విద్య నందఁగా నొక్క

రా మ కృ ష్ణ ము

భవనంబు జయపుర ప్రభువర్యుఁ డిచ్చె
శ్రీలకు వైద్యంబు చేయించు కొఱకు
వైద్యాలయము మొ్మందు వసుధేశుఁ డొసఁగెఁ
గొప్పాపులో నున్న సూల్కు పిల్లలకు
నారంగపురములోనంగల పేద
పిల్లల కుచితముగా విద్యఁ జెప్పింప
మనరాజవర్యులు మాటిచ్చినారు
ఇఁకఁ గవిరాజులు హృద్యపద్యములు
వినుతుప పిమ్మట విభుఁడు వచించు
సావధానంబుగా సభ్యులు వినుఁడు !

స త్య నా రా య ణ రా జు ప ద్య ము లు చ దు వు ట.

ఆన మంత్రికనుపైఁగఁ నంది యీగ్రంధ
కర్త నీయాస్థాన కవినగు నేను
వచియించితి నిటులు వసుధాతలేంద్ర!
గౌతమీతీరానఁ గాఁకరపఱ్ఱు
నానొప్పు గ్రామంబు నాయూరుగాఁగ
బహుకావ్య కర్తనై ప్రఖ్యాతిఁ గంటిఁ
గులముచేఁ గవితచేఁ గూడ మీకేను
బరిణతింపఁగాఁ దగ్గ బంధువుఁడఁజుఁడి
నీమంత్రిగా నిష్ఠ నెగడుచున్న
శ్రీరామకృష్ణుని చెలికాఁడనయ్య
నీరాక మాకెల్ల నిగమాంతవేది !
శ్రీరాకగా నెంచి చెలఁగుచున్నాము
నీకీర్తి వల్లికల్ నిఖిల కంధులకు

నావలియొడ్డుపై నల్లుకొనియెడి
నీదాన ధారలు నేలయంతటను
ఏఱులుగాఁ బ్రవహించుచునుండె
నీమంత్రిమాన్యుండు నెమ్మదిలోనఁ
దమరాజ్యమందునే తనయావనంబు
ధారపోసితి నంచుఁ దపియింపరాదు
విశ్వవిద్యాలయ వృద్ధికై యేఁట
లక్షరూప్యమ్ములు ప్రణుతింపఁ బ్రజలు
మీచేత నీఁజేసి మీపుత్త్రుఁడైన
స్వర్గీయ శ్రీరామ చంద్రదేవ విభు
ఋణమును దానీఁగె నీనాఁటఁగాన;
నాఁపుడు మీరలా నాఁటి యాసభను
రాజధర్మముగూర్చి రాజతక్షక్కి
నీరీతిఁ జెప్పిరి నేరుపుతోడ

శ్రీ విక్రమదేవవర్మ రాజధర్మ ప్రవచనము.

కనులున్న ననదలఁ గాంచకయుండు
వీనులు గలిగియు వినఁడు మనవులు
వదనముండియుఁ జక్కఁ బలుకఁడేనాఁడు
చేతులుండియుఁ బనుల్ చేయకయుండు
పదములుండియుఁ గూడ బాటనడవఁడు
హృదయంబు గల్గియుఁ గృపఁ బూనఁడింత
లోకనిందకు మది లోఁగకయుండు
గర్వియౌ నృపతియేగా శవతుల్యుఁ
డనఁగానె మీకవి యనియె నీరీతి.

రా మ కృ ష్ణ ము

స ప స్పై య ప ము.

కనులుండ కనకలఁ గాంచుచు నుండు
వీనులు గల్గుట వినుచు మనవులు
వదనంబు గల్గుటఁ బలుకుచు నుండు
చేతులుండుటఁ బనుల్ చేయుచు నుండు
పదములుండుటఁ జేసి బాటను నడచు
హృదయంబు గల్గుటఁ గృపచూపుచుండు
లోకనిందకు మది లోఁగుచు నుండు
గర్వదూరుండైన ఘన విక్రముండు
అని పల్కినంతనే యాసభయంత
ఘనసభాంతరములు భోరు కలుగఁగ
జయ విక్రమేశ్వరా ! జయ రామకృష్ణ !
జయ జయ జయ యంచు సన్నుతుల్ సేసె.

ఘ న కా ర్య ము లు.

జయపురాధీశ్వరు సచివత్వమల్లు
నెఱపిన పిమ్మట నేర్పరి యైన
శ్రీరామకృష్ణుండు చెన్నరాష్ట్రంపు
టున్నతోద్యోగియై యురుకీర్తిగాంచె
ఘన పరిశ్రమలకు గణనీయమైన
సర్వాధికారిగా సన్నుతిఁ గాంచె
లేబర్ కమీషనర్ విభుతను బొందె
గ్రామాభివృద్ధిని గావించు నట్టి
పెద్దయుద్యోగియై పేరునుగాంచె
ఆంగ్లజర్మను యుద్ధ మరుదెంచ నంత

భారత ప్రభుతకు బద్ధుఁడై యతఁడు
తన నేర్పుచూప నేషనలు సర్వీసు
టేక్సుట్రిబ్యునల్ విభుఁడౌచు మించి
దక్షిణ భారత ధరణి నెల్లెడల
వేస వేల్ సెంటురల్ వెలయంగఁ జేసి
వివిధశాఖలలోన వివిధకీతులుఁగ
యుద్ధ యంత్రమ్ము లత్యుద్ధంతిజేయు
పనివాండ్ర పెక్కురఁ దన పేరు మీఁద
నిపుణులఁ గావించి విపుల యుద్ధమున
ఆంగ్లరాజులచేత నందె సన్నదులు
కె. సి. ఐ. యను బిరుదుఁ గీర్తియుఁ గాంచె
ప్రజలచేఁ బ్రభుతచేఁ బలు విధమ్ములుగ
మన్ననల్ పొందిన మన రామకృష్ణుఁ
డాంగ్లరాజ్యము పోయి యాత్మరాజ్యంబు
భారతదేశంబు వడసిన యంత
స్వేచ్ఛగాఁ గొన్నాళ్ళు సేవించి ప్రజల
విభుత కార్యంబుల విశ్రాంతి నొంది
ఉయ్యూరులోపల నుండిన యట్టి
శర్కరాయంత్రంబు సన్నిధియందు
'స్పిరుటును ఆల్కహాల్ సి. ఒ. టు గ్యాసు
పిప్పరుమెంటులు వెలయంగఁజేయుఁ
వివిధ యంత్రంబులు వెలయంగఁ జేసి
సిమ్మెంటు యంత్రము చేపట్టి మించి
వర్కుషాపులుకొన్ని వర్ధిల్లఁజేసి
జర్మనీ మున్నగు సకలదేశముల
నున్నట్టి యంత్రాలుకన్న శ్రేష్ఠముగ

తనయంత్ర జాలంబు దనరంగఁ జేసి
ఆంధ్రదేశమునకు నఖిలభాగ్యములు
కలుగఁగాఁ జేయుచుఁ గాంచి కుబేరుఁ
డన్న విఖ్యాతిని, యాచకావళికి
పనులను గల్పించి తినఁగూడుఁ గట్టి
గుడ్డల నిచ్చుచుఁ గోటీశుఁ డతఁడు
విద్యార్థివృత్తికై విశదభావమున
లక్షయేఁబది వేల రౌప్యంబు లెంచి
తనతండ్రి పేరుతో ఘన విశాలము, తె
నాలికాలేజికి లీలమై ‘సిమ్మె’
కనుపారఁగాఁ దన్ను కన్నట్టి తండ్రి
పేరు నా కీర్తిగా వెలయంగఁ జేసి
పెంచుకొన్నట్టి యా పిత పేరుకరాడ
శాశ్వతంబై వెల్గ సర్వజ్ఞుఁ డాతఁ
డుయ్యూరిలోపల నున్నట్టి కార్మి
కావళి నివసింప నర్హమైనట్టి
లక్ష్మణా నగరంబు లక్షలు పెట్టి
కట్టించెఁ దన కీర్తి రెట్టించునట్లు
తన మామపేరును దైవాడు నట్లు
‘పోలిటెక్నిక’లను స్కూలును నిలిపె
కాలేజి ఉయ్యూరఁ గట్టించె నొకటి
కవిరాజులను బిల్చి కడు గౌరవమున
కనకాభిషేకమును గావించినాఁడు
కష్టజీవులఁ బిల్చి కష్టముల్ దీర్చి
ఆప్తబాంధవుఁడౌచు నలరారినాఁడు
పని లేనివారికిఁ బనులు గల్పించి

యూ_క్త రక్షకుఁడన్న యశమందినాఁడు
పట్టిన దెల్లను బంగారముగను
మెట్టిన దెల్లను మేరువుగాను
శ్రీరామ కృష్ణుఁడు చేయుచున్నాఁడు
సల్లాలితాకార యిల్లాలు దుర్గ
కొడుకులు మనుమలు కూఁతు రల్లుండ్రు
బావమఱఁదు లైన బాబు విశ్వేశుఁ
డరుసంబు గూర్పఁగా నాత్మీయుఁడైన
మైనేని వంశాబ్జుఁడై నట్టివాఁడు
తన కార్య దక్షియై దనరారు వాఁడు
బావ, సీతారామరావు విశ్వాస
పాత్రుఁడై తనచేయు పనులలో నెల్ల
దక్షిణ హ_స్తమై దనరారుచుండ
పండితరాజులు బహు విధంబులుగ
నిరతంబు దీవనల్ గురియుచు నుండ
మూఁడుకాయలు నాఱుపూవులై తనదు
జీవితం బంతయుఁ జెన్నారుచుండ
ఆశ్రిత కల్పకంబౌ రామకృష్ణ
నింపు చందురుఁడట్లు నెగడుచు నుండ
నతని యేఁబదియెన్మి దైనట్టి జన్మ
దినమహోత్సవపర్వమునయందు దీని
కానుకగా నర్పించె కవిరాజు, సఖుఁడు
నైనట్టి సత్యనారాయణరాజు
భవదీయసత్సభాకవివతంసుండు
శ్రీరామ కృష్ణుని స్థిరతర కీ_ర్తి

రా మ కృ ష్ణ ము

మహాపవిత్రతాకార్య మనరాదు నట్టి
నరనాథ వర్య! విక్రమదేవ వర్య!
నీ కరుణితమున్ మేలొందుమయ్యా!
రామకృష్ణా! నీవు ప్రణామ మొల్పించి
మహిమను మనసేల మతముల సంపదలు
గోవిందహస్తి వన్నె నీ కొసగుదా, నెంచి
శారదా నందముకు వేసాడు భక్తి
నీ చరిత్రము వారికి నెరిపించినాను
భావికాలములోని భారతీయులకు
తెలుగును జ్ఞానము తెలియు నీచరిత;
దీర్ఘాయురస్తుతే దేశబాంధవుండ!
ఆరోగ్యమస్తుతే యద్ధాఖ కల్ప!
భాగ్యశ్రీరస్తుతే యోగ్యతా మూర్తి!
త్రుటిత దురితమాత్రా! దుర్గమాంగా క్షేత్రా!
స్ఫటిక శుచి చరిత్రా! శాంతమాంగా సుపుత్రా
కుటిలజన విచిత్రా! కోటిసత్తుత్రి పాత్రా!
తటి దమలినగాత్రా! ధర్మ విస్తార నేత్రా!

ఆ రా ధ న.

ఈవున నేను నొక్కపరి యేఁగుచు నుండఁగఁ గారులో రఘూ
ప్లావితమైన రామగిరి రమ్యవనంబున మోటుబాటపై
నేహా ప్రసంగముల్ గలుగ నేను వచించితి నంత "మిత్ర! నీ
కోవను నిల్పునట్టి కొడుకుం గనవైతినటంచు నించుకేన్

లో వగ పొందఁబోకు రసలోలుపులెల్ల సెబాసటంచు సం
భావనసేయు సారగుణ, భవ్యపదన్, సరసార్థయుక్త, స
ద్భావ, సలంకృతన్, బ్రణుతవర్ణ, సలక్షణలక్షితాంగి నా
భావజ పుత్రికామణిని బావవు కావుట నీకొసంగుదున్.

ఆవరవర్ణినీ తిలక మంతట నీకులగోత్రనామముల్
భూవలయంబునన్ మివులఁ బొంపిరి వోవఁగఁ జేయుఁ బంచభూ
తావృత సృష్టియందుఁ గృతి నందుట కంటె నుదాత్తకీర్తి లే
దీవజదాఁకఁ గావ్యముల నెవ్వరు పొందిరొ వారె నిల్చి రిం

కేవర కార్యముల్ సలిపిరేనియు నిల్వఁగలేదు మార్పు లే
వేవి ధరాతలానఁ బ్రభవించిన నెన్ని 'యిజంబు' లేచినన్
పోవవు; నవ్యకావ్యము, లపూర్వముగాఁ బెనుపొందునంచు నే
నా వనమందుఁ బల్క చిఱునవ్వున నీవు రసంబు చిప్పిలం

గా, వలచేతితోడ నను గాఢముగా నొకమాఱుతట్టి" తా
భావమె భావమం దెసఁగ భవ్య, ప్రబంధకుమారికామణిన్
భావుకు లెల్ల మెచ్చుకొన భద్రముగాఁ గయిచేసి కన్యకా
పావన దానమున్ సలుపవచ్చితిఁ బండిత రాజపుత్రి నీ

కైవలహేందిన వచ్చినదికా తలపోసి మొకింత మంత్రి రా
జ్యాఖ్యముతో సగౌరవము పొల్పడఁ జూడకు, మాతువేసియున్
ఈ విపులాంధ్ర దేశమున కించిన నా కవితాకుమారి నా
నావిధ చిత్రభావరచనా పటిమంబున నిన్ను వేల్మిడిన్

నా పలికించుఁగాని వచనంబు ముకుందచుక కూరుచుండ దో
క్షీవర ! ప్రూనపాటి కులదీపక ! 'రాజకుమారికామణుల్
కేవల మాత్మగౌరవమె కీర్తికి హేతువుగాఁ దలంతు ?' కం
చీవు నెఱింగినట్టి పరిణయేప్సితభావుఁడ పాట వేఱుగా

నే వచియింపనేల? యెటులేలిన నీయదె భారమింక నా
యీా వయసుండలంచి యలయింపక నింపుము నిండువేడుకల్
తావకవంశ మిా కృతికతంబున నిల్చుత సూర్యచంద్రము లీ
స్థావరజంగమప్రవితతం బగు భూమిని వెల్గునంతకున్.

కుమారస్వామిన్ భో మధురిమగుణాం మామకసుతాం
నవోఢామేనాం శ్రీరుచిరకవితాం స్వీకురు విభో !
కళాపూర్ణాం రమ్యా మతి నవనవోన్మేష సుషమాం
సుఖాశ్లేషగ్రాహ్యాం శశివరకుల క్షత్రియభవామ్.

శత్రుభీకర భుజాశక్తి సంపన్నతా
పార శౌర్యులు ప్రూనపాటివారు
కల్పవృక్ష దధీచి కామధేను సమాన
వరవదాన్యులు ప్రూనపాటివారు

పద్య గద్యాత్మకహృద్య కావ్య సముద్ర
పారంగతులు ప్రూపానటివారు

ఆశ్రితావనకళావ్యాజ కృపాపూర్ణ
పావనాత్ములు పూసపాటివారు

సకల నరపాలమకుట పరిశస్తరత్న
కోటి కాంతిపాదులు పూసపాటివారు
అట్టి పూసపాటికు లమహార్ణవేందుఁ
డౌఁ జుమీ కుమారస్వామిరాజు సుకృతి !

అభిజాత్యముగూర్చి యభివర్ణనం బేల
జలజాతవంశ సంజాతుఁ డనిన
సత్ప్రభుత్వముఁగూర్చి సన్నుతింపఁగ నేల
మదిమండల మహామంత్రి యనిన

రూపసంపదగూర్చి రూపింపఁగా నేల
గంటుమీఱిన మన్మథుండె యనిన
రాసిక్యమునుగూర్చి ప్రస్తుతింపఁగ నేల
నవరసకావ్య సనాథుఁ డనిన

అమ్మ! మత్యాల్వ్యకన్యకా! యడుగువెట్టి
పూసపాటింట బంగారు పూఁతపూసి
భర్తకుండగ్గ భార్య యన్ బలుకువుట్టఁ
గీరితిం గాంచు మాచంద్రతారకముగ !

కనకదుర్గా కటాక్షంబుచే నొకతాత
కురియించె బంగారు విరులవాన
చిచ్చులఱ పిడుగును ఛేదించె నొకతాత
కరవాఁడి తరవారి మెఱయఁజేసి

హాస్యాలి కెబ్బులిఁ బోకార్చె నొకతాత
పంచప్రపంచ ప్రోద్దండశక్తి
సత్యావ్యక్తృత్వమై సరిమించె నొకతాత
సాహిత్య సాహిత్యనారసటిమఁ

తెలుఁగు సామ్రాధిపసార్వ్యయుఁ జిక్కభీమ
విజయరాయలు వానందవిభుఁడు వట్టి
ప్రాసవాటీల్లు మెట్టి యపూర్వకీర్తి
ధర్త్రితో వాటు గాంచుమా భాగ్యమూర్తి.

అగ్రహారములిచ్చి యాదరింతువటంచు
నీయఁగాలేద యీకృతిని నేను
గండపెండెరముచేఁ గైసేతువనియెంచి
యీయఁగాలేద యీకృతిని నేను

మదగజం బెక్కించి మన్నింతువనియెంచి
యీయఁగాలేద యీకృతిని నేను
రత్నాంబరములిచ్చి లాలింతువనియెంచి
యీయఁగాలేద యీకృతిని నేను

మనసు మనసునఁ గలియంగ మంచిచెడ్డ
యడిగి ప్రేమించు మిత్రుఁడ వగుటఁజేసి
యిచ్చినాఁడను గృతికన్యఁ బుచ్చుకొనుము
ప్రణయమునఁ గుమారస్వామిరాజ భోజ!

కన్యాకుమారికాగ్రింబునం గూర్చుండ
సరస ప్రసంగముల్ సలిపి సలిపి

కుర్తాలజలపాత కూలంబునందుండి
ప్రణయప్రసంగముల్ పలికి పలికి

మలయాద్రి సానుభూస్థలముల విహరించి
కసిరాగంబులఁ గులికి కులి
యేలాలతా నవ్యడోలావళుల నూఁగి
కవితావిలాసముల్ కఱపి కఱపి

రాజకీయాతితర పరిశ్రాంతమైన
త్వన్మనముఁ దేల్చుఁగాన చేపట్టుమయ్య
నవ్య నవరసభావయా నాదు పుత్త్రి
రమణమై కుమారస్వామి రాడ్ద్విజరాజ!

*
* *

ఆ రా ధ న.

జయ జయ మత్స్యావనిపతీ!
జయ జయ శ్రీవెలఁగపూడి సద్వంశమణీ!
జయ జయ విక్రమ మంత్రీ!
జయ జయ శ్రీరామకృష్ణ! శామితతృష్ణా!

శ్రీకృష్ణుం డొకనాఁడు సూర్యాస్తమయాంచఖోళికా వీచికా
నాకాయానము చేయుచో సుముఖయై నారాయణీదేవి భూ
లోకంబందలి చిత్రగాథలు వినన్ లో నెంచి ప్రార్థింపఁగా
సాకల్యం బగు మోద మొంది హరి ప్రస్తావించె నీకీతిగాన్

అభినవము లగు భావము లనువుపఱచి
నవరసంబులు చిప్పిలు నట్లుగాఁగ
తరుణి! నీకోర్కె తీర్ప సుందరకథాళి
తెలుఁగుదన ముట్టిపడునట్లు దెలుపువాఁడ.

అడరెడునట్టు మంచియితిహాసము లెవ్వియు లేని కోమలీ!
అనుగుమ చెప్పువాఁడ నని యబ్జదళాక్షుఁడు మొదలించినన్
జలనిధికన్య యాస్యమునఁ జంద్రిక లీనఁగ నాథుమోముపైఁ
గనువడి వాల్చి శీర్షము వికావిక నవ్వుచుఁ బల్కె నీగతిన్.

హిమవత్ శైల శిఖాగ్ర నిర్గత ఝరీ హేరాళ వాగ్ధాటితోఁ
దమ రేమో సెలవిచ్చి యాంధ్రజనగాథల్ పెక్కుసూచించుచున్
అమలార్థ ప్రతిపాదనక్రమకళావ్యాసంగుతో మీ కసా
ధ్యము లేదెంచనుగాని సందియ మొకం డావంత వేధించెడిన్.

పిాకును శేను కొక్కెముకు మేదినికిం బొడవౌ హిమాగముం
జేరి శకీము కత్న్యముయు సీమలఁ దత్కమసీయ వారి కా
నారకములం దకీము తరుషండములం దదనేక జంతుసం
చారములం గనుంగొని నిమగ్నులమై సుఖగోష్ఠి నుండఁగన్.

పారువమైనగిరి స్త్రీ ఝురువాగెలు లాఁగిన నాఁగకుండఁగాఁ
గాఁజుచు వచ్చి నుచ్చిళ్ళు లపారముగా వెలి గ్రక్కి మీఁకడన్
జేరి తటాలునన్ నిలువ నింగిని గోరియు శంకరుండు రో
షారుణమైన నేత్రముల చాయలు గన్పడఁజేయ నట్టియున్.

ఒడలును వొడలును వడవడ
వడఁకంగా వడఁకఁబాఱ నాలుక వెలికిన్
ఒడిపడిచి విష్ణువెట్టుచుఁ
బడిముడికొనఁగఁ జెమట చిందులువాఱన్

పాయనిభక్తితో నెపుడు పాయని మూపులమూపుతోడ నం
గాయనిమోహ్ని గ్రమ్మెతిలఁ గాఱుసఁ బార్వతి జాలిగుండెతో
జేయిడి తట్టి వీనులను జేరిచి కన్నులమీఁద మెల్లఁగా
మూయఁగ నందివాహనము మూత్రము వోసి నెమర్చినంతటన్

భూమికి వ్రాఁగి తానె పదము మ్రొక్కిన వాఁడవ మోరమోముతో
స్వామినిఁజూచి నాకి కనుపైగ గ్రహించి వహించి యాజ్ఞ మీ
కోమల పాదపద్మములకుం గడగా దిగి నిల్చిపోల్చినన్
రాముని నేసు భక్తిపరతన్ వరివస్య యొనర్ప బూనుదున్.

శివపదీమీఁదఁ బర్వతమహోదధి కాననరాజిమీఁదుగాఁ
బరువిడి నందివచ్చుటను బార్వతి చాలఁగ డస్సిపోయె మీ

నిపుణుఁ గొంతసేపు శయనింపుఁడు మంగళదేవతా! యటన్
బరమశివుండు పల్కె; సంతసమునం జని గౌరియు నేను నొక్కెడన్

ఆరంబూచిన కొండమల్లియల లోయం జేరి పూఁబాన్పుపైఁ
జేరన్ వైచి 'ఘటంబులన్' హిమనగ శ్రీగంగ గంధానిల
శ్రీ రాజిల్లఁగ సేద దేర్చి ముఖముల్ శీతాంబుపూరంబులన్
సాపల్ జీరిచి చామరీ మధుపయస్సారంబులం గ్రోలుచున్.

ఉత్సాహంబులు వెల్లివాఱ నెదియో యూహల్ ప్రసంగించు-చో
నుత్ప్రేక్షం బుబుకంగనున్న యుమతో 'ఓ చెల్లి! గోరాజు తా
నుత్సేకంబు తొలంగ నేమిటి కనన్ న్యాయాతిరిక్తంబుగా
మత్సాంగత్యము మెచ్చి చూచెయు సుధామాధుర్యధుర్యో
క్తులన్.

ఈరీతిఁ బలికె నాథా!
గారా మారంగ మేను గగ్గురుపొడవన్
నూరెల నివ్వాల నవ్వాల
లేరు గదా! యెవ్వరనుచు లేనగ వొప్పన్.

ఒకనాఁడిందుధరుండు పర్వత దరీప్రత్యక్ష ప్రదేశంబునం
దకలంకాత్మత నన్నుఁజేరి సుభగవ్యాసంగుడై సుందరీ!
సకలానంద వివర్ధనైకమతినై సంతోషమున్ గూర్చు నీ
పరికటప్రజ్ఞకు మెచ్చు వచ్చె నెదియోఁ బ్రార్థింపు చేకూర్చెదన్.

తృషితుండై మన్నాథుం
డప్పు డాడిన ముద్దుపలుకు లరుసము గూర్పన్
లపనంబు దెఱచి పలికిన
చపలోక్తుల ఫలము లవ్వి చెప్పఁగ నేలా!

నా విని నాలో నేనే
నేనేనో చింతఁజేసి యేకాంతమతిన్
భావలయమొల్లఁ ద్రిమ్మరి
భావలయునటన్న తలఁపు ప్రకటింపంగన్.

శ్రీశా సుధాంశుభాసితనయా! వచియించెద నాలకింపుమా!
భూషిత మల్లికావకుళ మంజుల రంజిత పుష్పగుచ్ఛముల్
వాసికిమించి పంచల నపూర్వముగా ధరియించి మేన నే
నాసన కీసలోత్ఫ్రేరజ మద్దిన నెద్దును బెల్చె నీసుఁడున్.

ఎదురుగా వచ్చి సాష్టాంగ మెరఁగి నంది
వినయ వినమిత గాత్రమై వెలయ శివుఁడు
పరమహార్షంబు నొంది నాపైపట్టఁగనినఁ
బ్రేమ పొంగించుక గదురఁ దత్తనువు తట్టి

మోదముర మొక్కచేత ననుఁ బొందన మొప్పఁగ నొక్కిపట్టి కా
లూఁదుచునొక్కఁడోవఁ జెయిమొయ్యనఁ గ్రిందికిజాఱిపోయె నా.
దావననున్న శంకరుఁడు తానయి చల్లనిచేతులంటి న
న్నాఁగెఁ బరోపకారి! శరణ మయ్యదిగాఁ దరువాతిగాథకున్.

మ్రాకుఁడంతఁ గన్నుగీటినఁ
గుడికాలును మడఁచి నంది కొంచెము వంగన్
తడఁబాటు లేక యెక్కితి
మొదయుండును నేనుగూడ నొయ్యారముగన్.

ఎక్కఁగఁ ద్రొక్కినల్ వడక యించుక వాలము ద్రిప్పి యెత్తిమై
విక్కఁగ వీపు దక్కఁగ ఖణిల్లని ఱంకియవెట్టి కొమ్ములన్

త్రొక్కుచు నెట్టి జిల్గు మెఱపట్టియ మువ్వలు ఘల్లుఘల్లనన్
దిక్కులవారిలో మెఱపు రెక్కొనుకీర్తి మవాళివాఱుచున్.

పటవాలుగఁ జనుచుండ నెక్కొకింత
యేటవాలుగ మాతోడ నేఁగుదెంచె
నర్ఘ్యపాద్యాది పూజనం బాచరింప
పంధి పర్వత నద నదీ వనచయంబు.

మీఁదికిఁబోవఁబోవఁగ నమేరుమహూరము లాఁగిపోయె నా
మీఁదికిఁ బోవఁబోవఁగ సమీరకుమారక చారుచారణల్
మాదరి కేమి రామిని సమాంతేముగా వృషభేంద్రుఁడాఁగె నే
నూఁదరపెట్టినట్టులుగ నూపిరియాడక క్రొట్టుకాడితిన్.

దైవికశక్తిచేతను సదాగతి పోవఁగఁజేసె శంకరుం
డావల నంది తేఱుకొని యంబుదమార్గముఁ జొచ్చి వచ్చుచో
స్థావరజంగమప్రతతి సయ్యన గోచరమయ్యె దృష్టికిన్
గేవల వామనాకృతులఁ గ్రీడపొనర్చు జగంబులో యనన్.

కుమ్మరి సారెమాదిరిగఁ గొండొకదూరము మండలాకృతిన్
గ్రుమ్మరు చేఁగ వారువము; గుట్టలు మెట్టలు చెట్టుపుట్ట లో
యమ్మకచెల్ల! మా యడుగులంటి భజించెను భక్తిభావముల్
ముమ్మరమైన యట్టియెడ మ్రొక్కుటలెంతయు సాజమేకదా !

క్రిందికిఁబోక మీఁదికిని రేఁగక జిక్కి యొకేవిధంబుగా
ముందుకు సాఁగిపోవునెడ ముందుఁ బిఱుందను రెండుప్రక్కలన్
గొందల మింతలేక కనుఁగొంటిని దొంటివిధంబుగాద యో
సుందరి ! యంతయున్ మిగులఁ జోద్యముగాఁగనుపట్టె గంటికిన్.

కనుఁగో ముంగటఁ బన్న మెల్లమవియున్ గన్పట్టెఁ గొండంతలై
కనుఁగో వెన్నుకు వచ్చి యెల్లమదియున్ గన్పట్టెఁ గోరంతలై
కనుఁగో బ్రొద్దులకచ్చి యెల్లమవియున్ గన్పట్టె మాతోడనే
వనమూలంబులఁ బస్పుపందెమున కుత్సాహించు నట్లంతలో.

మోక్షద్వారమటంచు సంతసముతో మ్రొక్కంగ గంగానదీ
స్నానద్వార మటంచు సంతసముతో స్నానంబు గావింపఁగాఁ
బ్రహ్మాండాస్త్ర పవిత్రాకారము హరిద్వారంబు నో యుగ్మలీ!
సాక్షాత్కారముచేసె నంది ధరణీ సంచార మేపారఁగా.

వాసాలు తొంటి ఘట్టాల
లోపల నొసరించినట్టి లోకాత్ములకున్
తాపంబు లణఁచికొనను
ద్దీపంబౌ పురవరంబు రాజీవాక్షీ!

ఆయూరి చెలువమున కెద
మాయూరున మెచ్చుకొనుచు మంజులవాణీ!
శ్రేయాంశ మొకటి భక్తి
ధ్యేయంబుగ నిల్పెనచట వే సేవింపన్.

నవ్యాశ్మమదిరమణిగణ
దీప్తి ప్రాకారమధ్య దేశస్థిత ఖ
వ్యాప్తోరు శిఖర నిలయు
ప్రాప్తాద్వైతానుభావ భావితమూర్తిన్.

రంగత్పన్నగరాజ రాజిత మణిగ్రైవేయ హారాళితో
జాలును జిత్రవస్త్రములు జందిని గిందిని సొమ్ము గిమ్ము ము

త్యాలసరాలు గోరకయ నాడటఁ బోవుచు వచ్చుచుందు రా
స్త్రీలకుఁ బూలకుం గలుగు స్నేహమదేమొ యెఱుంగశక్యమే?

పాలికి నున్న కాఁపు పనిపాటలు చేసినఁ జేయకున్న నా
జోలికిఁబోరుగాని కనసొంపగు మల్లియబోదె యార్ద్రమై
హేలనహింపకున్నఁ గనుఁగొంటిఁగఁ జూచెద రల్క మీఱ నా
స్త్రీలకుఁ బూలకుం గలుగు స్నేహమదేమొ యెఱుంగ శక్యమే?

పూలె ధనుస్సుగాఁ గలిగి పుష్పశరుండయి, పుష్పధన్వినాఁ
గ్రాలెడు పంచబాణునకుఁ గామిని యాఱవబాణమై విరుల్
శ్రీలలితాంగముల్ గఁ దగుచెల్వున మించుటనేమొ నిచ్చలున్
స్త్రీలకుఁ బూలకున్ విడని స్నేహము లింతగ నాటియుండుటల్.

కాలిలుఁ గనుంగవల్ కుచయుగంబులు మోవులుకాలు సేతులున్
లాలితనాసికంబులు విలాసముఖంబులు చారుగాత్రముల్
పూలనుబోలి తాము పువుఁబోఁడులు గావుటనేమొ? యద్దిరా
స్త్రీలకుఁ బూలకున్ విడని స్నేహము లింతగ నాటియుండుటల్.

***

ఆంధ్రౌన్నత్యము.

ఆపస్తంబుని భట్టబాణకవి విశ్వామిత్రసంతానమున్
భూపశ్రేష్ఠుఁ బ్రతాపరుద్రనృపతిం బుట్టించె నేయాంధ్రి యా
మాపుంగోపులుగల్గుకాంతయెపుడున్ శుద్ధాత్మమైయాంధ్రులన్
రేపున్ మాపును గాచుఁగాత సుతులం బ్రీతిం బిసాళించుచున్.

వెల్లఁబోమెద వేల విశ్వేశ్వరునిఁ గాంచి
హంసీవిమాపాక్షు నరయరాదె

డంబువీడెద వేల టాజమహాల్ గాంచి
యమరావతీస్తూప మరయరాదె

భ్రాంతిచెందెద వేల వారణాసినిఁగాంచి
దక్షవాటికఁ గాంచి తనియరాదె
కళలు వీడెదవేల కాశీఘట్టము గాంచి
నైశాఖిపురిఁ గాంచి పరఁగరాదె

గాంగజలముఁ గనుఁగొని కలఁగెదేల
గౌతమీగంగ కనులారఁ గాంచరాదె
యఖిలసౌభాగ్యములు నీకు నమరియుండ
దెలివిమాలెద వేమోయి తెలుఁగుబిడ్డ!

శాతవాహనహేతి సప్తార్చికీలలు
దండిగా నేఁటికి మండుచుండఁ
గాకతీయుల భుజాగర్వాన రక్తి నేఁడు
వాడవాడలయందు నాడుచుండ

వేఁగిదేశాధీశ విస్తార తేజంబు
నలుగడలం దింక వెలుఁగుచుండ
తుళువరాట్పౌరుష జలరాశి యిప్పుడు
నింగిని దాఁకి యుప్పొంగుచుండ

నాత్తరాహుల దోశ్శక్తి కబ్బురంబు
నంద నేటికి నీవింక ముందు కరిగి
నడుము బిగియించి తొల్లిటి కడిఁదిశక్తి
నడరిపెంపొందు మాంధ్రుఁడా! దుడుకు విడిచి.

ఆఱిపోవఁగలేదె యాంధ్రరాజన్యుల
పరికింపఁగారాని పౌరుషంబు
మాసిపోవఁగలేద మనరెడ్డిరాజుల
విజయాంకచిహ్నముల్ వేఁగినాఁట

దొలఁగిపోవఁగలేద వెలమరాజుల ధాటి
యంత్రశస్త్రాంగనాస్వాంతములను
గూలిపోవఁగలేద కమ్మరాజుల చేతి
కత్తివ్రేటులఁ గాలు గడ్డనల్ల

సమసిపోలేదు తెలగాల సాహసమ్ము
బ్రాహ్మణప్రతిభ యొకింత పాసిచనదు
ఇన్నిశక్తులు నీలోన నున్నవన్న
నిలిచి పరికించుకోవన్న తెలుఁగుజోద !

అగపర్చు మెందేని నఖిలసంతర్పియా
విశ్వదాతను బోలు విమలయశునిఁ
గనుపర్చు మెందేనిఁగాని రాధాకృష్ణు
సంతతి నిఖిలవేదాంతవిదునిఁ

గాన్పించు మెందేని గాలించి పట్టాభి
సా[illegible]యా రాజ్యాంగచతురు నితరుఁ
జూపింపు మెందేని శోధించి రామలిం
గారెడ్డివంటి విజ్ఞానఖనిని

శాస్త్రవాహులై ఘనులని యాంధ్రులుత్త
[illegible]త్తమాసిసు లని యేల తత్తరింతు

వీరలంకఱు నీవారు కారె? యోయి
యాంధ్రపుత్రుండ, తెలిసికోవయ్య నిజము.

'దక్షిణాఫ్రిక' నేలి దక్షతంజూపిన
రెడ్డినాయఁడు తెల్గుబిడ్డగాఁడె
యలప్రయాగక్షేత్రమందుఁ బెంపొందిన
చింతామణి తెలుఁగు జెట్టి గాఁడె

యఖిలప్రపంచవిఖ్యాతుండు శ్రీకోడి
రామమూర్తి తెలుంగురడ్డి గాఁడె
మధ్యహిందూదేశ మాణిక్యమై నట్టి
రాఘవేంద్రుఁడు తెల్గు ప్రభువు గాఁడె

రామకృష్ణచౌదరి పోంటి రామమూర్తి
దిట్ట వేంకటపతిరాజుఁ దెలుఁగువారు
కారె? యిట్టియోధులు తెలుంగాణమందుఁ
గలుగ నీ కేమి లోటోయి తెలుఁగుబిడ్డ!

ఆలించినావెందుఁ ద్యాగరాట్కీర్తన
లాంధ్రభూమినిఁగాక యన్యభూమి
నాలకించితి వెందు నధ్యాత్మ కీర్తన
లాంధ్రభూమినిఁగాక యన్యభూమి.

రహిఁ వింటి వెచ్చోట రామదాస్కీర్తన
లాంధ్రభూమినిఁగాక యన్యభూమి
మొగి వింటి వెచ్చోట బొబ్బిలిపాటల
నాంధ్రభూమినిఁగాక యన్యభూమి

కింటి వెచ్చుటఁ బల్నాటివీరచరిత
మాంధ్రభామినిఁ గాకున్న నన్యభూమి
నాంధ్రపద మెంత మధురమో యాంధ్రతనయ!
తెలిసికొని, నేఁటికేనియుఁ గులుకవోయి!

భోజరా జిచ్చోటఁ బుట్టెనే దందువా?
యాంధ్రభోజునిమాట మఱయుమోయి!
రాణాప్రతాపుండు కాఁడే డందువా?
శ్రీరామరాజు విశేష మరయు

ఝాన్సిలక్ష్మీబాయి జనియింప దందువా?
మాంచాలచరితమ్ము నెంచవయ్య
తులసిదా సిచ్చటఁ గలుగలే దందువా?
పోతన్న కత తలపోయవన్న

యెందుచుంగూడ లో టింతయేని లేదు
ముందునకు వచ్చి నిలబడి సందడిగను
నీదుశక్తిని నీ వెంచి నెగడుమోయి!
యమలగుణగణవార, యో యాంధ్రవీర!

వైద్యరా జియ్యెడం బ్రభవింపఁ డందువా?
నాగార్జునుఁడు తెల్గు నాటివాఁడు
వ్యాఖ్యాత యియ్యెడం బ్రభవింపఁ డందువా?
మల్లినాథుఁడు తెల్గు మల్లుఁడోయి!

వ్యాకర్త యియ్యెడం బ్రభవింపఁ డందువా?
పండితరాయ లెవ్వాఁడో చెపుమ!

మతకర్త యియ్యెడం బ్రిభవింపఁ డందువా?
వల్లభుఁడు తెలుఁగువాఁడు గాఁడె

ఎందునెందుల నీవు గాలించికనిష
నందునందుల మేల్నేతు లాంధ్రులగుట
బెదరుచూపును మఱియు నా యదరుగుండె
లేక చరియించు మాంధ్రుఁడా వీఁకచూపు.

మాడరన్ రివ్యూలు మనకు లే వందువా?
వెలుగొందుఁగాదె త్రివేణివాణి
మాధురీపత్రిక మనకు లే దందువా?
భారతిపత్రిక ప్రబలుఁగాదె

కవిసార్వభౌములు గానరా రందువా?
నాఁడును నేఁడునుం గూడఁ గలరు
దైనికపత్రికల్ దనరార వందువా?
యాంధ్రస్వరాజ్యాల నరయరాదె

వారపత్రిక లుండె నవ్వారిగాఁగ
దేనఁగూడను గొఱఁత యేమేని లేదు
నడుము బిగియించి ముంగలి కడుగువెట్టి
యాంధ్రరాజ్యమ్ము నార్జింపు మాంధ్రయోధ!

సంఘసంస్కర్తలు జనియింప రందువా?
వీరేశలింగముతీరు గనుము
పరపతి నిలిపినవారు లే రందువా?
రామదాస్ పంతుల గోముగనుము!

పంజాబు కేసరుల్ ప్రభవింపరందువా
ఆంధ్రకేసరి మహాత్యాగి గనుము
జాతీయకవు లింక జనియింప రందువా ?
సూరనార్యుని కళాశోభ గనుమ !

రైతునాయకులకుఁగూడ బ్రాఁతిలేదు
రంగనాయకుఁ గనుము యభంగమతిని !
ఇన్ని సదుపాయములు నీకు నున్న యపుడె
యాంధ్రరాష్ట్రంబు సాధింపు మాంధ్రయోధ !

చిట్టివడాలను జేర్చినపోపుతోఁ
గమ్మనైన పనసకాయకూర
అల్లముకరివేపయాకుతోఁ దాలింపు
గా నొప్పు లంకవంకాయకూర

ఘ్రాణేంద్రియంబుతో రసనేంద్రియముఁ దన్పు-
పసమీఱు విఱిచిన పాలకూర
గరమసాలాలతో గమగమవలచెడు
వసలేని లే జీడిపప్పుకూర

బుఱ్ఱగుం జాఁచబియ్యము పూఁతచుట్ట-
లాదిగాఁగల దివ్యపదార్థవితతి
యాంధ్రులకెకాని మఱియేరికైనఁ గలదె
సేతుశీతాద్రిమధ్య విశేషభూమి.

కాశ్మీరదేశంబుఁ గాలఁ దన్నఁగజాలు-
కోనసీమను మదిలోనఁ దలఁచి

ప్రాలేయగిరిమించు వాలాయమును మించు
భద్రిపద్రిదము మహేంద్రాద్రిద్రి నెంచి

మేరుధరాధరామేయసంపదఁగేరు
జయపురాచలముదా హాాయలు నెన్ని
రాముని మాతులు రాజధానీపురి
దక్షిణకోసల మక్షులఁ గని

గంగఁ గాళింది శారద భంగపఱచి
పాఱు గోదఁ, గృష్ణను, దుంగభద్ర ద్రొక్కి
నిక్కి పెంపెక్కి యెల్లెడ నెగడుమోయి
యాంధ్రుఁడనుపేరు విజయాంకమాచుఁ దనర !

కాలుసేతులును వంకరలువోవఁగఁజేసి
వణఁకించు పెనుచలిబాధ లేక
బండఱాళులఁగూడ మెండుగా బీఁటలు
వాఱించు నాతపబాధ లేక

ఏఱు లూళులుఁగూడ నేకమైప్రవహించు
వఱ్ఱోడుతతవర్ష బాధ లేక
పండుగనాఁడైనఁ బట్టెఁ డన్నము లేక
రొట్టెలే తినియుండు రోఁత లేక

చూచితూచినయట్టుగాఁ దోఁచుచుండు
సీతు నెండయు వానయుఁ బూతమైన
యమలరాజాన్నమును గల్గు నాంధ్రభూమిఁ
దలఁచికొని పొంగు మెట నున్నఁ దెలుఁగుబిడ్డ !

అపరజీవి.

ఉపవాస శ్రమ మించుకేనియును నీయుల్లంబునన్ తోఁపనీ
కప్రహాసంబుగ ఆంధ్రరాష్ట్రమునకై ప్రాణంబు లర్పించి నా
విప్రుడేనిన్ భవదాంధ్రజాతి యొకనై యేతెంచు రాష్ట్రాగమం
బుపరోధింపక యుండుఁగాంచెఁగదవేమో పొట్టి శ్రీరాములూ!

ధన్యంబయ్యెను నీదుజన్మ, తెలుఁగుం దర్బారులో నీశిలా
మాన్యాకారము పాదుకొల్పఁబడుతన్ మాయావులౌ నాయక
మ్మన్యుల్ స్వాత్మపరీక్షచేసుక యిఁకన్ మంద్రాటముల్ మాని నీ
నాన్యంబైన మహాతపస్సునకు జోహార్లిత్రు శ్రీరాములూ!

కావ్యంబు లెన్నియో కల్పించిరేకాని
ఆంధ్రరాష్ట్రము తెచ్చి రయ్యమీరు;
ఎన్నియో పార్టీలు సృష్టించిరేకాని
ఆంధ్రరాష్ట్రము తెచ్చి రయ్యమీరు;

పత్రికలెన్నియో ప్రకటించిరేకాని,
ఆంధ్రరాష్ట్రము తెచ్చి రయ్యమీరు
'జేయాంధ్ర'యనుచు జేజేల్ కొట్టిరేకాని
ఆంధ్రరాష్ట్రము తెచ్చి రయ్యమీరు

ఓయికవులార! నాయకయోధులార!
పత్రికాధిపులార! అబ్బాయిలార!
ఆత్మబలిఁజూవకుఁ డింక మీ నెమ్మొగములఁ
గాంచి శ్రీరాములదె పకాళించి నవ్వు.

నీ నిర్యాణము రేడియోలు తెలుపన్ నీమాతృధాత్రీ ప్రజల్
నానాదుఃఖ పరంపరాబ్ధిగతులై నారోయి! శ్రీరాములూ!

నీ నేమంబు ఫలింపఁజేయఁగను శ్రీ నెహ్రూ మహాపండితుం
డీనేయిచ్చెర! యాంధ్రరాష్ట్రము; గనకన్ నీయాత్మ శాంతించుతన్.

*
* *

ఆకాంక్ష.

శ్రీశైలంబును, దక్షవాటియు, శుభశ్రీదంబు కాళాస్తియున్
నీ శూరత్వపుటెల్లలై తనరఁగన్ శ్రీశైలభూలక్ష్మి నీ
యీశావాప్తికి రాజధానియయి నేఁడే తెంచె కర్నూలునం
దాశాదీప్తిగ ఆంధ్రరాష్ట్ర మిదె లెమ్మా! ఆంధ్ర! జేవెట్టుచున్.

ఉపవాసశ్రీమ మించుకేనియును దా నుల్లంబునం బోఁపని
కపురూపంబుగ ఆంధ్రరాష్ట్రమునకై యర్పించె ప్రాణంబు లే
యపరబ్రహ్మము పొట్టి రాము లతనిన్ వ్యాజంబులేకుండఁగా
ఎపుడున్ గొల్చుచు ఆంధ్రి! యేలుకొనుమోయీ! స్వీయ రాష్ట్రం
బిఁకన్.

కల్పింపుడీ మీరు కావ్యంబు లిటుమీఁద
కవులార! నవ్యాంధ్రకళల దీర్చి
ప్రకటింపుఁడీ మీరు పత్రికాధిపులార !
తెలుఁగు వెల్గులు చాటు పలుకుబడులు.

పాలింపుఁడీ మీరు ప్రజలప్రగ్గడ లార!
కూడుగుడ్డలకునై మాఁడకుండ
సేవింపుఁడీ మీరు చిన్నపెద్దల నెల్ల
ఒక్కటేదృష్టి నుద్యోగులార !

చదువుఁడీ మీరు క్రొంగ్రొత్త శాస్త్రములను
రత్నములు పండ తెల్గు పొలాలలోన

ఓయి విద్యార్థులార! మీ ధ్యేయమైన
ఆంధ్రరాష్ట్రంబు నేఁడిదే అవతరించె.

పండింపుఁడీ మీరు దండిగా పంటల
ఈతిబాధలులేక రైతులార!
పిండఁజుమ్ముఁడీ మీరు పేదసాదలఁగావ
ధనరాసులనుదీసి ధనికులార!

వెలయింపుఁడీ మీరు బేరసారంబులు
స్వల్పలాభములతో వణిజులార!
పాలింపుఁడీ మీరు విశాలాంధ్రభూమిపై
నీరపూరము లింజసేరులార!

మెట్టుఁడీ మీరు మనపల్లెపట్టులన్ని
ప్రజల యారోగ్యమునుగావ వైద్యులార!
వ్యాజ్యముల మాన్పుఁడీ న్యాయవాదులార!
ఆంధ్రరాష్ట్రాభివృద్ధికై యఖిలగతుల.

కమ్యూనిష్టులు, కాంగిరెస్సు, లెవరేన్ గానిమ్ము మాకేమి! మా
రమ్యాంధ్రావని నేలువారు, ప్రజలీప్రాసంగిక్రొన్నేలపై
శ్యామ్యాద్దైన్యులు, దీప్తకాంచనులునై సర్వార్థసంపన్నులై
కామ్యంబుల్ ఫలియించి వృద్ధికనుటే కాంక్షింతుమశ్రాంతమున్.

* * *

అ జ్ఞా త ము.

కలమును గాగితంబుఁ గొని కావ్యము వ్రాయఁగ మున్న మోస్తుతే
కులపతి నన్న పార్వ్య యని గుర్తిస్తుకుఁ గుంచెఁడు నీళ్లుగార్చు చా

కలమును బాఱవైచి యాల కాగితము న్రెలిపెట్టి చించి హా
విలవిల యేల జేల విలపించెద విట్లు మనంతచింతలన్.

హరి హరి యేమిా పాపము,
వర కావ్యారంభమూని ప్రతిభాశక్తిం
బురిటింట సంధిమాడ్కిఁవి
గలమును గాగితము సవలగా వైచితెయో.

కూలంకషామల గోస్తనీజల సంగ
తాయాతవాతపోతములు వీవ
సహకార పల్లవజాల ఖాదనకషా
యితకంఠ కలకంఠ రుతము లొలయ

మందార మకరంద మాధుర్య రసపాన
మత్తబంభరగాన మొత్తుచుండ
ఘనవార నిష్యంద పరకణకందళి
త లతాంత వాసన లలముకొనఁగ

గనులఁ బైకెత్తి కనుఁగొని కయిత చెప్ప
కాకసంబున వైపున కజ్జుసాఁచి
పృథుచరిత్రము పత్రిముల్విప్పి విప్పి
యేల విభ్రాంతిఁ జెందెదో బాలసుకవి!

శబ్దశాసను కావ్యంపుశయ్య రాదు
అంచుఁ దలఁచి కావ్యారంభ మాఁగినావొ
యంతమాత్రిన వ్యవసాయమాఁగ నగునె?
యాఁగితివిపో యిటేటికి నడలుచుంటి?

మాటలాడవే? యిది యేమి! మాయ యయ్యా!
తొలుత శ్లోకంబు వ్రాయఁగాఁ దలఁచినావా?
పరిహారహీనక్రియాగర్భల ననెడి చోట
వ్యస్తమాలికను సమస్తమాయనుచెదఁ

కోపఁ బ్రకృతమును మఱచితూలినావా
మహామహారాజ సమాసంబు తిరిగి వ్రాసి
రోఁల క్రమభంగ మొదవించె బాలునట్లు
కట్టా! యేమిది యంచును గుట్టుచెడితో

నాటుమెనుబదియా లేక నూఱునెనుబ
దియ యటంచు లోనెఱుఁగఁగా దివిరినావా?
పదిదినము లైదుప్రొద్దులుఁ బదపడియును
పద్యము నర్థము తెలిసికో భ్రాంతిపడితో?

'కొండుక'కు 'గ్రాంథిక'కుఁ గల రెండు తెఱఁగు
లైన రూపంబు లెఱుఁగఁగాఁ బూనినావా?
తెలివు తనివుల రూపము తెలిసికోఁగఁ
దలుఁగుతోపాటు భ్రమచెంది కలఁగినావా?

తెలుఁగున సమాప్తపునరాత్తములకు నేమి
కారణమ్మంచుఁ దలపోయఁ గడఁగినావా?
కాంక్షతో 'దథ, ప్రాసముల్కావ్యమందు
వేయఁగా నెంచి యత్నించి విసిగినావా?

'నెపము' 'నెవము'ల నేయది నిజమటంచుఁ
దర్కమును జేసి దారిని దప్పినావా?

'పన్నిదముసర' మనుచోట సన్నయేమి
గత్తి యనుచు దిద్ది 'సరవ' ని యతుగఁ దలఁచి

యేటికీ బాధ యంచును నెంచినావొ?
క్షత్త్రమాంధాతృపదముల మైత్రియెట్లు
ప్రాసములయందుఁ గలదని గాసిపడితొ?
'యేని' 'నేని'కిఁ గల భేదమెఱిఁగికొనఁగ

విసిగి వేసారి కడకిట్లు ససిని జెడితొ?
అల 'జిఘత్సాపేక్ష' సనుతలమందుఁ
బునరుక్తిదోషంబు పొడముట కేమి
హేతువై యుండునో యెఱుఁగంగరాదు,

అంచును యోజించి యాశ్చర్యపడితొ?
'నీతదర్థము' గాఁగ నెంజలి పడెడి
చెలికాండ్రఁ గాంచుము శిరము పైకెత్తి
చూడకుంటివయేని చూచువారెల్ల,

'దుర్ణయుఁ' డవని నిన్ దూఱెదర్ చుమ్మి
'అన్నిష్టసఖ' యాఁది యనుచోటఁ బదము
విడఁదీసి చెపుమంచుఁ బృచ్ఛచేసెదవొ?
'యెందేని'నుండి నీ 'కెయ్యేని' యొక్కఁ

డరుదెంచి చెప్పఁగా నడరంగరాదొ?
యేల యీపిచ్చి నీకిఁకఁ బూనుమయ్య
కావ్యమును లిఖింపఁగా వేగనిపుడ
యయ్యయో యిదియేమి కొయ్యపడితివి.

అనుచు నోసూరి యాకని యంత కేగి
'సమసపదంకఁ' గారణ మడుగఁ దలఁచి
యతని హస్తానఁ గల పొత్తముప్పై విప్పి
'తెలువెలను బాజీ' యేమేమొ తలఁచి తలఁచి

బాలకవివంద్యుని విచారభావ మెఱిఁగి
'మెన్నఁడునన్నేని' యెఱుఁగని యిట్టి వింత
కిదియె కారణ మంచును జదివె నిట్లు.

నన్నయభట్టుగారు యజనమ్మొనరించిన చోట జమ్మి చె
ట్టున్నది తణ్కు తూర్పున నహో యిదియాకవిశేఖరా! నినున్
భిన్నమనస్కుఁ జేసినది ఖేదను దేటికి లెమ్ము లెమ్మికన్
నిన్ననుఁ బోలువాఁడిల మనీషి యొకండు కలండె ధన్యుఁడా

కన్ననఁ గావ్యరాజమును గల్పనచేయుము మేలుగా నుఖం
'బున్నది' నన్నపార్యు నెదనంచియ మ్రొక్కికవీంద్రచంద్రమా!
యున్నడి శ్రోత్రిమార్గమునయందుఁ బడ న్మదమంది లేచియా
క్రొన్ననలెత్తి జొంపమగు కోమలమా నొకజమ్మిఁ గాంచి లో

నెన్నుచు నన్నపార్యు వల నేత్రైఁ దిర్గుచు నేటికోళ్ళల
న్మన్ననతోడఁ జేసి యతిమాత్రప్రభక్తిఁ బ్రిబంధరాజమున్
'నన్నియ' కంకితం బిడి యనంతరమందును దణ్కు తూర్పునం
దున్న కుటీరరాజమున నుత్సుకుఁడై యతఁడుండు నేఁటికిన్.

....

స్థలమాహాత్మ్య మదెంతటి
వెలకలదో యేరికెఱుక పృథ్వీస్థలిలోన్.

***

వి ప్ర లం భ.

యామత్కాలము సాంధ్యవేళలను శైత్యాకాంక్షమందాకినీ
శ్రీవేలాతటవృక్షసంతతి శిరోరింఖత్ప్రతంగావళీ
గ్రీవానిర్యదమేయనిస్వనకళాగీర్గేయకల్లోలషో
లావిశ్రాంత మరుత్కిశోర జనితోల్లాసాప్తినుంటి సఖీ.

అని మాధవు డంపించినఁ
ప్రణయార్ద్రపత్రలేఖ గాంచి భావములోనన్
మునుకొనెను తత్తరంబున
వనితామణి రాధ యిట్లు వాపోయెఁ గటా.

ఆమని రాక గాంచి వలపాఁపగలేక మనోవ్యథాత్తనై
యే మనియుంటి! వచ్చుఁగద కృష్ణుఁడు నన్గలియంగ వచ్చుచో
భూమిజశాఖలందున నపూర్వప్రపల్లవశయ్యలందునన్
గామితభోగము ల్గొనుచు గాలము గడ్పెదనంచు నింతలోన్.

ఏకేమేకయినట్లు చుల్కనగుపల్కే ముల్కిగా నక్కటా
రాకాచంద్రనిభాస్య! కృష్ణ!యిటకు న్రాకుండఁగా నుత్తరా
లేకాలంబును సాంధ్యసౌఖ్యములనే నెన్నేనియున్బొందితిన్
ఓ కాంతామణి! యంచు వ్రాయ నవురా! యుత్సాహ
మెట్లాయెరా.

వెదుకంబోయినతీవ కాలదవిలె న్వేయేఁ శ్రీకృష్ణుఁడీ
మధుమాసంబునఁ బూవుటీరముల నా మానంబు ప్రాణంబు దా
ముదితాత్ముం డయి గాచునంచు దిరుగన్ బూర్వోత్తరం
బెంచ కో
యదువంశాగ్రణీ! మోహనాంగ యిటు లన్యాయంబును
జ్జేసితే.

ఆడింపఁగారాదొ యల్లన తన్నదీ
సికతాస్థలంబుల స్వేచ్ఛగాను
ఊగింపఁగారాదొ యొయ్యన నాలతా
జాలకవ్యాలంబడోల లందు

పాడింపఁగారాదొ బరభృతావళితోడ
బంచమస్వనముల బాడుమనుచు
చేయించఁగారాదొ సేదదీర్పుమటంచు
దాలవృతక్రియల్ తనివితీఱ

నన్నుఁ గవగూడి వృక్షముల్ ననలనెత్త
వేణుగానంబు సేయుచు వివిధగతుల
సంచరింపంగ రాదోయి జాణ! యచట
విప్రలబ్ధను నన్నిట్లు వేచఁదగునె.

విడువంబోనిఁక నెచ్చెలీ! యనుచు నేవేంచేసి తేయొంటిగా
నడవింగాచిన వెన్నెలై చనగ నిత్యంబైన నా జవ్వనం
బిడుమున్నీకు నమస్సులిత్తతి సఖా! యీవొక్కమారీడకున్
వడిగా వచ్చి కవుంగలీయఁదగవా! నాకోర్కు లీడేర్పవా.

అబలను గావునన్ సఖుఁడ అక్కడికి న్ననుదేఱ నాత్మలో
ప్రబలిన సందియంబు మెయి నాఁగితి నంతియ కాని కానిచో
గబురును విన్న తత్క్షణమ గాలినిమీఱు రయంబుతోడ నీ
ప్రబలవిహారజాలములఁ బాల్గొనరానె బిఱాన మాధవా.

హారము భారమాయెఁ గుసుమాయుధుఁ డెంతయు గ్రూరుఁ
డాయె నా
కీరము వైరమాయె గడుఁ గేకులపల్కులు ముల్కులాయె నా

హారము కారమాయె విరహానల మెంతయు వేఁచుచుంటచే
ప్రార! దయామయా! యిటకు సమ్మిగ నాతి సలంప జాడియే.

*
* *

గ్రహణ-మోక్షములు.

విలసిత గౌతమీవిమల వీచికలాప విలోలమూర్తియై
నలుగడలన్ స్వకీయ కిరణద్యుతు లుప్పతిలంగ వెల్గుచున్
వెలుఁగుచు నున్న రాజు వినువీథిని నేఁటి నిశీథవేళ ని
ర్మలుని నితాంతముం జెడుగు రాహువు డాఁ గబళించెనక్కటా!

ఎప్పటినుండి పొంచుకొని యెంతయుఁ గ్రిందునుమీఁదునయ్యెనో
యిప్పటికిం గృతార్థత లభించెను పాడుగ్రహాన కెట్టెటో
తప్పక వచ్చుచున్న యల ధన్యుని నేమఱుపాటువేళ నో
ర్విప్పి గ్రసించె నొక్కమొగి విహ్వలతన్ జగమెల్లఁ గన్గొనన్.

దాని మొగమును గనిన పాతకము వోవ
స్నాన మొనరింపవలయు నిజ్జగతి వారు
కబళన మొనర్చి నంతనే గౌరవంబు
వచ్చునే రా జెటులును జైవాతృకుండు.

రాజుపయిం గలట్టి యనురాగముచే నటువంటి వాని నే
యోజ గ్రసించెనో యనుచు నొక్కట మూఁగియుఁగొంత సేపుని
న్నీ జగమెల్లఁ జూచు నది యేయొక గౌరవమొక్కొ యంతనే
పూజితుఁడైన రాజునకుఁ బోవునె నైజకళా విలాసముల్.

కొండొక సేపు బుగ్గనిడుకొందువు గొంతుక డిగ్గవట్టె త
న్మండల మింత కెంతగ ఘనంబుగ నీముఖగహ్వరం బొగిం

జంపక బైటికిన్ వెడలి చెల్వువహించునో యేరెఱుంగుదుర్
దంపగ యేమి ప్రస్తుతము తన్ముఖమించుక మాటువడ్డచోన్.

కువలయతోషణంబు నిజకోమల పాదసుధాపరిప్లుష్ట స
స్యౌఘ సముదాయుడై వెలయుగాగల రాజు నభిఖ్య ప్రస్తర
స్ఫురణ మొనర్చుచున్ ధరణి శాశ్వతమై విలసిల్లుగాని నీ
యసహతిమాత్ర పెంపుసెసునా? తమదార యశోమరీచికిన్.

స్వస్థానము విడయంగ జ్యోతిషమునన్ ఛాయాగ్రహంబై నభో
విష్టంభనము సేగ్రహంబు చెలిమిం గాలూను నో దానిదా
జాడ్యాస్పదంబా సుభాగ్యమో యొసగు స్వాతంత్ర్యంబు లేదెందునన్
నిర్బంధము స్వబుద్ధిమై నొసగు నెంతే రాజు సౌఖ్యోన్నతుల్.

ఛాయామాత్ర ప్రాగ్రంబు పట్టువిడి నిస్సారంబు తోరంబుగా
బోయెన్ రాజ్యదయించె సంతతుల దమఃపుంజంబు లాశాంతముల్
మాయన్ లేక నశించె జెల్లచెదరై మూర్ఖుల్ విచారింపగాన్
హాయిం జెందిరి సజ్జనోత్తములు తారత్యంత మజ్ఞాప్తిచే.

మూడు గడియల పట్టుకై మురిసి మురిసి
సకల లోకంబు గారించి చనిన యట్టి
పాడురాహువు దిట్టని వారు గలరె?
పటిమ జంద్రుని బొగడనివారు గలరె?

* * *

నా కోర్కె.

జలదము లాకసంబు నతిసాంద్రతc గప్పి వినీల కాంతులన్
గలిసి మెసంగువేళ నొకకాననసీప మహీధ్రసానుభూ

స్థలముల నాల మేపుచుఁ బిరాళిఁ బిల్లనగ్రోవి నూఁదుచున్
జలనముశేకయేఁ బ్రకృతిజాలముఁ బరవశింపఁగఁ గోరెదన్.

తారలుఁ జంద్రుఁడున్ దివిని వాయుచుఁ గ్రమ్ముచిన్ వెలుంగుచో
వాఃక్షితీరశాద్వల విభాసుర శిలతలంబులందు నే
నే రహిఁ గూరుచుండి తటినీశతరంగ మృదంగనాదముల్
గూరిచ భావగీతములుఁ గోయిలపాటలు పాడఁ గోరెదన్.

లలిత వసంత సంపద, నిలాతల మొల్ల లతాంతకాంతమై
లలి విలసిల్లువేళ సుఖలాలసవృత్తిని గోకిలంబనో,
చిలుకనో, భృంగమో యవుచుసృష్టివిచిత్రముఁగూర్చి గానముల్
సలుపుచు నేను బ్రేమమయ సౌధమునం జరియింపఁ గోరెదన్

***

కమ్మరీఁడు,

కటకట! కమ్మరీఁడ!! యిటు క్రమ్మఱఁ గొల్మినినూఁదియూఁదిబల్
చటులత నిప్పుగొల్పి కడు సాహసవృత్తిని గాఁచి యిన్ము; నీ
పటుతర బాహుపాండితి నవారణ మారణయంత్రసంచయం
బిటులు సృజింతె లేఁగఁగ నహీనభయంకర ఘోరయుద్ధముల్.

బొగ్గులు కొల్మిలోఁ బొగిలివిడి యూఁదుచో;
నెగయు పొగలు నింగి నేలఁ గవియఁ
బొగయూటి జిగిదేటి భగభగమంచుచో;
నగ్నిచ్ఛటల్ దెస లలమి కొనఁగ

నమ్మెట వ్రేటులు పమ్ముచోఁ జెదరెడు;
మిణుఁగుల్ కనులు మిఱుమిట్లు గొలుపఁ

చుచుఁ జఱచుచుఁ గసువడిఁ గమ్మిచో;
నకు రెకంబల వసువసుపడంకఁ

గొన్నఁ జెమ్మటల్ మేన నక్తందివంబు
నమ్మి కేఁకెలు తెరవరు లాయసమున
నేఁడుకేఁ జేయుచుంటివో యిట్టిపీకఁ
దసుసడకుండఁ జెప్పుమో కమ్మరీఁడ!

ప్రాంచద్వా ల్లి దేవతల్ పోలదిండి మూఁకలున్;
ఘోరంబుగాఁ బోరఁ గొన్నినాళ్ళు
తరువాత శ్రీరామ దశకంఠ సైన్యముల్
ఘోరంబుగాఁ బోరఁ గొన్నినాళ్ళు

పరపడి కౌరవ పాండవ వాహినుల్
ఘోరంబుగాఁ బోరఁ గొన్నినాళ్ళు
మొన్నమొన్న జర్మనుల్ ఘన లింగిలీషువార్
ఘోరంబుగాఁ బోరఁ గొన్నినాళ్ళు

ప్రాచ్య పాశ్చాత్య దేశముల్ పాడువాఱి;
దుర్భరాఘోర దుర్భిక్షుఁ దోఁగితోఁగి
యొక్కుమ్మడిన నల్లాడి యుంటకకట!
కావాకో నీవు కర్తవు కమ్మరీఁడ!

కొంగుసు సాహసింపకుము నేయఁగఁబూనిన నెన్నొ యెన్నొ ని
ర్భంగముఁలై సుభిక్ష నిమస్థాల లవిత్రము లాది సాధనా
లంగుల నుండె; వాన నగు సంగద యేరికి లేదు; గాన నీ
వింక సృజింపఁబూను మవి; పృథ్వియు శాంతిలు శస్త్రమార్జకా!

ఇంకఁగాలే దదే హిమశైలభూభాగ;
పతిత దేవాసుర ప్రతతిరక్త
మారఁగా లేదదే యారామరావణా
హవరుధిరాభిషిక్త వసుమతియుఁ

బోవఁగా లేదవే పౌలయానుగృధ్రము;
లాత్రముతోఁ గురుక్షేత్రభూమిఁ
దొలఁగఁగాలేదవే వలపోయు భారత;
సుందరీమణుల మునుంగు లకట!

యిట్టి భీభత్సరంగమ్ము లిన్నియున్నఁ
దలను బైకెత్తి చూడవు తలఁకఁబోవు
ప్రజల సంక్షోభమునకేమి భయముపడవు?
కటికిరాయెకో నీగుండె కమ్మరీఁడ!

మానుము మాను మింక ఘనమారణయంత్రములేల చేయఁగన్
మానుగఁ గర్షకోపకరణమ్ములఁ జేయుము నీతిబాహ్యమా
మానవలోకమంతకును మక్కువ గూర్పుము గానిపించు నీ
మానితనూత్నమార్గమిది మాయురే!యంచు నుతింత్రుధీవరుల్.

యుద్ధకళావిదగ్ధులగు యోధులు నవ్వీన నవ్వని మ్మనం
బద్ధముగాఁ దలంచి యిది పావనభారతదేశ మెంతయున్
వృద్ధి నిబద్ధిగాఁ గను సమృద్ధిగఁ బండుట క్షేత్రరాజముల్
బుద్ధమహర్షి సూత్రము లపూర్వ వికాసము నొందు దీనిచే.

ఓహారి సాహరిం బగర యుద్ధములం దెగటార్ప్ప. నాయుధాల్
సాహసవృత్తి నీవు మఱి సల్పక మానితి. వేని నాఁచితో

లూహాలె యెల్లడన్ బ్రిబలి యుద్ధతు లీ భరతావనిన్ గడున్
మోహముతోడఁ గొందరని మోహమునొందకు శస్త్రమార్గకా!

తాత్పర్యంబున శాంతి సుస్థిరముగా ధాత్రిన్ దగన్ నిల్పఁగా
హృత్పద్మంబునఁ గోరి నీవు మఱి యీ దృగ్ఘోర శస్త్రాదులన్
సత్పుణ్యాప్తివి యాచు మానితవచోన్ సంయోద్ధులున్ బ్రీతి నీ
పత్పం కేజము లాశ్రయించెదరు కోపాటోపశూన్యాత్ములై.

అఱునే క్రోధాగ్ని యతిశాంతి రసపూర;
జలదాళి వర్ష ధారలనుగాక
చెదరునే పరిపంథి జీమూత సంఘంబు;
లతిశాంతి వాయుసంహతినిగాక

కూలునే మాత్సర్య కుంభినీజమ్ములు;
తతశాంతి పరశుఘాతములఁగాక
సమయునే లుబ్ధాహి జాలంబు ఘనతర;
శాంతి గారుడమంత్రసమితిఁగాక

పోవునే యహంకారప్రభూతమద్ది;
శాంతిజేతాళభర్జనసరణిఁగాక
దూరమిది యోజనముచేసి తొలఁగవయ్య
స్వీయపాత్రిక్తన కార్శికవృత్తి నింక.

ఏనాఁడు కైతులందఱు
నీనాశొపు పరికరముల నిక్కపుబుద్ధిన్
బూనెదరో నాఁడె పృథ్వి య
నూనవికాసమ్మునొందు నూతనశక్తిన్.

ఎప్రుడుకొడవండ్లు తొల్కిక లినపకట్టు
లాదిగాఁగలపనిముట్లు లాదరమున
నీవుసేయుదొ యావేళ నీప్రపంచ
మధికశాంతిని బడసెడి నలర జనము.

ఫలభారమునఁజేసి తలవాంచి వినయంబు
చాటెడుశాలి సస్యమ్ముతోడ
గలకలలనవ్వుచు నిలువెల్లఁబువ్వులఁ
బరఁగెడు నలనువ్వుపైరుతోడఁ

బ్రీతిపర్వమునుండి యతిరుచ్యరసపూర
ములుగాఱు పుండ్రేక్షు కులముతోడఁ
గ్రొంగ్రొత్తఫలములు గుత్తుగుత్తులుగాఁగ
నలరారు ద్రాక్షాలతాళితోడ

సకలసస్యాఢ్యయై భూమి జరుగునాఁడు
నిన్నుఁ దలపోసి కేల్మోడ్చి నిఖిలజనము
కలఁతలనుమాట తలఁపక క్రాలుఁగానఁ
బరఁగఁజేయుము కర్షకోపకరణముల.

ఎప్పుడు యుద్ధేచ్ఛయుడుగునో యాజనమున
కపుడ తొల్లింటి ఋషికాల మరుగుదెంచు
దాన సర్వంసహాదేవి సంతసించి
స్వస్తివచనంబు వలుకుఁ బ్రశస్తమతిని.

అనువుగ ఓంశాంతిఃశాం
తినాఁ జనుపలుకు వినఁబడఁ దెల్లముగాఁగన్

జనములు పాఁడియుఁ బంటయు
ఘనముగ; మనెదరు త్వదీయఘనతఁ బొగడుచున్.

ఏమనుచుంటివోయి! యిఁక నీదృశకృత్యము లాచరింపఁగాఁ
బోము; యటంచునా! భళిరె పుణ్యచరిత్ర! నమోనమోస్తు తే
యేమరుపాటునేని మఱి యెక్కఁడ నొక్కఁడు యుద్ధ మిద్ధరన్
ఏమియు నాచరింపకయ యీశ్వరు సత్కృపగల్గి వెల్గుతన్.

సురచిరకంధివస్త్రపరిశోభిత దివ్య తనూవిలాసినీ!
నిరుపమదీప్యమానమణి నిర్ఝరపర్వతమండల స్తనీ!!
కరములు మోడ్చి మ్రొక్కుదుము కావుము. కావుము. విష్ణు భార్య! మా
చరణయుగాళితాఁకుడును సైఁచి యపారకృపా రసాత్మవై.

***

య ము నా ప్రా భ వ స్మృ తి.

అమలాత్ముండును యోధుఁడున్ బృథుజగ ద్వ్యాపారమర్మజ్ఞుఁడౌ
కమలానాథుఁడు బాల్యచేష్ట లెచటం గావించె సానందుఁడై
ప్రమదానం గని తత్ స్థలంబులు జల ప్రక్షాళితాఘౌఘు యో
యమునా! నీవగుసైకతస్థలు లటం చశ్రుల్ ధరన్ రాల్చెదన్.

పెరిఁగి పెద్దయై యేతీర పరిసరమున
నస్త్రశస్త్రాదివిద్యల నభ్యసించె
నందనందనుఁ డాతీర మంది తీవె
యంచుఁ గన మేను బులకించు నమ్మ, యమున!

భవ్యభవదీయనీలాంబుపటలితోడఁ
దనదుమేఛాయ లెంతయు మొనసియాడ

జాములక్రొలంది యేసేటి స్నానమాడు
బాలకృష్ణుండు తజ్జలమూల సేదె.

దేని పావనోదకములచే ననాథ
లైన పాండవుల ప్రతప్తమానసములు
శాంతిపొందింపఁబడియెనో వంత లుడుగ
నామహానది వీనె కదమ్మ యమున!

నిఖిలజగదంతరవ్యాప్తి నిరవాప్తుఁ
డైన శ్రీకృష్ణుఁ డుదరమ్ములోన నెమ్మి
నిడికొని యెటకుఁ గ్రుంకిడ నేఁగుదెంచు
నామహాపవిత్రాపగ వాను వీవ.

ఆనందాశ్రులు గన్నులన్ వెడల రోమాంచంబుతో నీశ్వర
ధ్యానాయాత్తహృదంతరాళ యగుచుం దా దేవకీదేవి లో
నే నీతీరమునందు గర్భగతుఁడౌ నిందీవరశ్యాముకున్
నానార్థంబుల వృద్ధి గోరునప్డైనం బుట్టనైతిన్ నదీ!

పాలికారసంక్షోభి తాకాశవాహినీ
నీకాశసత్ ధ్వజానీకములును
కాంతాజనస్వాంత కాంతలతాక్రాంత
ప్రమదావనానూన సముదయంబు

నైజకాంతిచ్ఛటా నైగనిగ్యవిజిత
చంద్రమండల మహాసౌధములును
పరిపంథిఘనకంధి వరమందరాచల
రంగద్వితతచతురంగబలము

కలిగి యున్నారు కోటలఁ గట్టి రేచటఁ
గోత్రములై వ్యయపెట్టి కోటానఁగోట్లు ధనము
పాండవులు దండకాటవి పటలి నఱికి
నామహానసకీరత్నము వమ్మ నీవె!

అట్టి నీ స్వరూపముఁ గాల మహిమ మార్చె
నాపదల కోర్చి నీ కడుపు పగిలిపోయె
నవ్వుముఖబింబ మంతయుఁ గమలిపోయె
దివ్యశోభాయుతశ్రీపదముల్ రాలిపోయె;

పద్మసన్నిభనేత్రముల్ వాఁడిపోయెఁ
బాటిఫాలస్థతిలకమ్ము జాఱిపోయె
నవసుకేసరకోమలదేహ మవసి పోయె
ఏమిచిత్రంబొ యమునరో! యెఱుఁగలేము.

నీదు తీరమ్మునందున నేఁడు చూడ
నట్టిపట్టణ మొక్కటియైన లేదు
అట్టి యావాస మొక్కటియైన లేదు
అట్టి వైభవ మిసుమంతయైన లేదు.

అట్టి సత్ప్రతాపటిమ మసలు లేదు
అట్టి మోహకదంబమ్ము కట్ట! లేదు
అట్టి త్రిజగదారాధ్యరాజ్యంబు లేదు
అట్టి శక్తిచాకచక్యంబ మయ్యో! లేదు.

అగ్రమహత్వంబు కలుగు నామొగలువారు
తోసకారులు ఘనులు పఠానువారు

[illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]

* * *

అలసవీక్షణము.

ముంగిట వేసి పెంచితిని ముద్దులు గుల్కెడు పూలమొక్క 'డే
కింగు' సుమించుచుండు నది కేవలమున్ మనుచేతి విందులం
చంగనలెల్ల మెచ్చుకొని యద్దుకొనం దమ కన్నులందు స
ర్వాంగములందునూర్పు పులకాంకురముల్ పొడసూపుచుండఁగన్

తొల్లిటి పూఁత కాయలయి దోరగ దోరగఁ బండియుండ సం
ఫుల్లమనస్సులం బికిలి పుల్గులు రెక్కల నార్చిబ్రాలి యా
ఫుల్లమహీజ శాఖల నపూర్వగతిం జరియించుచుండు సం
పల్లలితాంగి క్రొమ్మల కుపాయన మిచ్చిన మానికాలునాన్.

క్రొమ్మలువంచి పువ్వములు కోసెడు క్రొమ్మల చీరచెంగు లా
కొమ్మల రెమ్మలం దవిలికో నది గానక వెళ్ళుచుండఁగన్
గొమ్మల యూఁపునందెగి యనోకహమంతట ముక్కలంటె నాఁ
గ్రమ్మను సీతకోక చిలుకల్ పలురంగుల నింగి నింపుచున్.

పూవుల తావులంటి మధు పూరమునం దగ నోలలాడి సం
భావనచేయు చోండొరులఁ బక్షులందలి వింత వింత వ

స్థాణుల్రిత్రోడఁ జేౘకకుల యక్షులఁ దన్పుచు సంచరించు నీ
శ్రీకరపీఠకీరములు స్థావర జంగమముల్ ముదంపడన్.

పూర్వపుఁ గాలుమోపకయ పుప్పొడి నోటికిఁ దాఁకకుండఁగాఁ
బావన పక్వఫలాశ రసపాయులు చిల్కలు ఱెక్కలార్చుచుం
బ్రాపుచుఁ దన్మయత్వమునఁ దాండవమాడుచునుండ తొంగొకం
కీసల నాపలం గనుచు నొక్క మహీజము మెల్ల మెల్లఁగన్.

పొంగకుఁడీవు గొంగళులై పూర్వపు జన్మములందు నిప్పు డీ
రంగులఁ దాల్చినా మనుచు నంపిల నేటికిఁ? జిల్కలార! మీ
రంగులు బూదిగాను జల బుద్బుద సంపదనొందినందు కీ
భంగము తప్పదం చదిరి పాటున వాని గ్రసించె నక్కటా!

పూలను గాంచుచుం బికిలి పల్లులఁ గాంచుచుఁ జిల్క మొత్తముల్
పాలఁ గాంచుచుం బ్రకృతి లీలకు నబ్బురపాటు చెందుచున్
గాలముఁ బుచ్చుచుండ క్షణ కాలములోపల మొండితొండ యా
శీలకరాశవక్త్రమునఁ బెట్టుకొనెం బలువన్నె చిల్కలన్.

పొంచి పాఱికెడు తొండను గాంచికూడఁ
దెలియనైతి పీతాశోకచిలుకల నిటు
పొట్టఁ బెట్టుకొను నటంచు బుద్ధిజాడ్య
జనితమగు పిచ్చి పైపైని చరణ మిడుట.

ఎఱుఁగవే ధర్మపరుఁడవు నృపకుమార!
ప్రాణదానంబు కన్నను వ్రతము గలదె
నమ్ము రక్షింపుమన్న యాక్రందనంబు
విన్పుమని వచ్చి చెవిసోఁకెఁ గెప్పుమంటి.

ఆఁకటి కాఁగలేక దిన మంతయు నెంతయు నోఁగిరాని కై
యేఁకరి శ్రుస్ని వారణము నించుక గాంచెడు తొండనాఁగి య
ఙ్ఞాఁకలి పెట్టుటో చిలుక ప్రాణము నిల్పుటొ చేయలేని నా
యూఁకువ,చూచుచూపులనయొక్కట నక్కట!డించె నెందుకో!

* * *

ఉ ల్లి కో ళ్ళు.

ఉల్లికోళ్ళుండి బాబుగా రుల్లికోళ్ళు
మంచికోళ్ళుండి దొరగారు మంచికోళ్ళు
పుచ్చుకొనరండి? యేమండి! పుచ్చుకోరు!
ఇవిగొ చూడండి నచ్చిన ఇచ్చిపోదు.

అనుచున్ గోనఁగి పేదరాలొకతె మధ్యాహ్నతపోత్తప్తయై
చనుదెంచెన్ గనుదోయి లేమి కిరవై సర్వాంగముల్ చెమ్మటన్
మునుఁగన్ దీనత మాటలందొలుకఁగా మూర్ధంబు కంపింపఁగా
వెనుముల్ గడ్పునఁ గానిపింపఁ బెదవుల్ బీటెత్తి గొంతెండఁగా.

నకనకలాడు నాఁకటను నాలుక చుట్టలువాఱుచుండఁగాఁ
దుకతుకలాడు డెందమునఁ దూలుచు సోలుచు నుత్తలించుచున్
గొకిబికి జుట్టుపైఁ జినుఁగుఁ గోక చెఱంగున చుట్టబుట్టతో
వికచముగాని మోముపయి పెద్దమ నృత్యము సల్పుచుండఁగా.

ఎన్నినాళ్ళయ్యెనో యెఱుఁగఁగా రాకుండ
జడలుగట్టినతలఁ జమురురాచి
ఏనాఁడు కట్టెనో యెఱుఁగఁగా రాకుండఁ
గంపు గొట్టుచునున్న కట్టుగుడ్డ

ఏ ప్రొద్దు క్రుంకెనో యెఱుఁగఁగా రాకుండె
బురదతో మేనెల్ల బెరడుగట్టె
ఏ పూఁట కుడిచెనో యెఱుఁగఁగా రాకుండె
వెన్ను చంటుకపోయెఁ బ్రేవులన్ని

ఏ సిసిని ఆడమఱచి తా నించుకంత
తెప్పవాల్చెనో కటకటా చెప్పఁజాలఁ
గనులు గుంటలు పడిపోయెఁ. గళలు వీడి
వడవ నీ రేజమును వసివాళ్ళువాఱె.

'తూరుపు తెలవాఱెనదిగ
ఊరంతయుఁ గ్రుమ్మరిలితి ఒక్కరుకూడన్
వారుపుకా స్త్రిడ రమ్యో !
యీ రేనియు నింపుగొంతుకెండెడు సామీ!

ఈలాటి మాలజన్మము
ఏలా విధియించె బ్రహ్మ యెన్నాళ్ళిటులన్
నాలో నేనే కుములుచుఁ
గాలంబును గడపుదాన గాసిం బడుచున్'.

అనుచుఁ దట్టను వాకిలియందు దించి
చతికిలంబడి కన్నీరు జాలువాఱ
మాఱు పలుకకయుండె ఆ మాలపడఁతి
గండశిలగూడ క్షణములోఁ గరఁగిపోవ.

గోరువెచ్చని వార్పెర గుర్కి త్రావి
సొమ్మసిలి లేచికూర్చుండి నెమ్మదిగను

ఊహ్వలల్లార్చి తనకథ చెప్పఁదొడఁగె
ఎంతఁ బాఁటీనమూశలు పంతఁబాజ.

మాతంగకన్యకాం మనసాస్మరామియం
చద్వైతు లేకన్య నభినుతింత్రు
కాళికుండేకన్యఁ గన్న పుత్రికగాఁగ
నించువేమకను బ్రేమించినాఁడు

అల హరిశ్చంద్రుని యాస్థానమున యందు
నేకన్య మిగులఁ గీర్తింపఁ బడియె
కాకతీయ నరేంద్రు లేకన్యకామణిఁ
గళ్యాణ వేళల గారవింతు

రయ్య యాకన్య మముఁ గడుపారఁ గనియె
కొలము పెద్దది గొప్పది కొలుతురెల్ల
వారు మమ్ము, మేముఁ గొలుతుము వారి నెపుడు
వంగసముఁ గూర్చి యిఁకఁ జెప్పవలయు నేది?-

పండించు మాయయ్య వసుమతీదేవత
లోజమై భుజియించు రాజనాలు
కాపించు మాయయ్య క్ష్మాతలేశ్వరు లాను
ద్రాక్షా గుళుచ్ఛముల్ దాడిమములు

పంపించు మాయయ్య వైశ్యయక్షాధిపు
లనయమ్ము నమ్మెడు దినుసులెన్నొ
అర్పించు మాయయ్య యాగంగసైదోడు
లుప్పాంగు ధేను సద్యోఘృతంబు

సేద్యకాఁడగు మాయయ్య చేతిమీఁద
నెండ వెండలు జీవింతొ్రి యెఱుఁగరాదు
కాని కఱవయ్యె గ్రుక్కెఁడుగంజి మాకు
ఏమిచెప్పుదు నయ్యయో యేలినయ్య.

పెనుమంత్ర గ్రామమండీ!
తినఁబోయినఁ గూడులేక దిస మొక యూరన్
పనిపాటు లేక తిరిగెద
కనికరమే లేద యొక్క కామందునకున్.

కోఁతలు వచ్చెడు దాఁకా
రైతులు మము పనులుచేయ రమ్మనరండీ!
నాతో బిడ్డలు పొట్టలు
చేతులతోఁ బట్టికొంచుఁ జిడిముడి పడఁగా.

బుడమచేలను నువ్వుఁజేల బుడుతలేను
కలుపుతీసుక కాలంబు గడపవచ్చు
నంచు యోజించి 'పాలంగి' కరుగుదెంచి
మూఁడు వారాలు గడిచె నీ పొద్దునకును.

కటకట! యెట్టివర్జ్యమగు కాలమునం దిలు వీడి బిడ్డలన్
కటినిడుకొంచువచ్చితినో కాని మహాత్మక! నాఁటినుండియున్
చిటుకున వాన చిన్కొకటి చేలపయింబడలేద నేలయున్
పెటిలెను మందు వేసవిని వీసరపుచ్చెడు నట్టి యెండచే.

గాలిదిండులు మేయఁజాలిన వరిచేలు
ఒరగి వంకర లాచు సొరుగులయ్యె

చిలుకతండంబులు కులికి ముక్కులనొక్క-
కొజ్జుచే లేనకే మెజ్జువడియె

పిల్లకాయలువచ్చి యుల్లసిల్లుచు మెక్క-
దోనకాయలు కను మాసిపోయె
పండుగు బక్కలపాలి పుడుకుఁగల్లెమించు
గోఁగుకూరలుగూడ వేఁగిపోయె

పచ్చికబవయ్యొ నక్కటా పచ్చగడ్డి
కూడులేకుండ మాఁడు మా గోడు చూచి
పనులులేవని తలపోసి కనికరించి
ఒక్కరైె తిడెనండి యీ యుల్లికోళ్ళు.

పట్నములఁగాని యీకోళ్ళు పల్లెటూళ్ళ
నెవ్వరును గూడఁ గొనరంచు నెంచి యేను
తట్ట నెత్తిని బెట్టుక తఁగుకు వచ్చి
వాడ వాడలలోఁ దిరుగాడి యాడి.

కోళ్ళో బాబులు లేతకోళ్ళు ప్రభువుల్ కోకొండు బియ్యాన కీ
కోళ్ళీయంగలదాన రండు త్వరగాఁ గూరైను రండంచు నేఁ
గాళ్ళావేళ్ళుఁబడంగ నొక్కరయినన్ గాంక్షింపరే హో కటా!
మళ్ళీ రమ్మనిమైనఁ బల్కరుగదా మాభాగ్య మేమోకదా!

అంతకును మొండికెత్తి నే నాడకాడ
కేగి చూపుచు నీ కోళ్ళు నింటనింట
బియ్య మిడకున్న నూకలుపెట్టియేని
కొనుఁడు కొనుఁడని బతిమాలికొంటి బాబు!

ముదురుకోళ్ళని యొకతల్లి మూతివిఱిచె
ఎందుకోళ్ళని యొకతండ్రి యీసడించె
పాడుకోళ్ళని యొకయన్న చూడఁడయ్యె
వెధవకోళ్ళని యొకయక్క విసరికొట్టె.

మూఁడు నాళ్ళాయెఁ గడియాని బుడుత లెల్ల
అన్నమో రామ! యని వార లంగలార్చు
చున్నవా కల్ల పాలంగి యొద్దనున్న
గోళ్లపాకను దలదాచుకొంచుఁ దండ్రి!

నాకేమి గాని బాబూ!
ఆ కూనల బాధ యెట్టు లరయుదుఁ దండ్రీ!
ఆకో అల్లమొ తినఁగా
లేకున్నది, కూస్యమెద్ది లేమిడి కన్నన్ ?

చాకిరీ చేసైన సాఁకుదు నందునా
అస్పృశ్యతాదోష మడ్డుతగులు
నష్టదంష్ట్రైనను బ్రతికింతు నందునా
మఱివచ్చి మానోళ్ళ మట్టిగొట్టె

అప్పైను గొనిసైన నరయుదు నందునా
తాకట్టుపెట్టగా తాలిలేదు
ముష్టెత్తియైనను బోషింతు నందునా
దోసెఁడు గింజలు దొఱకఁబోవు

చేఁపలైనను లేకున్న జెల్లలైన
అమ్మి కాచెద నందునా యవియు లేవు

ఎట్లు బిడ్డలఁ బోషింతు నేమి సేతు
దారి గనరాదు తెఁపకు 'గోదారి' దిక్కు.

అంచు వాపోయి కన్నోయి నించి నీరు
ఒక్క మొగమిడి చూచు నా పేదరాలి
దిక్కుమాలిన మొఱపించు దిమ్మరించె
నొక్కమాఱుగ మేఘంపు దుక్కిపాల.

ప్రస్తుతి శాంతించె, శాంతించె భాగ్యహీన
కోర్కిన్నెలు దొడ్డ నెప్పుడే తెన్ను వేసె
గొజ్జయును, వరి, గోఁగులు గోలుకొనియె
అడవిమెల్లఁ దలలెత్తె నంతలోన.

***

శ్రీ విక్రమదేవవర్మ పట్టాభిషేకము.

శ్రీనారాయణుఁ డాదిమూర్తి త్రిజగత్క్షేమంకరుం డచ్యుతుం
డే నీరాజ్యము నొల్ల నొల్లనని యెంతేఁ బల్కినా క్రీడికిన్
బూనంబల్కి సుకర్మయోగము మనోమోదంబు సేకూర్చునా
శ్రీసవ్యామృత బోధచేఁ దనుపుతన్ శ్రీవిక్రమాక్షీశ్వరున్.

అటు శాస్త్రములందు సందెవేసిన చేతు
లై సట్టి పండితశ్రేణియొకట
కాళిదాసాదుల కావ్యరాజిని గాంచి
పెదవివిఱుచు కవిబృంద మొకట

త్యాగరాట్కృతుల్ బాగుగాలేవని
కరముచఱచు గాయకాళియొకట

రామరాడ్భూషణు పరిఖ్యాతిఁగాని తోఁచి
రాజను ఘన వందిరాజియొకట

అల యుగంధరుఁబోలు మంత్రులునునొకట
గలిగి మీసభ సతతంబు గ్రాలుఁగాత
భోజకృష్ణరాడానంద భూమిపతుల
దివ్యసభయట్లు విక్రమదేవవర్మ.

పండితులను బట్టి పల్లార్చుచుండెడు
దారిద్ర్యమా! యింకఁ దలఁగిచనుము
కవివరేణ్యులఁ బట్టి కారించుచుండెడు
లోటుపాటా! యింకఁ జాటుకేఁగు

గాయకేంద్రులఁ బట్టి కంగారుపెట్టెడు
సంక్షోభమా! యింక సాఁగిపొమ్ము
చిత్రకారుల బట్టి చీకాకుపఱచెడు
దౌర్భాగ్యమా! యింకఁ దప్పుకొనుము

జయపురీ సింహాపీఠికఁ జరణమూని
దేవదేవుండు విక్రమదేవవర్మ
రక్షణము సేయుచుండఁగ రాత్రిపవలు
నిలువనీడుండునే మీకుఁ దొలఁగిపొండు.

***

మేఘసందేశము.

వనదా! యక్షుఁడు వోలె నిన్నిపుడు నేఁబ్రార్థింప భార్యార్థమై
జననీ మూర్తికి రాఘవాంబికకు మత్సంసారవృత్తాంతమున్

గొనిపొమ్మా! పనిగొమ్మ వార్తనషుం గూలంకషోత్సాహివై
చనిరమ్మా! యిదెయేటికోళ్ళిడుదు నీశ్యామాంబుముజ్మూర్తికిన్.

గోదాసైకతవేదికా వితతులం గొబ్బిళ్ళు గోరాడి యా
మీఁదన్ నీరములాని తృప్తిఁగొనుచున్ మెల్లంగ మెల్లంగ నా
భద్రాద్రిన్ దరియంగఁబోయి యెలమిం బద్మాక్షుశ్రీరామునిన్
ఆదారిం జనువేళఁ గాంచవగు నీయానంబు సాగించిచన్.

భద్రాద్రిన్ రఘురాము మ్రొక్కిచని యూపై రామగిర్యాటవీ
సద్రూపారుణవల్లికా సుమరజప్సారంబు ఘ్రాణించి య
క్షుద్రప్రేమఁ జరించు భిల్లయుగళీశోభల్ గనన్ వచ్చు ని
ర్నిద్రప్రక్రియ నొక్కమాఱు జలదా! నీవేఁగు 'కోట్పాటికిన్'.

హేలాయానముచేయు నీ కచటనే యింద్రావతీ ప్రోదినీ
కూలప్రాపిత బస్తరాఖ్యనగరీ కల్యాంక హర్మ్యాగ్రభాక్
స్త్రీలోకంబు నివాళులిచ్చు నిరత శ్రీదంబులౌ దృష్టులన్
వాలాయంబుగ వెళ్ళిర మ్మికపై మదంబా దేవియుం గాంచెడిన్.

లేదా లోహపథోర్ధ్వగామి వయితే శ్రీసత్యనారాయణుం
బాదాబ్జంబుల కంజలించెదు మహాభాగ్యంబు చేకూఱు నా
పై దారింజన విక్రమప్రభుని 'హావామాహాలుం' గందు విం
దేదారేనియు నొప్పిదంబు జలదా! యేఁగంగదే యాడకున్.

ఆరాధింపఁగవచ్చు సింహాగిరిపై నప్పల్నృసింహేశ్వరున్
ఆరంగాంచఁగవచ్చు మెచ్చుగను విద్యాపట్టణౌన్నత్యమున్
దూరం బొంగఁగవచ్చు బొబ్బిలిపులుల్ దోర్దర్ప విక్రాంతికిన్
జేరంబోయి పయోధరా! చెపుమ! నాక్షేమంబు మాయమ్మకున్.

సాలూరెద్ధిగ నంతనే జయపురీక్ష్మాధ్రాటవీ నిర్ఝరాల్
ప్రాలేయాచలగాంగ నిర్ఝరముల న్భావంబునం దోఁచు నా
లీలల్ గాంచుచు విశ్రమించుచును గాళీదాసు కాశ్మీరముం
బోలం జూపిన తొంటిచందము నెదం బొందించుకో పొమ్మిఁకన్

'నానాసూన వితానవాసనల' కానందించు చక్కానలో
ద్యానంబుం బొనరించువేళఁ జలదా! శ్యామాకుచద్వంద్వ మ
చేనాఁ డెంచకు కుంభికుంభయుగమున్ వీక్షించి యీభావముల్
పోని మ్మేటికిఁ బెద్దవాఁడవుగదా! పోవోయి ప్రార్థించెదన్.

చనుచోఁ గానన మల్లికాసుమరసా స్వాదక్రియంజేసి నీ
కనుమూఁతల్ పడవచ్చు భద్రముసుమా కంధారి! యెందేఁగినన్
నిను నన్నున్ మఱి మాతృమూర్తి జనకున్ నీరేజపత్రాక్షుఁడే
కను తెప్పన్ బలెఁ గాచు వెళ్ళి కనుమా! కష్టంబు లే దేరికిన్.

జలదా! యీవిటులేఁగుచోఁ దొలుత 'ఆస్నా' భూములీక్షింతు వా
వల 'కోట్పాడు'ను గందువందుఁ బరిఖాప్రాంతంబునం దూరిలో
పల ద్రాక్షాకృతకాయమాన విలసత్పర్ణాలయోపాంత భాక్
తులసీలక్ష్మిఁ బ్రదక్షిణించు జననిన్ దోషంబునం గాంచుమా

రాకాచంద్ర నిభాననంబునపయిన్ రాగిల్ల సిందూరపున్
రేకల్ పాండుశిరోజయై నిరత సంప్రీతిం "గుటుంబోన్నతిన్
లోకత్రాణయొసర్పుమా" యనుచు నేప్రొద్దున్ నతుల్ సేయు నా
లోకైకప్రణయప్రదాయినికి నామ్రొక్కుల్ దొలిం దెల్పుమా!

గౌరీమూర్తికి మాతృమూర్తికి నమస్కారంబు గావించి పై
నీరాకల్ తెలియంగఁ జేయుము పృషన్నీరంబులం జిల్కుచున్

జేరంజేరి నినుచ్ మదంబ యడుగున్ "క్షేమంబె మావారికిన్
రారా నాయన!' యంచు న త్తఱి నిటుల్ వాకొమ్ముజేమూతుఁడా.

జననీ! కోటరు మీావు చేసిన సుఖస్థానంబు నా నాఁటు వీ
డిందాడిన్ హృదిరించుకేని కదు తే లేకుండ నెట్టెట్టులో
'తెణుకుం' గ్రామమునందునుండి దినముల్ దాఁటించు జ్యేష్ఠుండు నీ
తనయుం డిత్తఱినుండె 'నుండి'పురి సంతాపింప కర్దానికిన్.

అన్నప్రాశన మాచరించి సుత కాయాబంధులం గూడి తా
నున్నాఁడ 'నుండి' పురంబులో నొకఁడె యుద్యోగంబునద్యోగమై
యెన్నెంతుందునో యంచు నెంచుచును దల్లీ! వేఱచింతింప కా
పన్నత్రాణపరాయణుండు హరి కాపాడుంగదే యెల్లరన్.

కృష్ణున్ నమ్మినవారవాట జననీ! యెందేఁగినంగాని త
ద్విష్ణుండో... ద్విపదీమయాంతతతి మజ్జేభీతిన్ హృదిం దాల్పకే
...తుల్ ... త్రులగుటన్ నీకేమి లోటుండ దే
శృణ్ణాతంతులఁ జిక్క 'కమ్మరో! సుఖంబేకాదె' మీరెల్లరున్.

తలకో దారిగనున్న నీ సుతులు త్వద్ధర్మంబునం జేసి యే
యలుకం బెంచరు 'కష్టచల్లనగునమ్మా! నీకు లోటేమి? యీ
పొలముల్ పంటను లోటుపాటులు నిఁకంబోవున్ మతే బెంగయుం
గలుగంబోదు సుఖింతురెల్లరని' నాకై పల్కు మేఘా! యటన్.

దసరారోజులు చేరవచ్చెడు నటన్ దర్బారు తా జేపురిన్
వసుధానాథుఁడు విక్రమప్రభుఁడు నీవత్సార్ధ మాహ్వానమున్
నసిమీఱంగను వ్రాసిపుచ్చుఁ బరిషత్సభ్యాలితో పాటుగాఁ
బొసగంగాం చెడుఁగాక యత్తఱి భవత్పుత్రుండు నిన్నంబరో

అని వాక్రుచ్చి మదంబ కంజలిపుట న్యాసంబు గావించి నేఁ
జనివిందున్ సెలవిమ్ము తల్లి!యను మీబంధుత్వమున్ మెచ్చి మా
జననీరత్నముసల్పు నాతిథసుపూజల్ గొమ్ము జీమూతుఁడా!
యనుకూలుండగు నాధికారియును నీవట్లేఁగి యే తెంచులో.

అనుమానింపకు పోయిరమ్ము సఖుఁడా! ప్రార్థింతు దీనుండనై
పనులుండున్ మఱియెన్నొ నీకునయినన్ బంధుత్వముంజూడుమా
చని నీ వచ్చెడునంత 'కుండి'కి నడల్ సాగింపకే యాఁగుమీ
'తఱుకుం'గ్రామమునందు నచ్చటనె నిన్ దర్శింతు సౌధోపరిన్.

***

శ్రీ విక్రమదేవవర్మగారికి విజ్ఞప్తి.

దిఙ్నాగప్రచయోత్తమాంగ లిఖితోద్దీప్తాచ్ఛ సచ్ఛాసనా!
దిఙ్నాగప్రతిమానసార కవితాధిక్కారి తార్క్యార్చకా!
దిఙ్నారీమణిగండమండన యశోదీప్తాభిధేయాంచితా!
ఋఙ్నానార్థ రహస్యవేది! వినుమీ యీనాడు సంప్రార్థనన్.

శ్రీశ! భవదీయ పట్టాభిషేక సమయ
మందె వచియించుకొనియుంటి నస్మదీయ
సూక్ష్మసంసార చారిత్ర సూత్ర ఫక్కిఁ
జత్తగింపుమ! దాని పూర్వోత్తరంబు.

తాతలుభూమి విప్రుల కుదారత దానము చేసినట్టి వి
ఖ్యాత చరిత్రులయ్య! కనినయ్యయు నట్టిఁడ నైననేమి మా
వ్రాఁతలు దుర్విపాక ఫల భాక్కులు గావుట మాన్యమంతయున్
మా తల యెత్తునాఁటికె ఋణంబులపాలయిపోయె విక్రమా!

దిగ్రాజాంశసముద్భవా! జయప్రకీ దివ్యాంగనా వల్లభా!
స్వగ్రామంబగు కారవల్లిని సమస్తైశ్వర్యముల్ వోవఁగా
నుగ్రారణ్య పథంబులంబడి యెదో యూళ్ళ, మానంబులన్
బ్రాగ్రీయంబగు రీతినేఁ గడుపఁగా నాలోచనల్ సేయుచో.

నాపాలి పారిజాతము
మీ పర్గిగడ రామకృష్ణ మిత్రుం డగుటన్
జేపట్టి నన్ను రమ్మని
వేపాలమిడి యాదరించె వేవిధములుగాన్.

అది 'పడయా' పొలంబవుట సర్థము దర్దయు వెచ్చపెట్టి నే
పాదనుకుఁ దెచ్చినాఁడను వ్యయంబని యెంచక, దానఁ జేసి యే
బదులొక రెండు వేలుగొని పద్దును వ్రాయఁగనయ్యె, నద్ది యే
ప్రదరము గాంచకున్నది పురాకృతపాప ఫలంబు భాతిగన్.

నాలుగేండ్లాయెఁ బొలమున నాఁగలాని
నిరుడు ఫలియించె నీయేఁటఁదటిగెఁ బంట
గర్భభరమున సస్యంబు గ్రాలు వేళఁ
దివిరి ముంచుట నింద్రావతీమతల్లి.

పండియు నిరుడు ధరలేక బాధ పడితి
నెండియీయేఁటఁ బడుచుంటి నేమిసేతుఁ
జెట్టనయ్యకు సిరులెట్టుపుట్టునయ్య!
దీనమందార! విక్రమదేవవర్మ!

తల్లిపాదములుచ్చి ధరణి నడ్డిడలేక
దృష్టిమాంద్యము చెంది తిరుగుచుండె

తండ్రి పంటలు లేమిఁ దళమును గృశియించి
శల్యావశిష్టుఁడై సంచరించు

తమ్ముఁడు కృషికుఁడై తఱచు తిర్గుటఁ జేసి
శీతజ్వరార్తుఁడై చిక్కియుండె
పచ్చిబాలెంతయై శ్వాస పాపమాంబిక
ప్రకటికూరలకునై మొగము వాచె

భ్రాతృజుఁడును బ్రిజావతియు బడలినారు
కోటపాడునుండి యీయేటియందుఁ
గృపదలంపఁగదయ్య! రౌహాన్నృపవరేణ్య!
కావఁగదవయ్య విక్రమ దేవవర్మ!

నివ్వావింపంగ నేటికి నేను దేవ!
మామకీనంబు సంసారమర్మ మిపుడు
ఉన్నదున్నట్లు చెప్పెద నొక్కమాట
నాదరాక్రాంత చిత్తుఁడై యాలకింపు.

"కావనేగద జయపురీ కనకపీఠిఁ
గాలు నిడినాఁడ నీపడు కష్టమెల్లఁ
దెలిపినాఁడవు, కరఁగితి వలయునెద్ది?
తెలుపుమందువో" వినుమ పృథ్వీబిడౌజ!

కనకాభిషేకంబు కావింపు మనఁబోను
వేమాఱు లిమ్మని వేఁడఁబోను
పల్లకీ నెక్కింపఁ బ్రతిమాలికొనఁ బోను
మోటారుపైఁ ద్రిప్పఁ ద్రొక్కఁబోను

బ్రహ్మరథంబును బట్టింపుమనఁబోను
శాల్వాలకై చేయి చాఁపఁబోను
గండపెండేరమ్ము గావలెనఁబోను
జిలుఁగువస్త్రాలకై కలఁగఁబోను

ఎంతచెడినను రాచవారింటివాఁడ
నగుటచే దేహి యనలేక యడుగుచుంటి
వేయిరూప్యములప్పిడి వాయిదాలు
వర్ష పంచకమిడుమని ప్రభువరేణ్యా !

వత్సరమునకు రెండేసి వందలుగను
వడ్డితోపాటు తీర్చెద వాయిదాలు
దాఁటకుండఁగ మాటనుదప్పకుండ
సదయ! మాన్యంబు మీకు నే కుదువపెట్టి.

"జన్మపురమును విడనాడి జయపురాట
వీస్థలంబును బట్టిన వెట్టివాఁడు
ఎటులఁ దీర్చెడు ఋణమని యెంతురేమొ
విశదముగఁ దెల్పుదును విను విక్రమేశ !

నెల కఱువదిరూప్యమ్ములు
గలదయ వేతనము నాకుఁ గవితాభోజా!
పొలమును బండు నొకించుక
కలరెంటను మీదు నప్పు కాదనకిత్తున్.

అప్పు నిడుటకు పీలు కాదందురేమొ
అయిన వేఱొక్క ప్రార్థనం బాదరింపు

పండితానేక సామంత వసుమతీశ!
క్షేత్ర సత్కార్మ! విక్రమ దేవవర్మ!

శ్రీభూప! మీకీయవలసిన పన్ను గాంచ
మూఁడువందలయుండె నీయేఁడు నాకు
మేలుఁగోరుచు నద్ది రిమిషనిచ్చి
కావఁ గదవయ్య! యర్థార్థి కల్పశాఖి.

ఈ రిమిషనుచే నేను నించుకంత
తెప్పిరిల్లెద నూపిరి త్రిప్పికొందు
నంచు నర్థించుచున్నాఁడ నాదరింపు
హస్తయుగ్మకమును జేర్చి యలికమునను.

అంతకునుగూడ వీలులేదందురేని
తుదకు వేఱొక్క వేఁడికో లిదియునేని
తీర్చి దుస్సంఘ భవకంధి తీరమునకు
జేర్పఁగదవన్న! మోదంబు కూర్పవన్న!

ఇంతవఱకును నేను మీకీయవలయు
పన్ను చతురంశములుచేసి భావివత్స
రాల నుండియుఁ దీర్పఁగా వ్రాలుచేసి
హుకుము దయచేయఁ గదవయ్య! యుర్వినాథ!

పట్టి పల్లార్చుచున్నారు పన్నుఁగట్టఁ
గోటపా టమీనలు మముఁ బూఁటఁబూఁట
వెంటనే యూడ్డరిడకున్న నింటనున్న
పదుగురముగూడ బాధలు పడఁగవలయు.

పురమును బంధులన్ విడిచి పోయినఁ బోతిమి యెట్టకేని మీ
మఱుగును జేరి నిల్చితి మమందముదాన సమాత్మకంబుగన్
దొఱకెను పెన్నిధానమిఁక దుఃఖములేదు, తొలంగె లేమి, నా
స్థిరమతిఁ దల్చు మాతలఁప్రచెందుత సత్ఫలమింక విక్రమా!

తాప మొందుచు మిగుల నిదాఘవేళ
స్వాస్థ్య మొందని మాకుటుంబంబు నిరుడు
కాశ్యపీనాథ! యుష్మదాగమనవార్త
తనిపెఁ బ్రావృషేణ్యపయోదకణమువోలె.

తెలుఁగునెఱిఁగిన నెఱదాత యరుగుదెంచి
జయపురీ సింహాపీఠిక చరణమూనె
కష్టసుఖములు తెలుపుకోఁగలము మీఁదఁ
బండు భాగ్యమని స్వకుటుంబంబు తలఁచె.

వందినై తమ్ము పొగడఁగా వ్రాయలేదు
ఒక్కమాత్రంపుఁ గష్టము నూహచేయ
సగముచచ్చియే హ్రీ వీడి స్వామి! మీకు
సరవిఁ దెలిపితి నేఁటి సంసార చరిత.

క్షత్రియుండఁట యభినవ జనకుఁడట్టె
తనదు పాలనమునన్న తనదు జాతి
దా నొక కుటుంబమును సాకి యాదరించి
ఆర్తరక్షణబిరుదంబు నొందకున్నె?

కులముచేతను సత్కళా కలన చేత
బాంధవుండను గాఁబట్టి భావమిచ్చి

చేరఁగాఁ జీరి నామొఱ చిత్తగించి
దీనతనుమాన్పు విక్రమదేవవర్మ!

నాదీనత్వము మాన్పి సంతత మహానందంబునుం జెందుచున్
నీదాకీర్తినిఁ గూర్చి పేర్చి యొకచో నేనుండి విద్వాంసు లో
హో దైవా ఇతఁడు కావ్యరాజ మనఁగా నుత్సాహినై వ్రాయుదున్
గాథల్ పెక్కులుచొన్పి నిన్గురిచి అలంకారాంచితగ్రంథమున్.

సార్థకనామధారి రససార రుచిప్రలోభ నా
యర్థము వ్యర్థభావమును నందకయుండఁగఁ బ్రోతువంచు నే
నర్థివిధంబునన్ దెలుప నర్హమె యాచితిమీరెఱుంగ రే
వ్యర్థపు టర్థవాద మిది యంతయు నంచు దలంప కేలుమా.

ఆంధ్రశ్రీ కుచకుంభియుగ్మక నటద్ధారావళీతారలై
రంధ్రాన్వేషి శిరస్థ నిన్ధుడుపఁగన్ ద్వద్విజద్యశోరత్నముల్
ఆంధ్ర క్షత్రియలోక ముబ్బఁగఁ ద్వదీయౌదార్యసంపత్తి నీ
రంధ్రప్రక్రియఁ బ్రస్తుతించి సతమున్ బ్రఖ్యాతిఁ గావించెదన్.

స్వాయముగావచ్చి పత్రింబు జదువకుంట
వ్యాయమునకు జాలు నాయంబు నందకుంట
రయముమై నన్నుఁ బిలిపించి ప్రీతిఁ గన్నుమ!
నయము మీఱంగ విక్రమానంతదీప్త!

***

పుణ్యఫలము.

ఎతఁడు కళాప్రపూర్ణుఁడయి యీ సకలాంధ్ర కవీంద్ర పాళిచే
నుతులను గాంచునో యతఁడు నూతనభోజుఁడు స్వీయమహా సభా

స్థిత కవికోటియందొకనిఁ జేసి ననున్ గడు గారవించుటల్
సతతము నేను మత్కృత పురాభవ పుణ్యము గాఁగ నెంచెదన్.

***

సె ల వు.

జయజయధ్వనులతో నయ మొప్పననయమ్ము
వంది బృందము బరాబరు లొనర్ప
నగ్రభాగమునం దుదగ్రవాద్యోదుష్య
పండితాఖండలుల్ దండిమెఱయ

బలు తేనియలతోడఁ దులతూఁగు నుడులతో
నలరు సత్కవులు నీకెలన వెలయ
నతిమహితాత్ములై యడరు బాంధవమిత్ర
బృంద మెల్లెడల దీపించుచుండ

నోలగంబున్న మిమ్ముల నొనరఁ గనుల
పండువుగఁ జూడఁగల్గిన భాగ్య మబ్బెఁ
దృప్తిచెందితి విక్రమదేవవర్మ!
కాన సెలవిమ్ము తణుకున కేను చనుదు.

పెద్దపిల్ల భీమేశ్వరి వెక్కివెక్కి
యేడ్చె నేవచ్చు వేళ మహీతలేంద్ర!
చిన్న దిందిర గడుసరి పిన్న దగుట
వెళ్ళిరమ్మని బండిలో పెట్టెఁ బెట్టె.

కొడుకుఁగుఱ్ఱఁడు చిన్నారి యడుగులిడుచు
రామకృష్ణుఁ డడ్డంబుగా రాఁగ, తల్లి

రార! నాతండ్రి యని చేరఁజీరె నపుడు
వారిఁగనవలె సెలవిమ్ము వసుమతీశ!

ప్రతివత్సరంబు నిటులే
స్తుతమతి వగు నీదు సభను చూచెదు భాగ్యం
బతులితముగ నొదవించుము
క్షితిపా! నే నాత్మ తృప్తి చెందుచు నుందున్.

*
* *

అ శ్రీ త ర్ప ణ ము.

ఏ విశ్వదాతతా నేఁ కోఁట ఆంధ్రంబు
వర్ధిల్ల లక్షరూప్యమ్ము లొసఁగె
ఏ మహారాజేంద్రుఁ డీ రేడు వేల్ చద
రపుమైళ్ళ జయపుర రాజ్యమేలె

ఏ సార్వభౌముఁ డహీనసాల గ్రామ
సింహాసనం బధిష్ఠించి మించె
ఏ కళాపూర్ణుండు హృదయంగమంబుగా
కల్పించె నెన్నేని కావ్యములను

ఆ వినయమూర్తి విక్రమదేవవర్మ
శాశ్వతము కానిదని స్వరాజ్యంబువీడి
శాశ్వతమ్మగు స్వారాజ్యసౌఖ్య మొంద
ఉర్వి విలపింపఁ దాను దివ్యోర్వి కరిగె.

గోదావరీతీర కేదారభూముల నూ
రేగఁ జేసితి నూరనూర

కన్యాకుమారి కాగ్రంబునందునఁ గూడ
అందఁ జేసితి పూలహారములను

కథలు పాటలు మహాకావ్యంబులును
వ్రాసి వ్యాపింపఁ జేసితిసి ప్రతిష్ఠ
పదు తెలుంగఁగరాని పరమరహస్యంబు
తెలుఁగఁ జేసితి రాజ్యవృద్ధిఁ గోరి

నాకు నీకును నీకును నాకు నెందు
భేద భావంబు లేక యీ వేళ వఱకు
ఉంటి మింకిట నన్ను నీవొంటిఁ జేసి
దివ్య సభనుంచె విక్రమ దేవవర్మ !

కాననంబుల కేఁగి కానరాకుండఁగా గడ్డి
మేయుదు వేల కామగోవ !
మొగము చెల్లక యేల పగలు రాత్రియుఁగూడ
భుగభుగలాడెదు పుడుకుఁగల్ల!

పూఁతకాలము నందె పుల్ల విఱిగెద వేల
కావక పండక కల్పకంబ !
ఒళ్ళంత కళ్ళుగా నీళ్ళుగాఱెద వేల
ఆఁకలిదప్పి లే కమరనాథ !

దివ్యుఁడు స్వయంప్రకాశుఁడై తేజరిల్లు
దేవతామూర్తి విక్రమ దేవవర్మ !
పరి కీర్తుల హరియింపఁ గోరి రాఁడు
ఆఁగుఁడాఁగుఁడు మీయార్తులణఁచి కొనుఁడు.

నిను రాజ్యకీర్తిపై ననిచిన శ్రీ రామ
కృష్ణచోడకు దుఃఖ మెంత గనునో
నిను కావ్యమూర్తిగా నిలిపిన పండిత
రాజెంత మదిలోన గ్లాని గనునో

నిను నాన్న! యని పిల్చుకొను రామకృష్ణదేవ్
రాజెంత వంతతో క్రుశిమ గనునో
నిను వేడుకడఁగాఁగఁగని మను ఆంధ్రోత్క-
ళోత్కాలయములెంత వికృతి గనునో

ఆలి పెద్దల కెంతగా ఆర్తియగునో
జయపురీప్రజ కెంత విచార మగునో
తెలియకుండెను విక్రమదేవ! నీకు
అయిన మాజోలి నీకేల అమృతమూర్తి!

* * *

విన్నపము.

1922 సం॥రం నాటి పండితుల స్థితి (ఆశువు).

ఎండఁజిఁగాంచలేదో యిఁక నెందఱిఁగాంచునో నిన్నుఁగాంచి తాఁ
పండులు త్రొక్కుచుండెఁ గదుఁ జిన్నది మాకవితాకుమారి నీ
యండ వె మతంబు నిల్పెనఁట; యమ్మరో! వద్దు ప్రభూత్తముల్ సుమీ
యందని ప్రమాసి పండ్ల కడియాసలు వీడుమటన్న నన్ను నీ

కందుల కూరకొమ్మ యట కేఁగి వరించియ తీరుదాన నా
యందము చందముం గనిన నట్టి కరంగఁడె భూసురోత్తముల్
ఎందఱు రాచకన్నియల నెత్తిన ప్రేముడిఁ బెండ్లియాడ లే
దందఱికంటె నీవఁడె 'యొయూఁ'యయంచును ధిక్కరించి నీ

పొందును గోరి యన్నిటికిఁ బొందుగ నన్ని జవాబు లిచ్చుఁ గా
నందగ దీనిచేతి నిదె నమ్మిక నందుము రామరాయఁడా!
వందలు వేలు వస్తువులు పట్టుక రమ్మని కోరఁబోదు మా
సుందరి 'త్ష్ఞతే' తనకుఁ జూపినఁ జాలని సంతసించు నీ

పొందునుగూర్చి నే నిఁకను బొందుగనుండెద భూసురోత్తమా!
ఇచ్చినదేమొ పుచ్చుకొని యింతియచాలని సంతసించి పై
వచ్చుఁగదా పరీక్షకిటఁ బాఠములొప్పను గాంచనంచు మే
మిచ్చదలంచుచుంటి మది యిప్పటికబ్బె ననుగ్రహించి మా

కిచ్చుట న్యాయమో యిదక యీగతి నూరక హెచ్చుజీతముల్
పచ్చిగఁ గచ్చిగా నెప్పుడు పాఠములన్ బడిలోనఁ జెప్పఁడీ!
బిచ్చము వేయకున్న సతిఁ బేర్మిఁ దలిర్పఁగ బిక్షుకుండు తా
మచ్చికమీఱ దీవనలు మానక యిచ్చునె? యిచ్చెఁబోయదా

మచ్చెపుఁగంటికిన్ హితము మందునకైనను గల్గ నేర్చునే
సచ్చరితుల్ గదా! యెఱుఁగఁజాలరె? దంచినయమ్మకున్ భువిన్
బొక్కినసొమ్మె దక్కనను పూర్వులమాట దలంచి మీఁకన్
చక్కఁగ 'ట్యూషనుల్' చెప్పుచుఁ జాలినయంతధనంబుగొంచు మీ

యిక్కకుఁబోవుచున్ మఱియు నిక్కడకుం జనుదెంచుచున్ బలే
కిక్కురు మిక్కురన్క యిఁకఁ గేళిగ కాలము పుచ్చ 'ఎడ్వ్యాయిస్'
తక్కకెయిచ్చెదో చెప్పుము! తావక వాఙ్నిపుణత్వ మొప్పఁగా
ఎక్కువ తక్కువెంచకిట్లు లేమిటొ నేటికి వచ్చినట్లుగా

వెక్కసపాటుతో నుడివి వేగిరమందితి మంచు నీదు లో
నక్కటికంబు వీడఁగదె యాదర మొప్పఁగ రామరాయఁడా!

యిక్కాతేమందుఁ జెప్ప నివి యెల్లను గూడను మామకప్పుడా
కక్కరకీన్ వచించినవిగాని నిజమ్ముగ రోషపూర్ణమా

వాక్కులుగావుసుమ్ము మముఁ బ్రాలను ముంచిన నీటముంచినన్
అక్కమలాక్షి సాక్షిగను యాచక చాతక వారిదంచ! నీ
చొక్కపు ప్రేక్షణించియని జూజఁగవీడితేమయ్య యింక నీ
చిత్తము మామభాగ్యవశము చెప్పగఁ నేఁటికిఁబుట్టుపూర్వముల్

మెత్తనివారమయ్య మము మేలగు 'శాల్వలు' పట్టుపుట్టముల్
చిత్తమెలర్ప నిచ్చి పనిచేయుట కేనియు 'డీ. పి. డబ్లు.' వోల్
సత్తువశాఖవారలను సారసనేత్రుఁడ! కాకపోవుటన్
పొత్తుల నిచ్చు వారలిటఁ జూపుచునుందురు తొంటచేతులన్

ఒత్తెము చాలనంటఁ దనభార్యను బుట్టిన యింట నుంచఁగా
అత్తయు మామయుం గరము నాఁడిచేయుచు దిక్కుమాలి సం
బంధము దాపురించెనని పల్కుచునుందురు రంతెకాదు పో
కొందఱు యిగ్గపొగ్గలట కొంకును జంకును లేక 'అమ్మకలల్'

పెందల 'కాడ' లేచి తమపేరిమికత్తెలఁ గాంచి "వింటివే
సుందరి! వారియల్లుఁడట స్కూలున మాష్టరటే మతేమిటే"
బొందెయు నల్లపూస యిడిపోయెను మూఁడునుగాదు నాలుగో
వందల యుత్తరాలిడిన వచ్చి కళావతి చూచిపోఁడె యే

మందలనమ్మ యని యాదరమొప్పఁగఁ జెప్పుకొందుర్రి మా
యందముచందమున్ బళిర! యిద్దిర! యిద్దియ రామరాయఁడా!
అత్తలు కొట్టినందులకు నాత్మ వలుందరఁబోము తోడిదా
నెత్తగు దెప్పుకోర్వఁగలమే యిదె పోఁడి మాదు బత్కనీ!

సంగరశక్తిలేదు; వ్యవసాయముచేయఁగ భూమి సున్న;సంతలో
సంగడి పెట్టి యమ్ముటది యంతకుమున్నె హుళక్కి; షాస్త్రకాల్
రంగున వ్రాతమటన్న సరాసరి కాగితప్పుం వ్యయంబుకే
టింగులు చాలవయ్య;యొకచో యిఁకనుండి గదయ్య మనక్

బొంగు భుజాన వేసికొని పోవుటయే యది; పోతిపో
మంగళసూత్రధారణము మానుగఁజేసిన యర్ధనారి నే
గంగను గల్పనయ్య యదిగాదు సతీసహితం బటందువో
ముంగలఁ జెప్ప మర్చితిని మూఁగురువృద్ధులు గల్గియుంట ఈ
బెంగలు తీర్ప నీపయిని పెట్టితినయ్య సమస్తభారముల్.

* * *

ప ం డి త రా జ పూ జ.

తరుణశశాంకమండల నిధానమనం దగు నిండుమోముతో
అరవిరిమల్లెపూల నపహాసము చేసెడు సుస్మితంబుతో
వరిమడి నారుపోసినటు వచ్చుచునుండిన మీసకట్టుతో
సరిగ గులాబిరంగులపసందులఁ జిందెడు కోరపాగతో

విరిసినబంతిపూవు లటు వెల్గుచునుండిన సిల్కుకోటుతో
సురుచిరశుభ్రదీధితుల చుంగులువాలెడు పంచెకట్టుతో
ఇరువదియేండ్ల ప్రాయమున నీ గుడివాడకుఁ దెల్గుటొజ్జగా
అరుసముతోడ వచ్చి మురియంగనుజేసెను శిష్యజాలమున్.

కఱపెను సత్కవిత్వమును గావ్యములల్లుట శిష్యకోటికిన్
గఱపిన వారిలోఁ బ్రతిభ గాంచిరి వేంకటరత్నమున్, సుధీ
వరు లగునట్టి సూరి భగవంతము నారల వేంకటేశ్వరుల్
వరమతులార! వాని కథ పల్కెదఁ గొండొక యాలకింపుఁడీ!

అనుసుమిల్లి గోపాలకృష్ణయ్య చెలిమి
మోలిదుర్గాంబ దన శిష్యురాలిఁ జేసె
రామకృష్ణుని కా తల్లి రమణియయ్యె
భావితద్భాగ్యమున కదే బాటయయ్యె.

ఉన్నది నాలుగేండ్లయిన నుత్సుకతన్ గుడివాడలోనఁ దా
నన్ని విధంబులన్ తనకు నందు నివాసముకంటె నాత్మకున్
ఎన్నఁగఁదగ్గ సంతసము నిచ్చుట హెచ్చుగఁగాంచి పిమ్మటన్
మన్నన కెక్కఁగాఁదగిన మార్గములెన్నియొ త్రొక్కెఁ జక్కఁగన్.

కవిరాజ బిరుదమును గొని
అవనీపతి జయపురీశు నాస్థానకవిం
ద్రవరు డయి నూత్రకరముల
యవనిని మాన్యముగఁగొనిన యాంధ్రసుధీశున్

గుడివాడఁ జేర బిలిచియు
గడుమన్ననఁ జేసి రచటి గాదిలిశిష్యుల్
ఇడిరెన్నియెన్నొ కాన్కలు
గడుబత్తిని పూజజేసి కవిరాజవరున్.

తాతారాయఁడుశాస్త్రిగారికి మహోదారంపు సన్మానమున్
చేతః ప్రీతిగఁ జేసినట్టిఁడు, మనీషిగ్రామణుల్ మెచ్చ, భూ
నేతన్ విక్రమదేవవర్మను ప్రజానీకంబు లగ్గింపఁగా
ఆ తెణ్కుఁబురి సత్కరించిన కళావ్యాసంగుఁ డీతండెకా

ఇట్టి గుణైక భూషణుని ఈడిత సత్కవితాంధ్ర భూమికిన్
పట్టముగట్టి మేము గుడివాడను నేడు యథార్థ భూషలన్

పెట్టి తదంఘ్రి పూజనము వేడుకతో నొనరించినాము మా
పుట్టువులెల్ల ధన్యతను పొందఁగ వందన పూర్వకంబుగన్.

***

నా వి ద్యా ర్థి.

నున్నగా దువ్విన పెన్నెటి వేణితో
బింబఫలాభమౌ పెదవితోడ,
నిండుచందురుఁబోలు గుండ్రని మోముతో
వగ లెఱుంగని చిఱు నగవుతోడ,

పసిమి బంగరు చాయ మిసమిసల్ మేనితో
ఎడ కరఁగించెడు నుడులతోడ,
సిస్తుగా పెట్టిన కస్తురిబొట్టుతో
మెఱుగు తీర్చిన పలువరుసతోడ,

అమ్మకరమున కుట్టినయట్టిలాగు
తెల్లచొక్కాలతోడ నా యుల్లమందు
నాఁటి విద్యార్థి రూపంబెనాటి; నేఁటి
సూరి భగవంత మనయంబు చేరియుండు.

***

శ్రీ కా శీ నా ధు ని నా గే శ్వ ర రా వు.

నిలువంగ నేర్చిరి నిలువ నీడయ లేని
ప్రజ లెల్ల సౌధభూభాగములను
భుజియింప నేర్చిరి పులగంపుఁగూడును
దినమేని గడవని దీనజనులు

కలుకంగ నేర్చిరి పలుకుబంగరువుగాఁ
గవు లచ్చు గూర్పించి గ్రంథచయము
ముకియంగ నేర్చిరి ప్రౌఢైలుంగనిస్త్రీలు
విజ్ఞానసంపద వెలయఁ గాంచి

డంబు మీఱంగ వేని విశ్రాణనమున
సతనిఁ బొగడంగ వశమె యనంతశాంతి
దాంతియుతుఁడు శారదచంద్రతారయశుఁడు
శాశ్వతార్థపరిదాయి నాగేశ్వరుండు.

***

శ్రీ పు రా ణ ము స త్య నా రా య ణ.

ఈయగలాఁడ రాంకవము లీడకు రండని పిల్వనంపి మున్
చేయఁగఁజేసి క్షౌరమును నేరములేక తలంటిపంపు నీ
న్యాయవివేకబుద్ధికి ననంత నమస్సులు చేతు సత్యనా
రాయణశాస్త్రి పురాణము వేఱ వచింపనేఁటికిన్.

***

కా ను క.

దుర్గాంబా దరహాసచంద్రికలలోఁ దూఁగాడుచున్ భూనభో
మార్గంబందుఁ బ్రయాణమున్ సలిపి జర్మన్యాదిదేశంబులన్
వర్గీభూతనవీనయంత్రకళ సంపాదించి మే మందఱున్
పెర్గన్ వచ్చిన, రామకృష్ణ! యిటులే వేయేండ్లు వర్ధిల్లుమా!

ఏమి తెచ్చితి వమ్మ! యింగ్లాండునందుండి
యాస్థానకవి కీయ నైనదాని
ఏమి తెచ్చితి వయ్య! యీావు యూరపు నుండి
క్రొత్త యంత్రము నెలకొల్పుటకును;

ఏమి తెచ్చితి వమ్మ! యీ యమెరిక నుండి
యింటిల్లిపాది ప్రేమించుటకును
ఏమి తెచ్చితి వయ్య! యీవు జర్మని నుండి
యాంధ్రప్రజానీక మలరుటకును

ఏమి తెచ్చితి వమ్మరో! యెఱుఁగఁ జెప్పుము ?
ఆ జపాను పరిశ్రమ లరసియరసి
యింటిలోనున్న యబలల కింటిలోనె
అన్న మొదవించునట్టి విఖ్యాత శక్తి.

ధరియింప నేర్చిరి చినుఁగు బట్టలవార
లింపైన చీని చీనాంబరముల
నివసింప నేర్చిరి అవసథహీనులు
హారి హిరణ్మయ హర్మ్యములను

గడియింప నేర్చిరి కానెఱుంగని వారు
'గ్యాసు' ప్రోవిడి ధనరాసు లెన్నొ
కుడువంగ నేర్చిరి కడి లేని వారలు
కమ్మకమ్మని పులగంపుఁ గూడు;

భోగ మొందంగ నేర్చిరి పొలము లేని
వారు సుక్షేత్ర ఖండముల్ పడయఁ గలిగి
భవ్యభవదీయ సత్కృపావార్ధిఁ దేలి
యెపుడు దుర్గాంబికా రామకృష్ణులార !

స్వాతంత్ర్యోదయమైన భారత ధరాభాగంబు స్వర్ణంబుగాఁ
జేతున్ నేసని కంకణంబు గొనె నీ చిత్తాబ్జభృంగేశుఁ డో

మాతా! వానికిఁ బ్రగ్భావమయి సమ్మానంబుతో పాటుగా
ఖ్యాతిం గాంచుము రామకృష్ణసతి దుర్గాంబన్న పేరొందుచున్.

ఈ లోక కల్పవృక్షమయి యేపును జూపఁగ రామకృష్ణ! నా
నావిధపక్షిజాతి మయినారము మేము ఫలంబులానఁగన్
ఏ లోక కామధేను వయి నెమ్మనిజూపఁగ దుర్గమాంబ! నా
నావిధవత్సపఙ్క్తి మయినారము నేము రసంబులానఁగన్.

* * *

శ్రీ మాగంటి సీతారామదాసు,

వంతెనల్ నిర్మించి మంతుకెక్కుటయందు
ఉక్కు సీకగునేమొ పెద్దిరాజు
జ. వో. లక్ష్మీ ఖ్యాతిచెంద కార్యదర్శి యయి
సాటియగా నేమొ ఐడేటి నీకు

వాఙ్మయతిని పరిపాలనంబును జేయ
అండ నీకగునేమొ దండురాజు
'శాంతమహాకంథ' సరణిగా గనుపింప
ప్రీతినీకు నగునేమొ గ్రంథిరెడ్డి

ముక్కుసూటిగా సాగిపోవుటందు
అయిన నగు నీకు నుపమ రంగయ్య; కాని
పాటశాలలు నెలకొల్పు పనులలోన
రారు నీకెవ్వరును వంతు రామదాస!

పనఁడేఁటి 'పాస్సిలు' కెన్నిక్కై నేలయై
వ్యక్తిత్వమును జూపి నట్టిమేటి

ఇతఁడఁటే రాజాజి నెదిరించి యాంధ్రత్వ
మును నిల్పినట్టి యపూర్వవ్యక్తి

ఇతఁడఁటే యువకుల కతిమోదమిడెడు వ్యా
యామ కళాలయాధ్యక్షవరాళి
ఇతఁడఁటే తనపేర హేలాపురంబులో
సౌధంబు 'హోర్డుహై' సంతరించె

ఇతఁడఁటే కమ్మఁదనమును మతిని నుడుల
చేఁతలను, జూపుచున్న విఖ్యాతయశుఁడు
అనుచు ఆబాలగోపాల మఖిలజనులు
ప్రణుతిగావింత్రు నినుఁజూచి రామదాస !

'ఎవ్వరా కాఁపులో ఏగువారలు చెలీ !'
'హైస్కూళ్ళ ప్రిసిడెంటె అక్కకాన'
'రామదా సీతఁడే !' 'రామదా సీతఁడే'
'అయిన దేవాలయా లరయ రావె ?'

'తెలివితక్కువదాన! తిలకింపు మూరూర
విద్యాలయంబుల వెలయఁజేసె'
'ఎక్కడి దీ ధనం బెట్లు కట్టించెనే ? '
'రామదాసుకు ధనరాశి కొదువె ?'

'తగునె సోదరి ! సాహ సౌదార్యధనుల
కర్థమున కేమి ! శ్రీరాముఁ డండ నుండు
అంచు నీచేత లగ్గింతు రనుదినంబు
రామ లందఱు మాగంటి రామదాస !'

పితృగణగుణరమ్యా! విజ్ఞలోకైకగమ్యా!
అతులితస్వనగణ్యా! ఆర్జితాఖండపుణ్యా!
హితజనహితకారీ! ఈశ్వరధ్యానచారీ
రతిపతి సమరూపా! రాజకార్యప్రదీపా!

*
* *

దక్షారామ భీమేశ్వర శతకము.

శ్రీశాంతాంబా పుత్రా!
శ్రీశంబరజాతపత్రి శ్రీయుతనేత్రా!
ఆశాంతకీర్తిపాత్రి!
ఈశిత్రంశయుత రామకృష్ణ సుమిత్రా!

శ్రీకల్యాణ గుణాకరా! త్రిజగతీక్షేమంకరా! శంకరా!
లోకారాధిత దివ్యనవ్యచరితా! క్రూరాహిత ధ్వంసకా!!
నీకమ్రోతివిశాల ధన్యచరితన్ నేర్పార వర్ణించెదన్
ఆకర్ణింపుము వీనుదోయి యిడి దక్షారామ భీమేశ్వరా!

శ్రీనాధాది మహాకవీశుల నుతి శ్రీలొంది పెంపొందు నిన్
నేనా? వర్ణనచేయువాఁడ! నయినన్ నీభక్తియన్ నావపై
నానాజన్మకృతాఘకంధిఁ దరియన్గాంక్షించి యీరీతిగా
నానందాకృతి! పూనినాఁడఁ గను దక్షారామ భీమేశ్వరా!

ఎప్పుడో వేములవాడ భీమకవి తా నెంతేని సద్భక్తిమైఁ
గప్పురంబుం బురుడించు నీదు యశము న్గాంక్షించి వర్ణించుటన్
నిపుణుంగాఁ బొనరించి తట్టె కవితానీకంబులం గూర్పఁగా
నపురూపంబుగ నన్నుఁ బ్రోవుమటు, దక్షారామ భీమేశ్వరా!

చొక్కంబౌ నటనాంతమందు అ-ఇ-ఉణ్- సూత్రంబులన్నట్లు నీ
ఢక్కానాదము లాలకించి మెయిఁ బుల్కల్ వొడ్మగావ్యాకృతి.
న్జక్కన్ వ్రాసినయట్టి పాణినసుతుండంగాను గాఁబట్టి స
మ్యక్కావ్యంబు లొనర్చు బుద్ధియిడు దక్షారామ భీమేశ్వరా!

గంధర్వోత్తమ నిషద్రిపూజ్యములు వక్కాణింప సంగీతమం
దంధప్రాయుఁడ నౌటఁ జేసి భవదీయంబైన నాట్యక్రియా
సంధానక్రమ దివ్యగీతముల వాచాపూర్తిమైఁ బాడ లే
కంధాత్మా! నుతి సేతుఁ బద్యముల దక్షారామ భీమేశ్వరా!

వేమారెడ్డి విభుండు వోలె ధనమున్ వెచ్చించి ప్రాకారముల్
స్వామిత్వంబును జాటఁ గట్టుటకునై చాలంగ లేకుంట, నే
నీమీఁదన్ శతకంబు వ్రాసి కొలుతున్ నీవట్లు వీక్షింప వ
య్యా! మమ్మున్ దయతోడ నెప్పుడును దక్షారామభీమేశ్వరా

ఆకుల్ పూవులు దెచ్చి హారమిడుటో యర్పించుటో మ్రొక్కుటో
ప్రాకారాదులు గట్టుటో యలుకుటో ప్రార్థించుటో కొల్చుటో
వాకొంటో మఱి వ్రాయుటో చదువుటో భద్రంపు నీభక్తి లో
కైకత్రాణ! యొసంగు మాకెప్పుడు దక్షారామ భీమేశ్వరా!

దక్షబ్రహ్మ విహారభూమి యగుచున్ దైవాఱుటంజేసి యా
దక్షారామ మహాభిధం గనిన తత్ స్థానంబునందుండుచున్
అక్షుద్రక్రియ భక్తులన్ మనుచు నీ యవ్యాజకారుణ్యమున్
అక్షయ్యంబుగ వీనికీయఁగదె దక్షారామ భీమేశ్వరా!

అక్షయ్యంబగు భక్తియుక్తి సతమన్యాపేక్ష లేకుండ నీ
రక్షాదక్షత నెన్నికొంచుఁ గవితావ్రాతంబులం బ్రీతిమై
నక్షీణాహితనాశకాయ సతి ర స్త్వార్యాయ తే, యందు నా
యక్షుల్ దన్పెడు దగ్గనంబిడుము దక్షారామ భీమేశ్వరా!

ప్రాతస్స్నాయములందు దక్షనగరీ భాస్వత్తగోదావరీ,
తోస్రోతఃపూరములంకుఁ గ్రుంకులిడి యక్షుల్ విచ్చి నిన్గాంచి హే

పూతాత్మన్ శివ! పాహి పాహి యని సమ్మోదించుభక్తుండుగా
నాతంకింపక చేయవయ్య నను దక్షారామ భీమేశ్వరా!

లీలానృత్య నిమగ్న తావకశిరో రింఖత్సురప్రాపదసీ
డోలాతుంగ తరంగమాలికలలో లోనూఁగు రాయంచనై
కాలంబెల్లను వెళ్ళఁబుచ్చెకు మహాకళ్యాణ వేళార్థినై
యాలోకించెడు దీను వీనిఁగను దక్షారామ భీమేశ్వరా!

వారస్త్రైణము నృత్యమున్ సలుపఁగా వర్ణింపఁగా సత్కవుల్
పౌరస్త్రీలు నివాళులీయఁగ సమోవాకంబు లీ భక్తులున్
హారోరాటంబుగ డంబుగా హాయలుగా నూరేఁగుత్వన్మూర్తికిన్
ఆరాధించి ప్రదక్షిణించెదను దక్షారామ భీమేశ్వరా!

'చాలామంది' సలాపు దైవతము లీ క్ష్మామండలిన్ లెక్కకున్
వాలాయంబుగ నిన్నుఁబోలె నెవరున్ భక్తాళివాంఛార్థముల్
చాలుంజాలు ననంగనీయరుగదా సంప్రీతిమై వారికై
యాలోకింప వృథా ప్రయాసపడి దక్షారామ భీమేశ్వరా!

భీమంబై సకలప్రజానికర సంపీడాకరంబై మహో
ద్దామంబై చనుకాలకూట విషదుర్దాహంబు పోకార్చి సు
త్రామాదిత్య నిశాచరేశుకులులన్ రక్షించి దక్షావనీ
క్షామంబుడ్చిన దేవ! ప్రోవఁగదె దక్షారామ భీమేశ్వరా!

చక్రప్రాప్తికి విష్ణుమూర్తియె నినున్ సంప్రార్థనం జేసి ని
ర్వక్రప్రక్రియ దక్షవాటి నిలువన్ రక్షించి ప్రత్యక్షమై
చక్రంబున్ దయచేసి ప్రోచినటు హృత్సంచారి షట్ శత్రులన్
ఆక్రోశింపఁగఁజేయు చక్రమిడు దక్షారామ భీమేశ్వరా!

నే శేషాహినిగాను నీమహిమలన్ నేర్పార వర్ణింపఁగన్
నే శ్రీఖండనుగాను నీగుణములన్ నెమ్మిం గనుం గొంటకున్
నే శీతాంశుఁడఁగాను నీశిరముపై నిన్ భూషణం బౌటకో
యాశాధారుఁడ! యెట్లు ప్రోచెదవొ దక్షారామ భీమేశ్వరా!

నే నందీశుఁడగాను వాహనమనై నిన్నే సదా మోవఁగా
నే నాళీకభవుండఁగాను శ్రుతులన్ నిన్నెప్డు కొండాడఁగన్
ఏనా గౌరినిగాను మేన సగపాలెట్టైట్టులో యాఁచికో
నానందప్రద! యెట్లు ప్రోచెదవొ దక్షారామ భీమేశ్వరా!

నాయం సంధ్యల వేళలం దఱచుగా శర్వాణితో పాటుగా
సాయుజ్యార్థుల యర్థముల్ దనుపఁగా సన్నృత్యమున్ సల్పు నీ
ఛాయల్ గాంచుచుఁ దన్మయత్వ మొదవన్ సంసారమున్ గడ్పునా
హాయిన్ గూరిచి ప్రోవు మీసుతుని దక్షారామ భీమేశ్వరా!

గజచర్మంబును భూతియుం బునుకలు న్గాలాహియుంజంద్రుఁడున్
ద్విజశైవాలినియుం; ద్రిశూలమును సంప్రీతి పరిదం జేణమున్
ద్విజరాడ్వంద్యయుమాపురంధ్రియును శీవిన్గూర్ప నెమ్మేనిపై
నజడాకారుఁడవైన నిన్గొలుతు దక్షారామ భీమేశ్వరా!

దక్షబ్రహ్మ యొనర్చు యజ్ఞమతనిన్ దండించి, రక్షించి, త
ద్దక్షాధ్వర్యుల బ్రహ్మవిష్ణుహరులన్ దాక్షాయణిం గ్రమ్మఱన్
అక్షుద్రామల ప్రేమఁబొరిచిన త్వదీయావ్యాజరాగంబు నే
నక్షయ్యంబగు ప్రీతితోఁ గొలుతు దక్షారామ భీమేశ్వరా!

కుక్షిప్రోద్భవ నిష్ఠురక్షుభిత దుష్కోరిధాంధకారంబునన్
సాక్షాద్గౌరికి వారణాసికి వృథా శాపంబు నీఁబోవు నా

హాస్యాలాపుని వ్యాసుఁ గాశి విడువన్ ద్రోహించియున్ గంటనే
యక్షోభస్ఫురణించి తెంతగా దయ దక్షారామ భీమేశ్వరా!

ద్రాక్షా పానక ఖండ శర్కరలతో రంభాఫల శ్రేణితో
గోక్షీరంబులతోడి పాయసముతోఁ గొన్నైతినై వేద్యమున్
అక్షీణోన్నత భక్తి నీకిడుట కే నర్థింతు మత్ప్రార్థనన్
అక్షుద్రాత్మ్యనుకంపఁ గైకొనుము దక్షారామ భీమేశ్వరా!

శ్రీకంఠాయ శివప్రదాయ భవతే క్షేమంకరాయోం నమో
లోకత్రాణ పరాయణాయ భవతే రుద్రేశ్వరాయోం నమః
పాకారి ప్రముఖస్తుతాయ భవతే భద్రప్రదాయోం నమః
స్వాకారాయ యటంచు నిన్గొలుతు దక్షారామ భీమేశ్వరా!

శిరమందున్ నునుపూఁపచందురుఁడు సుశ్రీదాయియై వెల్గఁగాఁ
గరళచ్ఛాయయె కంబుసన్నిభగళ గ్రైవేయమై క్రాలఁగాఁ
గరమందున్ హరిణంబు దాల్చి జనుల గాపాడు నీమూర్తికిన్
హరుసానం దల యొగ్గి మ్రొక్కెదను దక్షారామభీమేశ్వరా !

జ్యోతిర్లింగమయస్వరూపుని నినున్ స్తోత్రంబు గావించి వి
ఖ్యాతఖ్యాతిని, గాంచ నట్టికవులేలా! కల్ల ధాత్రీస్థలిం
బ్రాతస్స్నాయములందు ని న్నెపుడు నేఁ బ్రార్థించి దక్షావనీ
ఖ్యాతిం జాటెద మూలమూలలను దక్షారామభీమేశ్వరా !

సాకారుండు; నిరాకృతిస్థుఁడని దుర్వ్యాఖ్యానముల్ చేయ కా
లోకింతున్ సకలార్థసంగతభవద్రూపంబు చిన్నేత్రమున్
నీకై యర్పణచేసి నిశ్చలమనో నిష్ఠాగరిష్ఠుండనై;
యాఁకల్ పెట్టక ప్రోవు మెల్లపుడు దక్షారామభీమేశ్వరా!

ఔలే నీనటరాజరాజపురుషం బన్వర్థమై మించఁగా
లీలానృత్యము దక్షవాటపుర నారీలోక మీక్షింపఁగా
కేలుం బ్రొద్దులు సల్పి చుంమవఁట యాకీతుల్ విలోకించుచున్
వ్యాలోలించెను నన్నుఁ దన్వి మిఁక దక్షారామభీమేశ్వరా!

పంచారామవిహారకముల్ సలుపు నీ భవ్యాకృతి న్గన్నుల
న్గాంచన్ నోచనె? చంచలాత్ముఁడనె యెందాఁకం బ్రతారించెదో
ప్రాంచద్భూతి విభూషితాంగ మదియేలా దాఁగునో యీశ్వరా!
యంచద్భక్తుఁడఁ గానొ ప్రోచుటకు? దక్షారామభీమేశ్వరా!

కాశీసేతుప్రయాణమున్ సలిపి తద్గంగాప్రవంత్యంబుధి
ప్రాశస్త్యాంబువులన్ మునింగి యఘముల్ పాయంగఁ బో నేటికి
న్గాశాకారజలౌఘపూరమయి వెల్గన్ సప్తగోదావరం
బాశాపాశవినాశి మోక్షదము దక్షారామభీమేశ్వరా!

ఆకాశాకృతిమూర్తిమూర్ధమునఁ జంద్రాలోకముల్ గాయ నా
కాశప్రోదిని ధాళధళ్యరుచితో నుప్పొంగ శేషాహి వే
వేకంతా లొఁగి నెత్తి కీర్తి సలుపన్ వీక్షింపఁగా గౌరి న
వ్యాకారంబునఁ బొల్చు నిన్గొలుతు దక్షారామభీమేశ్వరా!

నీవే తల్లివి తండ్రివై గురుఁడవై నెయ్యుండవై చుట్టమై
కావం జెంగట నిల్చియుండఁ గరుణాకారంబునుం దాల్చి మ
మ్మేవాఁ డేమియొనర్చు బాధ; భయ మేమీ లేదుగా మాకు; నీ
యావిర్భావము దుష్టనిగ్రహము దక్షారామభీమేశ్వరా!

శైవక్రీడలు సల్పుచున్ బహుళముల్ శైవాఖ్యలం గాంచుచున్
శైవామ్నాయములం బఠించుచు మహాశైవుండనై నే 'నమో

శైవత్రాణపరాయణాలు 'భవతే శర్వాయ' యటం జెప్పుచున్
ఆవేశానఁ బరీక్షించెదవు దక్షారామభీమేశ్వరా!

శైవం బన్నను వైష్ణవం బనిన నీ సాకారజన్యంబెకా
భావంబందుఁ దలంచుమా పులకల్ బాష్పల్ ధరామండలిన్
ఏవీ! యుండవు; భేదభావనకు నెందే నుండునే భేదముల్
శైవాకారుఁడ! వైష్ణవప్రియుఁడ!! దక్షారామభీమేశ్వరా!!!

పరిష్కారింపఁగవచ్చు ఛందములఁ దాఁ బ్రజ్ఞావిశేషంబునన్
వస్తుప్రాప్తి తలంచి నీపయి మహా భావంబునం బద్యమే
ప్రస్తావింపఁగ లేక యేమిటికి వ్యర్థాయాస మర్థాన నా,
శస్త్రశ్లోకము లే రచింతుఁ గాను దక్షారామభీమేశ్వరా!

నిన్నే తల్లిగఁ దండ్రిగా గురువుగా నిర్ణేతగా దాతగా
నిన్నే చుట్టముగా ననుంగుఁజెలిగా నిర్వాణసంధాతగా
హృన్నాళీకమునందు నిల్పి గొలుతున్ హీనాత్ముఁడ న్గావు మో
యన్నా! నన్ గను తెప్పవో లెఁ గని దక్షారామభీమేశ్వరా!

కవితార్థంబు లెఱుంగఁజాలని నర క్రవ్యాదులన్ వ్యాధులన్
అవురా! యేటికిఁ బుట్టఁజేసితొ గదే యన్యాయులన్ హేయులన్
శివసామ్రాజ్యమునందు నక్షరము కుక్షిన్ లేని వారుందురోఁ
గవులై క్రాలెడువారి కేమిగతి దక్షారామభీమేశ్వరా!

నిన్నే నమ్ముచు నిన్ను నే గొలుచుచున్ నిన్నే సదా పిల్చుచున్
నిన్నే మ్రొక్కుచు నిన్ను నే తెలియుచున్ నిన్నే ప్రశంసించుచున్
ఉన్నానో! జగదీశ! తుందుడుకు లయ్యో! చేర రానీకు నీ
కన్నన్ దిక్కెవరయ్య! నాకుఁ గన; దక్షారామభీమేశ్వరా!

తల్లిదండ్రులు దూరభూములఁ బ్రభూ! దైవాఱుటం జేసి నా
తల్లిదండ్రులు నీవయై 'కుశలమా! తండ్రీ!' యటం చడ్గుచున్
చల్లంగాఁ గనుగోకయున్న మములన్ సాఁకం గలా రెవ్వరో
సల్లాలిత్యదయాసుధాకరుఁడ! దక్షారామభీమేశ్వరా !

శాంతంబైన మనంబుతోడఁ గవితా సామ్రాజ్యభద్రుండనై
శాంతాకారు నినున్ భజించుకొనువో సాంసారికానర్థముల్
శాంతిన్ నిల్పి కలంచుచున్నవి యిఁక న్నోర్చి కార్చి యవ్వాని న
శ్రాంతానంద మొసంగి ప్రోవఁగదె దక్షారామభీమేశ్వరా !

వనమం దుండిన వార్ధిలో మునిఁగినన్ పాషాణమే నెక్కినన్
ఘనశైలాగ్రము నెక్కినన్ నడచిన న్గార్చిచ్చు లోలోపలన్
వెనువెంటన్ జనుదెంచి తల్లి సుతులన్ వీక్షించి న ట్లొప్పుగాఁ
గని కాపాడెద వెంతప్రీతియొకొ దక్షారామభీమేశ్వరా !

ఏదే నాపద వచ్చినప్పుడె నినున్ హీనాత్ములౌ మానవుల్
నీదే భార మటంచు మ్రొక్కుకొని దానిన్ దాఁటి గట్టెక్కి యా
మీఁదన్ నీమహిమంబు నెంచరు, నదిన్ మేలొందఁగా దాఁటి లో
కాధారా! యుడుపంబు గాల్చి నటు దక్షారామభీమేశ్వరా !

కవితల్ నేర్చి కావ్యసృష్టిమహిమల్ గానీను నే మించు. నా
కవులం గన్గొని యాంగ్లకోవిదు లిసీ కాదన్న నే మాయె, నీ
భువిపై శాశ్వతకీర్తిమూర్తులగు నాపుణ్యాత్ములన్ ధన్యులన్
గవులం గాలమె మ్రొక్కుచుండుఁ గద దక్షారామభీమేశ్వరా!

మాణిక్యాంబర భూషితాంగియు సుధీ మాణిక్యసంస్తుత్యయున్
గాణిక్యామృత పూత గీత గతయున్ దాక్షాయణీమూర్తి యా

మాణిక్యాంబయు నీవు నాహృదయము సింహాసాగ్ర్యపీఠంబుపై
నానందున్ వసియింప వేఁడెదను దక్షారామభీమేశ్వరా!

దుస్స్వప్నంబులు వచ్చి మాటికి మనో దుఃఖంబు చేకూర్చెడిన్
సుస్వప్నంబులు చేసి వానిని మన స్తోషంబు చేకూర్చుమా
యస్వాభావిక భావచింతల మనో వ్యాలోలతం గూర్పకే,
యస్వప్నండవు నీ కసాధ్యమెది? దక్షారామభీమేశ్వరా!

కారాకూపము లాడకుండ సతముం గాంక్షించి నీభక్తి నే
గోరామారఁగఁ గాలము న్గడపు సత్కావ్యాళి నిర్మాతలన్
గారాగారనిబద్ధులన్ సలుపకే కాపాడుమా ప్రేముడిన్
ఆరూఢిన్ నినుఁ గొల్తు రాత్మలను దక్షారామభీమేశ్వరా!

ఏపాపంబును బుణ్యముం దెలియకే యెట్టెట్టులో కాలమున్
నీపై భారము వేసి కప్పుకొను కానీనాభవిద్వాంసులన్
రేఫున్ మాపును నిందసేతు రకటా నిష్కైతుకేర్ష్యాళువుల్
ఆపాపాత్ముల నేమి యందు మిఁక దక్షారామభీమేశ్వరా!

న్యూనత్వంబును వీడి కొల్చుటకు నే 'నూకాం'బనా కానుగా
'కానిన్' దక్షిణ గోరకుండఁ గొలువన్ 'ఘట్టాంబ'నా కానుగా
పోనీ 'గోఁగులయమ్మ' మండతటల నొప్పేలంగదే కొల్వఁగన్
ఐనన్ 'మాణిక' నూను వీనిఁ గను దక్షారామభీమేశ్వరా!

మాణిక్యంబులు దెచ్చి యిచ్చి కొలువన్ మాంధాతనా? కానుగా
కానేకాన్ యవనాశ్వరాజు నొసఁగ నట్టాణి ముత్తెంబులన్
గానేకానుగ యుంగరం బిడఁగ నిక్ష్వాకావనీపాలుఁడన్
సానందాత్ముల దీను వీనిఁ గను దక్షారామ భీమేశ్వరా!

లయకారుండని నిన్నుఁ గొందఱు వృథాలాపంబులన్ దూఱుచున్
స్మయముం జెందుదు రెంత వెఱ్ఱి కట! యశ్రాంతంబు దుష్టాత్ములన్
లయముం జేయుదుగాని భక్తవరులన్ రక్షించె దా యర్థమున్
అయయో కాంచనివారి నేమనుదు దక్షారామభీమేశ్వరా!

రంగద్గాంగ తరంగమాలికలతో రాత్రింకరుం డైక్యమై
రంగాజీవుఁడవైన నీనటన కాహ్లాదించెనో నాఁగ నీ
తుంగాంగంబున వామపార్శ్వగతయై తోషించుమాతల్లి న
త్యంగీకారముతోడఁ గొల్చెదను దక్షారామ భీమేశ్వరా!

కాంచీకంకణ తారహారకటక గ్రైవేయ భూషావళుల్
లంచంబీయగజాలు నర్థము కలాడంగాను, దప్పంటిగాఁ
బంచాస్త్రారికి మేరువాసికి ధనంబా! యేల? సర్వార్థదా!
యంచున్ బల్కెడు వీనిఁ దన్పుమిఁక దక్షారామభీమేశ్వరా!

వేదవ్యాసుఁడు కాశికావిరహమున్ వెన్వెంటనే వీడఁగా
నీదివ్యాకృతి యెంతసంతసము దానెక్కాల్పెనో యింతకు
న్గాదా నాకీడ దర్శనంబది 'నిరాకారుండ' నం చందువే
నాధారంబెటు శూన్యపుష్పమగు దక్షారామభీమేశ్వరా!

శ్రీవిశ్వేశ్వరుఁ బాసివచ్చిన ముని శ్రేష్ఠుండు వ్యాసుండు దా
నీవే దిక్కని నమ్మినందులకహో నిశ్చింతునింజేసి నా
వీవేదిక్కని నమ్మియున్న నను స్వామీ! యేలరక్షింప వ
య్యా! వందారు సుభక్తపోషివఁట దక్షారామ భీమేశ్వరా!

లోకాచారము మాని కొన్నిటఁ బ్రభూ! రొక్కించి ప్రార్థించితి
న్గాఁకం జెందక దాన దీను నితని న్గాపాడవే? ప్రోవవే?

నీకై యర్పణ చేసికొంటిఁ గొనవే సిద్ధాత్మ నై వేద్యమీ
యాకుంబోఁకయుఁగాని పద్యశతి దక్షారామ భీమేశ్వరా !

ఎంతోకాలమునుండి చేసితిని నే నెన్నేనియున్ దోషముల్
స్వాంతంబందుఁ దలంపఁబోక యవి యెవ్వారేమిగాఁజెప్పినన్
పంతంబున్ విడనాడిపోవ ? గదవే భద్రాత్మనింజేయవే
యంతేవాసిని నర్చకుండనని దక్షారామ భీమేశ్వరా !

అపకారంబును బుద్ధిపూర్వకముగా నన్యార్థమేఁ జేయలే
దుపకారంబునె యోపినంతవఱ కుద్యోగంబునం జేసితిన్
జపలాత్ముండనుగాను గార్య విధిలోఁ 'జాదస్తు' మాలేదు నీ
యపురూపంపుఁ జరిత్రి నే తలఁతు దక్షారామ భీమేశ్వరా !

న్యాయస్థానపథంబులన్ నిలిచి నే నన్యాయ సాక్ష్యంబులా
యీయన్ లేదు వృథోపభోగములకై యేనాఁడునుంబోను నీ
ఛాయన్బట్టి చరించుచున్ దినము లిచ్ఛారీతిగాఁ గడ్పు నా
హాయింగూరుచు సుస్థిరాత్మ యిడు దక్షారామ భీమేశ్వరా !

మాయోపాయములెన్ని యోసలుపుచున్ మర్యాదపోనాడుచున్
హేయప్రాభవకామినై యితరులన్ హింసింపఁగాలేదు నీ
చేయిన్బట్టుగ నమ్మి సత్కవితలన్ సృష్టించి తుష్టుండనై
యాయై వేళలఁ బుత్తుఁ గావఁగదె దక్షారామ భీమేశ్వరా !

పొలమున్బుట్రయుఁ బోయినప్పుడు మమునోర్చనీక దుర్వృత్తులన్
బొలమున్ బుట్రయు రామకృష్ణవలనం బూర్ణంబుగా నిచ్చి మా
కులముం బ్రోచిన నీదు దాతృగుణముం గొండాడఁగా నొప్పదే
యలికాక్ష్యగ్నిపతంగ' రాత్రిచర ! దక్షారామ భీమేశ్వరా !

కడుపుంగూటికిఁ జేయిచాఁచి యొరులం గాపాడఁగా వేఁడ లే
దెడదన్ నీపయిభారముంచికొని యెట్లెట్లో సుఖస్ఫూర్తిగా
వెడలంజేసితి రోజులింత దనుకన్ విద్యావివేకంబుతో
నడరంజేయుమితోధికార్థముల దక్షారామ భీమేశ్వరా ?

చేతందాఁకినదెల్ల బంగరువుగాఁ జేయించు సత్వంబు నీ
చేతంగల్గుట లోటు మాకెచటనుం జేకూఱనే కూఱ దో
యీ తాతా? మఱిబెంగయేమిటికి నీవేచూతుగా యన్నిటన్
యాతాయాత ఘనేహ యేమిటికి? దక్షారామ భీమేశ్వరా ?

భావాతీతుఁడ వీవటంచు సుజనుల్ వాక్రొంత్రు; నేనమ్మ మ
ద్భావాక్షిద్వయికిం గనంబడెదు నీ వాల్లభ్యరూపంబునే
నే వాలాయముగంటి నన్నుఁ గరుణాహీనాబ్ధి! కాదందురా
నావున్ దూడయుఁ గల్గ గుంజలటు దక్షారామ భీమేశ్వరా.

వేయున్నూటపదాఱుమాన్యములు పృథ్వీపాల లోకంబుకై
జేయింజాఁచి యశంబుపీడియదుగం జిత్తంబు భ్రష్టంబుగాన్
హేయంబైన నృపాల విత్తములకై యేలావృధాచింత, సీ!
న్యాయంబై నత్వదీయ చింతయిడు దక్షారామ భీమేశ్వరా ?

ఆకాశాకృతితోడఁ గెంజడలతో వ్యాళేంద్ర హారాలతో
నాకాశాపగతోడ శైలతనయా వ్యామిశ్రితాంగంబుతో
రాకాచంద్ర విభాసితోన్నత శిరోలంకార రింఛోళితో
వ్యాకంపించెదు నాకుఁగానుపడు దక్షారామ భీమేశ్వరా.

బసవాకారమొ శంకరాకృతియొ యావ్యాథాత్మ్య రూపోయెడం
బసమీఱన్ సతతంబు నిల్చుకొని భ్రూమధ్యంబునం గాంచుచు

గ్నసుమూలంపు వికారచేష్టితముల న్గాలించి పోఁద్రోలు ద్రా
యసకాఁడీతఁడు నీసుతుండెసుమి దక్షారామ భీమేశ్వరా!

'రాజుల్ మత్తులు వారిసేవ నరకప్రాయంబు' నాఁ జెప్పె నీ
రాజున్ మెచ్చుచు నేల నేలు నెపనం బ్రార్థింప కర్థార్థి నై
భూజానీశ! సమస్తదా!! యనుచు నిన్బూజించి వర్ణించెదన్
వ్యాజంబింతయు లేనిభక్తి మెయి; దక్షారామ భీమేశ్వరా!

రాజెవ్వండు గుణాగుణంబుల విచారంబొప్పఁగాఁ జేసి తాఁ
బూజల్ చేసె గవీశ్వరేశ్వరుల; నీ! మూర్ధన్యతా గర్వులన్
వాజం జెందకె వంను భక్తియుతుఁడై వర్ణింప నిచ్ఛించు, ని
ర్వ్యాజున్ నిన్ విడనాడి, క్షేమకరా! దక్షారామ భీమేశ్వరా!

మంత్రుల్ మాన్యులు వారలేకెడ విశుంభత్కీర్తి పోషింప నే
మిం త్రీయన్ ధనధాన్య భూములను స్వామిత్వంబుతో రాజు, లీ
తంత్రింబున్ గ్రహియింపనేరక వృథా దర్పింతు రవ్వారి, నే
యంత్రాలట్టిరువారిఁ గొల్వ నిఁక దక్షారామ భీమేశ్వరా?

పరకాంతా పరకాంచనాదులపయిన్ భావంబు లేకుండఁగాఁ
జిరకాలంబుగ దాఁటివచ్చితిఁ బ్రభూ! చిత్తంబునం దెత్తఱిన్
బొరపాటుల్ ప్రభవింపనీక యిటులే పోనిమ్ము కాలమ్ము పెన్
హరుసానం దలవాంచి మ్రొక్కెదను దక్షారామ భీమేశ్వరా

చేతుల్ మోడిచి నమ్రభావమున నేఁ జేతున్ నమోవాకముల్
చేతోజాత వికార దోషములు నన్జెందంగ రానీక వి
ఖ్యాత ప్రక్రియఁ దీర్చిదిద్దఁగదవే వ్యాళేంద్రహారుండ! నీ
ఖ్యాతిం జాటుచుఁ బ్రొద్దుపుచ్చెదను దక్షారామ భీమేశ్వరా!

పరభూనాథుల కొల్వుసేతధర నాపద్ధర్మమై యుంటచే
నొరులన్గొల్చుచు జీవయాత్రకొఱకై యున్నంతలోఁ దృప్తిమైఁ
దినగం జొచ్చెదఁగాని లంచములకై తీండ్రింప నెప్పట్టునం
జరవా ప్రేముడిఁజూపి ప్రోవఁగదె దక్షారామ భీమేశ్వరా?

మోహంబో! మఱి మేహమో! మతి యిఁకే మూర్ధన్యమో కర్మమో
యోహన్ వీడి భవద్యశోమహిమనే నీరీతి వర్ణించుచో
నాహా చూపులు మాంద్యమొందెడి, నిదేమన్యాయమో యీ ప్రభూ!
సాహంకారుఁడఁగాను ప్రోవఁగదె దక్షారామ భీమేశ్వరా!

కన్నుల్ బాధ శమింపఁజేసితి నమస్కారంబు భూతేశ్వరా!
యెన్నం డిట్టి మహత్వ మే నెఱుఁగ నెప్డెందేనియుంగూడ నా
పన్నత్రాణ పరాయణత్వ మది నాపట్లన్ యదార్థంబుగాఁ
గన్నాఁడన్ నుతిసేతు గైకొనుము దక్షారామ భీమేశ్వరా!

కొండంతాపద మీఁదఁబడ్డ నిను నేఁ గొండాడ వెన్వెంటనే
యండన్ నిల్చి వెలార్చి దాని; సుఖముల్ డైవాఱఁగా నిచ్చె దీ
తండేపాటి ఘనుం డటంచును లఘుత్వాపాదనం జేయకే;
యండన్ నమ్మిన బంటుఁగావఁగదె దక్షారామ భీమేశ్వరా!

గుండెం జేయిడి యొక్కనాఁడయినఁ గూర్కుం జెందఁగానోచనే
కొండల్ పోని దురంతదుఃఖములచేఁ గుందించె దెల్లప్పుడున్
బెండుల్ వోలె భవార్తులన్నియును వేవేచోపి రక్షింపు; బ్ర
హ్మాండంబుల్ సృజియించిపోచుదొర! దక్షారామ భీమేశ్వరా!

మేసం బుల్కలు వొడ్మఁగా సతము నీ మేలైన చారిత్ర మెం
తే సిక్కగప్పఁ బ్రిభూతభక్తిమెయితో నిట్లెల్ల నన్నోక్షి శివా!

నానాభాషలు పెట్టుచుంటి విని యన్యాయంబుగాదే ప్రభూ!
జ్ఞానానందకరుండ! కావఁగదె దక్షారామ భీమేశ్వరా!

ఇల్లాలింట జ్వరార్తయై కదలలే కేకేతినో యుండ నీ
పిల్లాపైమి విరేచనాదికములన్ వేమారు కష్టంబుచే
నెల్లన్ వేళలఁ బోరుపెట్టి వరదా! యేఁకారెకు న్బాలపై
యల్లాడింపక మమ్ముఁ బ్రోవఁగదె దక్షారామ భీమేశ్వరా!

పరిభావోత్థితతాపకాష్ఠిదహన వ్యాపారరూపంబుచే
చరకం బాడుజ్వరంబుగాఁ; గనుకనో సర్వేశ! యీవ్యాధి నీ
వరపుత్త్రుం డగుటన్ సహోదరులనే బాధించు టన్యాయమం
చరికట్టంగదె వాని మమ్మునుగ, దక్షారామ భీమేశ్వరా!

తల్లిం గొండొకసేపు సంజ్వరముచా దాపంబు నొందించి పైఁ
బిల్లంగూడ నదేవిధమ్ముగఁ బ్రభూ! పీడించెడి న్గావవే!
తల్లిం బిల్లను గూడ రక్షకుఁడవై తప్పున్న మన్నింపు నీ
యల్లారుం గానముల్ నుతించెదను దక్షారామ భీమేశ్వరా!

జ్వరబాధం దొలఁగించి దారసుతులన్ స్వాస్థ్యంబునొందించి యో
వరదా! రక్షణచేయవే! కినుకయే ప్రార్థింపఁగాఁ బల్కవే!
కరుణాకారుఁడ వీవుకాదె? యిటుల న్గాఠిన్యముం బూని తే
యరుదా నీయనుకంప యెందరిగె దక్షారామ భీమేశ్వరా!

ఏమూయెన్భవదీయ శంకర పదం బీనాఁట మమ్మోమఁగా
మోమోటూనెనె? లేక వీరలోక సంమూఢాత్ములం జెంచెనే?
స్వామీ! యేమెయి వేఁడిసన్ సుఖము లాపాదింపకున్నాఁడ వౌ
రా! మేల్ మేలురె! భక్తరక్షణము దక్షారామ భీమేశ్వరా!

నీమృత్యుంజయనామముం దలఁచి నిన్నే దిక్కుగా నమ్మితిన్
గామున్ వెట్టక వాతపిత్తకఫల దౌ వ్యాధిన్ వెలార్పంగదే!
స్వామీ! శంకర! పూర్ణమాయువిడి వేసాఁకంగదే మ్రొక్కుదున్
ఆపంత్రించెదు దీను కయ్యువిను దక్షారామ భీమేశ్వరా!

శరణంబో శివ! పార్వతీశ! శరణో శర్వా! మహాదేవుఁడా!
శరణంబో త్రిపురాసురాంతక! మహేశా! దేవదేవేశ్వరా!
శరణంబో నిగమాంతవేద్య! శరణో సాంబా! విరూపాక్షుఁడా!
శరణంబీశ్వర! చంద్రశేఖరుఁడ! దక్షారామ భీమేశ్వరా!

అభయం బిమ్ము గజాసురాంతకుఁడ నీహారాద్రి కన్యాపతీ!
యభయం బిమ్ము సనందనాదినుత! దివ్యాకార లింగోద్భవా!
యభయం బిమ్ము చరాచరాత్మక జగత్ప్రారంభ హేతుక్రియా
యభయం బిమ్ము త్వదీయభక్తులము దక్షారామ భీమేశ్వరా!

భూతప్రేతపిశాచబాధలయినన్ భూతేశ! నీనామమున్
జేతఃప్రీతిఁ దలంచినంతన కడున్ శీఘ్రంబుగాఁ బోవుఁగా
దా? తాతా!యిదియేమిపాపమొకొనిన్నర్చించుచాసాయమున్
ఖ్యాతింగాంచెదు నాకె బాధిడితి దక్షారామ భీమేశ్వరా!

నీవేమన్నను వద్దు పొమ్మనిన నేనిన్ విడ్చి పోఁజాలరా!
పోవంజూచునె? చీమ బెల్లముపయిం బోకారునే కాని; సం
భావింపన్ శరణంబు వేఁడితిని శర్వా! నన్ను రక్షింపుమా!
యావర్తించెద నీదుగాథలనె దక్షారామ భీమేశ్వరా!

తొలినేఁ జేసినఁ బాపకర్మముల కిందుం బొందుగావించి బా
ధల పెక్కింటినిగూర్చి వెంటనె యగాథంబైన తద్భక్తి చే

త లయం బొందఁగఁజేతు బాధల ననంతా! యెంత సంప్రీతియో
యలుకుం జెందెదు మమ్ముఁ గాచుటకు దక్షారామ భీమేశ్వరా!

మాణిక్యాంబను బ్రీతిఁగాంచి మదనామ్నాయంబువర్ణించుచున్
మానం బూనెద వేమొ మాదృశుల దౌ మానంబుగాపాడ; ని
న్నీ! నారాయణ! యెంతమాటనితి భస్మీభూత మీనాంకునిన్
ఆనందాకృతి లోకనాథు నిను దక్షారామ భీమేశ్వరా!

రాముండున్ మఱి నైషధుండు వరుసన్ రాజిల్ల వంశీయులై
భూమిం గాంచిలెదు తల్లిదండ్రులకు నే బుత్రుండనై క్షత్త్రియా
రామాప్తోన్నతశాఖిశాఖలపయిన్ రంజిల్లు రాచిల్కనై
యామోదింపఁగఁ జేసినావుగదె దక్షారామ భీమేశ్వరా!

అవనీ దేవులె కాదు మౌనివరులున్ ధ్యానించి ధన్యాత్ములౌ
ప్రవరంబై తగు క్షత్త్రివంశమణినై రాగిల్లఁగాఁ జేసినా
వపురా! యెంతటిపుణ్యమూర్తివి ప్రభూ! యర్థంబె నాబోఁటికీ
యవనిన్ రాజపదంబు పెట్టుకొన దక్షారామ భీమేశ్వరా!

శతకాలల్లినవారు క్షుద్రులనుచున్ శాస్త్రజ్ఞులండ్రిద్దిరా!
శతకాలల్లని యట్టి కోవిదులహో క్ష్మామండలిం గల్గిరే?
శతకాలల్లినవారు కారె? కన'ధూర్జట్యా'దులవ్వారి యా
యతకీర్తిం గొఱయేమి కల్గినది దక్షారామ భీమేశ్వరా!

లింగాకార! నమోస్తుతే యనుచు సంప్రీతిన్ దివారాత్రముల్
రంగారన్ నుతియించువారల విచారవ్రాతముల్ దుల్చి నీ
రంగత్ప్రేమము నెన్నుచున్ సుఖముగా వ్రాయంగనీగ్రంథమున్
అంగీకారము చూపినావు జయ! దక్షారామ భీమేశ్వరా!

ఫలమో పుష్పమొ తోయమో తిలకమో వస్త్రంబొ మాణిక్యమో
కలమో కాగితమో త్వదర్పితముగాఁ గావించు భక్తుండు కే
వల కైవల్యపదంబు గాంచునన గావ్యంబెల్ల నీకిడ్డ నా
కలుకం జెందక యేమియిచ్చెదవొ దక్షారామ భీమేశ్వరా!

నిలుచున్నప్పుడు కూరుచున్నయపుడున్ నిద్రించినన్ లేచినన్
దలఁతున్ నిన్నెద భక్తరక్షణపరా! దండంబు గావించుచున్
దలఁగంజేయుము పాపకర్మములఁ జెంతంజేరఁగానీక యోం
కలితాకారుఁడ! విశ్వరూపధర! దక్షారామ భీమేశ్వరా!

"ఎన్నో తాళ్ళకు మ్రొక్కితిన్ సుతులకై యెన్నో నదుల్ గ్రుంకితిన్
ఎన్నోనోములు నోచితిన్ గొలిచితి న్నెన్నో గుడుల్ గోపురా
లున్నా వీవనియెంచ కే, యయిన నా యుత్సాహముం దీర్పఁగా
నన్నా! పుత్త్రికనిచ్చి ప్రోచితివి దక్షారామభీమేశ్వరా!

ఉన్నారెందఱొ దేవతల్ ధరణిపై నూఱార వేశ్వేల భా
స్వన్నామంబులతోడ నందునొకరున్ సంసారసారంబు లా
విన్నాణంపు సుతాళిమాకిడెడునే విన్నాణమున్ లేక మా
యన్నా! నీ విడినావు మాకుసుత, దక్షారామభీమేశ్వరా!

నిన్నాత్మంగని చొక్కి మ్రొక్కి సుతకున్ నీపేరు నేపెట్టి మా
పున్నెంబెంచుక రాత్రియుం బవలు నీ పూర్వోత్తరోదంతమున్
అన్నన్ నేనును జెప్పుకొంచు దినముల్ హర్షంబునంబుత్తు, మిం
కన్నీ కన్న నెవండు దైవమిల; దక్షారామభీమేశ్వరా!

వితతఖ్యాతిని మించ నాదుసుతకున్ భీమేశ్వరీ దేవికిన్
స్తుతమాంగళ్యము పుత్త్రలాభమును నస్తోకాచ్ఛపాండిత్యమున్

శతవర్షంబుల దాయువిచ్చి వరదా సాకంగదే ప్రేమడిన్
అతిభక్తిన్ నుతియింతు నీచరిత దక్షారామభీమేశ్వరా !

'సైదావారి' విధంబుగా నిరతమున్ బాంధాళికిన్ భక్తిమెం
పొసగం గూరలువెట్టి నీగుడికడం గూలంకషోత్సాహినై
చూడం బాడంగ జాలునట్టిధన మత్యంతంబు లేకుంట నీ
జాడల్ స్తోత్రము చేయుచుందునిటు, దక్షారామభీ మేశ్వరా !

ఈశా! యింతకుఁబూర్వ మెన్నిజనులే హీనుండనై యెత్తినా
నోశర్వా! తలపోయ రోఁతగద జన్మోద్రంతమాకారా! తా
తా! శాంతింపు దురంతజన్మముల నెత్తన్ లేను రక్షింపురా!
యాశాపాశములం దగుల్పకయ దక్షారామ భీమేశ్వరా!

సంతోషించితినయ్య నీదయకు నే స్వామీ! శతగ్రంథమున్
సుంతేనిన్ విడనాడకుండ ముగియం జూడంగ వ్రాయించి నా
వంతేవారికి నంతరాయభయ మావంతేనిలేకుండ, వే
దాంతభ్యర్చితపాదపంకజుఁడ! దక్షారామ భీమేశ్వరా!

జయమోసాంబ! సదాశివుండ! జయమో శ్వరా! మహాదేవుఁడా
జయమోయీశ్వర! దేవదేవ! జయమో సర్వజ్ఞ! శ్రీకంఠుఁడా!
జయమోధూర్జటి! లోకనాథ! జయమోస్థాణూ!విరూపాక్షుఁడా
జయమోభర్గ! త్రియంబకా! జయము దక్షారామ భీమేశ్వరా!

ఫుల్లాబ్జాక్షికి రాఘవాంబికకు సత్పూజ్యుం డమాయుండునా
ఫుల్లంరాజను వేంకటేశునకు సత్పుత్రుండు వాగ్వైభవుఁడిన్
సల్లాలిత్యుఁడు సత్యపూర్వయుతుఁడౌ నారాయణాఖ్యుండు రా
జిల్లెన్ దీనిఁద్వదర్పితంబుగను, దక్షారామ భీమేశ్వరా!

అవిరళకృషికర్తా! ఆంధ్రియాత్రాళిభర్తా!
నవరసయుతమూర్తీ! నవ్యభవ్యాచ్ఛకీర్తీ!
ప్రవిమల ఋజుకర్మా! పాత్రిజితాఖండశర్మా!
శివకరకరయుక్తా! క్షేమనిష్యందివక్తా!

*
* *

విక్రమదేవశతకము.

శ్రీ సౌమ్యగభీరాంగా!
వాసితహరి చరణ సక్త భక్తి తరంగా!
భాసిత యాంత్రిక విద్యా
వ్యాసంగా! రామకృష్ణ పావనసాంగా!

శ్రీ జయపుర నరనాథా!
రాజన్యకులావతంస! రమ్యచరిత్రా!
రాజిత వితరణ సురపృ
థ్వీజా! వైభవ బిడౌజ! విక్రమదేవా!

పసరములఁ గామధేనువు
రసముల శృంగారరసము రాజులలోనన్
అసమొందుచున్న నీవును
వెసలెక్కకు వచ్చుచుంద్రు విక్రమదేవా!

గాయకులలోనఁ ద్యాగయ
నాయకవరులందు గాంధి నరపతులందున్
గేయుండవైన నీవును
వే యర్చింపఁదగువారు విక్రమదేవా!

తినవలె జీవించుటకే
మనుటకుఁదినరాదుసుమ్ము మానవుఁడెప్పుడున్
ఘనమార్గ మిదియె యనుచును
వినిచిన యాతండె సుకృతి విక్రమదేవా!

విశ్వాసహీనుఁడౌచును
విశ్వంభరయందు మనెడు విజ్ఞునికంటెన్
శశ్వద్ఘన కీర్తిని గను
విశ్వాసముచూపి కుక్క విక్రమదేవా !

తనకున్నది పదిమందికి
దనియంగాఁ బంచియిచ్చి తనిసినవాఁడే
ధనవంతులందు ధన్యుఁడు
వినుతింపంబడునువాఁడె విక్రమదేవా !

సరసాలాపుని మనుజులు
పరికింతురు కోకిలట్లు భావంబలరన్
విరసప్రలాపుఁ జూతురు
విరసంబగు కాకమట్లు విక్రమదేవా !

సిరి గలిగియుండియెవ్వఁడు
దురితంబులుగలుగుపనులు దొరఁగుచునుండున్
ధర నతఁడె పుణ్యతముఁడని
విరచింతురు కవులు స్తుతులు విక్రమదేవా !

మనవలె సంస్కృతి నిలుపఁగఁ
గనవలె సకలార్థదములు గ్రంథములెల్లన్
చనవలె ఋజుమార్గంబున
వినవలె హరికీర్తనములు విక్రమదేవా !

స్వాతంత్ర్యమె పరమార్థము
స్వాతంత్ర్యము లేనిబ్రతుకు వ్యర్థముసుమ్మా !

స్వాతంత్ర్యహీను మానసము
ప్రీతిం గనదయ్యా కుక్క విక్రమదేవా !

కూడును గుడ్డయుఁ బ్రజలకుఁ
గూడంగా నేలువాఁడె గుణగణ్యుఁడగున్
కూడును గుడ్డయుఁ గూర్పని
వేడబు లేలంగనేల విక్రమదేవా !

పనియేమి చేయకుండఁగఁ
దినియరుగునఁ గూరుచుండు దేబెల బ్రభువుల్
కనుఁగొని శిక్షింపఁగవలె
వినుతింపఁగ విజ్ఞులెల్ల విక్రమదేవా !

పనిచేయనట్టివారికిఁ
దినుటకు హక్కుండరాదు ధీవరులెల్లన్
పనిపట్టి తిండిపోతులఁ
బెనుపొందగనీయరాదు విక్రమదేవా !

చదువనివాఁడజ్ఞుండగుఁ
జదివింపఁగవలయు నెల్లజనములఁ బ్రభువుల్
చదువునకగు వ్యయమునకును
విదితాత్ములు వగవరాదు విక్రమదేవా !

తనదేశముగాపాడెడు
ఘనమతులగు సైనికులను గణుతింపవలెన్
రణమరణ ముత్తమం బని
వినువీధినిఁ జాటవలయు విక్రమదేవా !

మతవిద్వేషము పెంచెడు
నతనిని దొరతనమువార లణఁచగవలయున్
మతమన దేశం బేయని
వితతోక్తులఁ జాటవలయు విక్రమదేవా!

తన దేశంబున బ్రతుకుచుఁ
దన దేశస్థుఁ గాఁడనుచుఁ దన కెసరిడఁగా
మనమున నెంచెడువారికి
వినిసంతనె చీల్పవలయు విక్రమదేవా!

జీతములు గొనుచు లంచము
లాతత ధైర్యంబుతోడ సందెడివారిన్
జాతీయు లెల్ల మెచ్చఁగ
వే తఱిగిన నఘము రాదు విక్రమదేవా!

దొరతనమును గికురించుచు
సరకుల రెట్టింపుధరకుఁ జాటుననమ్మ
మెఱకుల నరికట్టించినఁ
బెఱవారికి బుద్ధివచ్చు విక్రమదేవా!

బొడ్డున మానికముండిన
బిడ్డలఁ గనినారమనుచు వీఁగెడివారిన్
దొడ్డయని పొగడఁగూడదు
విడ్డూరపు పలుకు లడర విక్రమదేవా!

ప్రజ్ఞావంతుఁడ ననుచు
అజ్ఞుల దరిఁ జేర్చి యర్థమార్జించెడి య

ల్పజ్ఞుల శిక్షింపఁగవలె
విజ్ఞతతో దొరతనంబు విక్రమదేవా!

ప్రజచే నెన్నికగాని మును
ప్రజలకు వ్యతిరేకముగను ప్రభుతను నెఱపన్
ఋజుమార్గ మడిగి నడచెడు
విజాతి మనుజు విడువ వలె విక్రమదేవా !

దేశమె స్వర్గము మోక్షము
దేశమె సర్వస్వమగుట దేశముకొఱకై
దేశీయులు త్యాగము నా
వేశముతోఁ జేయవలయు విక్రమదేవా !

ఒరుపోషిప్రన కాశింపక
కరము శరీరంబు వంచి కష్టార్జితమే
పరమాన్నమంచు బ్రతికెడు
నెరవరి నెన్నంగవలయు విక్రమదేవా !

ఉఱుమెడు మేఘము వర్షము
కురియనియ ట్లధమ జనుఁడు కొదుగక వదరున్
కురిసెడు మేఘము పోలిక
విరివిగ నిడు విశ్వదాత విక్రమదేవా !

ధనవంతుల రక్షించుటె
తనవిధియని యెంచి పేదతనమును బాపన్
బనిగొననిదొరతనంబును
వినుతింపరు శాస్త్రవిదులు విక్రమదేవా !

తన నడవడి కనువారల
కును మోదముఁగూర్చునట్టి కోవిదు నుడులే
జనముల మనముల కెక్కును
విననొల్లరు పెటులనుడులు విక్రమదేవా !

జాతిద్వేషము చూపెడు
నీతివిదూరులపొగ రది నెలకొనకుండన్
ఖ్యాతిగల ప్రభుత కనుఁగొని
వే తటిలో నణఁచవలయు విక్రమదేవా !

కాకులనుగొట్టి గ్రద్దలఁ
యాఁకలిఁ దీర్పంగ జూచుటకది నలుసైనన్
లోకానుభవములేని వి
వేకహీనత యగుఁజుమి విక్రమదేవా !

లోలోపల దొరతనములఁ
గూలంగాఁ జేయనెంచుఁ గూళలగనియున్
గూలంగఁజేయకుండుట
వేళాకోళంబయగును విక్రమదేవా !

తనయేల్బడి నేకులమున
ధనహీనతఁ జదువురాని దద్దమ్మలుగాఁ
గనుపింపని శాసనమును
జెనుపొందఁగఁజేయవలయు విక్రమదేవా !

జనుములకో మినుములకో
అనుములకో బియ్యమునకో యనిశముబాధల్

కనియెడు జనములఁ బ్రోవక
వినుతికి నెట్టులెక్కు ప్రభుత విక్రమదేవా!

రణవిద్యానైపుణ్యము
గణనాతీతముగ జాతి గాంచినయప్పుడే
మన మొందిన స్వాతంత్ర్యము
పెనుపొందును దినదినంబు విక్రమదేవా!

ప్రతిపాఠశాలలనై నిక
ప్రతిబింబంబౌచుఁ గ్రాలు భాగ్యంబొదవన్
మతిమంతులైన మంత్రుల
వితర్కత సలుపవలయును విక్రమదేవా!

రారాజు ననెడు భావం
బేరోజునఁ గలుగకుండు నెవనికి వాఁడే
యేరోజుఁ బూజగాంచును
వీరులచేఁ బ్రజలచేత విక్రమదేవా!

తనకనులముందె యెందఱో
తినకుండను గట్టకుండఁ దిరుగుచునుండన్
గని గననియట్టు లుండెడు
పెనుదొరతనముంటయేల విక్రమదేవా!

కనకమునకుఁగల విలువను
తృణతుల్యముచేసినపుడె యెల్లజనంబుల్
తినకుండ గడ్డి; సుఖులై
వినయంబున మెలఁగఁగలరు విక్రమదేవా!

దొరతనపు పట్టమొందని
వెరవిఁడి వెజ్జులనుబట్టి విధికృత్యముగాఁ
జెఱనుంచుదొరతనంబది
విరివిగఁ గాపాడు ప్రజల విక్రమదేవా !

పండించుట యమ్ముటయును
రెండును నొక్కరుఁడెచేయురీతిని దీర్పన్
దండిగఁజేసిన ప్రభుతయె
వెండియు నధికార మొందు విక్రమదేవా !

పరదాస్యము గావింపక
కరిసనమును జేసికొనుచుఁగాలము గడిపే
నరుఁడే వరుఁడగునన్నిటఁ
బెఱవారలు దాసులన్న విక్రమదేవా !

తనధనమది శ్రమజీవుల
తనురక్తంబనుచు నెఱిఁగి తనయులుపోలెన్
గని వారలఁ; దనియింపని
పినుఁగులు నశియింతురయ్య విక్రమదేవా !

జారులకును జోరులకును
దారియని కట్టుబాట్లు దాఁజేయవలెన్
ధీరతతో దొరతనమదె
వీరత్వంబనఁగఁ బడును విక్రమదేవా !

ప్రజలే దొరతన మగుటను
కుజనులు మోసంబుచేయకుండఁగ వారల్

నిజ మెఱ్ఱఁగి తత్త్వన తెలిపిన
విజయంబును గాంచుఁ బ్రభుత విక్రమదేవా!

జనవాణియె దొరతన మగు
జనవాణిని మీఱి ముందుచన లే దెనియున్
జనవాక్యము కర్తవ్యము
వినుతింగను ప్రభుత కెప్పుడు విక్రమదేవా!

పదవులకుఁ బ్రాఁకులాడెడు
పదయూత్కుఁడు ప్రజలకష్ట మరయం డెప్పుడున్,
పదవులఁ గోరఁడు సదయుఁడు
విదితం బిది యెల్లయెడల విక్రమదేవా!

సభలనుచును సంఘంబని
రభసంబున ధనములాగి, ప్రజలొద్ద సదా
శుభములు గూర్చక కుజనుఁడు
విభుతను దానొందఁజూచు విక్రమదేవా!

బూటకములాడి ప్రజలను
ఓటులకై బుజ్జగించి యొంది పదంబున్
టాటోటుచేసి వారల
వేఁటాడును కుజనుఁడౌర! విక్రమదేవా!

అన్నమునకు నల్లాడెడు
పిన్నలఁబెద్దలను గాంచి పెంచెడు నదియే
యెన్నఁబడు దొరతనంబని
విన్నాణులచేత నెపుడు విక్రమదేవా!

ఏదేశపు వీధులలో
నాదమునకు సంగలార్చు జనములు గలరో
యాదేశవిభుత యెప్పుడో
వేదలచేఁ గూల్పఁబడును విక్రమదేవా!

మనుజునకు రోఁగ నడవఁగ
దినదినమును వలయుకట్టి దినుసుల నెల్లన్
మనసుగల ప్రభుత తప్పక
వినిమయముగ సేయవలయు విక్రమదేవా!

కులముల పేరిట నెవ్వఁడు
కలుకంగాఁజూచు; వాఁడె కూలంబడుఁజూ!
కులతోత్త్వరహితుఁ డొక్కఁడె
వెలుఁగొందును దేశమందు విక్రమదేవా!

ప్రాచ్యమగు చదువునేర్చియు
ఉద్యోగంబనెడు పేర నొరులకు సేవన్
సద్యఃఫలాశఁ జేసెడు
విద్యాధికు మెచ్చరాదు విక్రమదేవా!

తిరియుట మరణముకంటెను
వరమని తామాత్మనెఱిఁగి పండితవర్యుల్
కరినసమొ వర్తకంబునో
వెరవునఁ జేకొంటమొప్పు విక్రమదేవా!

సింగారము గల యువతికి
బంగారపు నగలతోడఁ బనిలేదయ్యా!

మంగళముపోలు యువతికి
వెంగళ్ళు బిడ నేల నగలు విక్రమదేవా !

సంగీతము సాహిత్యము
సాంగముగా నేర్చినట్టి సత్కవి యొప్పున్
భంగములు చెందకుండఁగ
జెంగలఁబోవాడి బ్రతుకు విక్రమదేవా !

తెలివెంతయున్న నేమగు
నిలఁబడవలె ధనికునొద్ద నిర్ధనుఁడకటా !
నిలువెల్లఁ జెమటపట్టఁగ
వెలవెలనగు మోముతోడ విక్రమదేవా !

ధనవంతుఁడు తనయూరనె
కొనియాడఁగఁ బడునుగాని కోవిదుఁడెందున్
గొనియాడఁ బడునుగావున
వినుతింపఁగ వలయువాని విక్రమదేవా !

ధనమూలము జగమగుటను
ధనమార్జన చేయుశక్తి తప్పకవలయున్
ధనహీను తెలివితేటలు
విని కని మెచ్చరు కదన్న విక్రమదేవా!

మరియాదకుఁ బడిచచ్చెడి
నరులకు నన్నంబులేదు నటనాన్వితులై
తిరిగెడువారికి నన్నము
విరించి యిడుటెంతవింత విక్రమదేవా !

పరమార్థము నర్థించెను
పరకవి పొగడంగ సుమ్ము వందివిధానన్
నరమాత్రుండైన వానిని
నెరవరియగు నిన్నుఁబోలె విక్రమదేవా!

కొలనులలోఁ గాల్వలలో
మలముల విసర్జించునట్టి మనుజాధములన్
నిలువునఁ జీల్చిన శిక్షను
వెల హెచ్చును కీర్తి హెచ్చు విక్రమదేవా!

సైరికుఁడె సకల జీవుల
ధారణ కాధారమగుటఁ దత్సైరికునిన్
గారించెడు నుద్యోగులఁ
జేరుంచక మాపవలయు విక్రమదేవా!

వరిచేలు పండి వ్రాలుట
పరికించుటకంటె వేఱె భాగ్యము గలదా!
వరిచేలె కావ్యసృష్టికి
నిరవగు సామగ్రి సుమ్ము విక్రమదేవా!

మరణమున కెవఁడు వెఱవఁడొ
దురమున జయమొందు నతఁడె దోర్బలశక్తిన్
మరణమున వెఱచునాతఁడు
పెరటింటనె క్రుళ్ళిచచ్చుఁ; విక్రమదేవా!

పనిలేక దారిబత్తెముఁ
గొనఁదిరిగెడు మంత్రులను గొబ్బున జనముల్

గనిపట్టి కూలఁద్రోతురు
వెనుకటి పదవాసఁజేయ విక్రమదేవా!

అధికారులతోఁ బ్రాపక
మధికముగాఁ గలదటంచు నాడుచుఁ బ్రజలన్
ఉదధిని ముంచెడు వారల
విధిగా శిక్షింపవలయు విక్రిమదేవా!

మోఁకాలు దిగని పంచెను
లోకుల వంచింపఁదాల్చు లోభులకగునా?
లోకైకనాయకుండు వి
వేకియునగుఁ గాంధిసాటి విక్రిమదేవా!

చెల్లుబడి కలిగియుండియుఁ
బ్రల్లదములు పలుకకుండు ప్రజ్ఞాధనులన్
ఎల్లెడలను బూజింతురు
భిల్లాదులు గూడవేడ్క విక్రమదేవా!

తనభూమియుఁ దనవేషము
తనభాషయు మిన్నలనుచుఁ దలఁచెడు వాఁడే
గణనీయదేశభక్తుఁడు
వినసొంపగు వానిచరిత విక్రమదేవా!

పగ తగ నణఁచిన మనుజుఁడు
జగతీతలమందుఁ దాను జయమును గాంచున్
పగ తగ నణఁచని మనుజుఁడు
విగతాసుండగును వేగ విక్రిమదేవా!

గుణ కర్మంబులఁ బట్టియె
కనుఁగొన వర్ణములు గలిగెఁ గావున విబుధుల్
గుణవంతుఁడె సత్కులుఁడని
వినయంబున మ్రొక్క వలెను విక్రమదేవా!

పురుషులతోఁ దుల్యంబుగ
గఱితలకును హక్కు గలుగు కాలమునందే
సురిచిరమై కాఁపురమున
విరఁజిమ్మఁగఁ బలును గళలు విక్రమదేవా!

హరిపూజ యతిథిపూజయు
సరసాలాపిని సుగృహము శాస్త్రజ్ఞసుతుల్
వరవుళ్ళు వలయు ధనమును
వెరఁగుగఁ గలవాఁడె సుకృతి విక్రమదేవా!

నెఱికురులును జిఱునవ్వును
గరువపుఁ జందమ్ము గలిగి కలకలలాడే
గఱితలు గల సౌధమ్ములు
విరఁజిమ్మును శోభనములు విక్రమదేవా!

ఇంటికి నందము పిల్లలు
కంటికి నందమ్ము సుమ్ము కాటుక యిమచే
పంటికి నందము తెలుపే
వింటకు నందమ్ము గీతి విక్రమదేవా!

కోడండ్రఁ గూఁతులట్టులు
చూడంగల యత్తలకును సుఖములు పలు చే

కూడును గావునఁ బ్రేముడి
వీడక యట్టు చూడవలయు విక్రమదేవా!

కొడుకులకును కూఁతులకును
విడిముడి సమభాగ మొసఁగు విధమున ప్రభువుల్
వడి శాసనంబు చేసిన
బెడదలు పెంపొండ నాఁగు విక్రమదేవా!

వాఁడియుఁ బంటయుఁ గలిగిన
వాఁడే ధనవంతుఁడయ్యా వసుధాస్థలిలోఁ
బాఁడికిఁ బంటకు నోములను
వేఁడుటయే లేక బ్రతుకు విక్రమదేవా!

కొని తినెడు కూరగాయలు
కొని త్రావెడు పాలు నద్దెకొంపను సతమున్
కని సంతసించువారలు
వినుతికిఁ బాత్రములుగారు విక్రమదేవా!

తన పెరటి కూరగాయలు
తన యావుల పాలుపెరుఁగు తనదగు నింటన్
తిని త్రావి తనియువాఁడే
వినుతింపందగిన వాఁడు విక్రమదేవా!

పుట్టుకయే గరువమునకుఁ
బుట్టిల్లని తలఁపరాదు పుట్టదె జలధిన్
గిట్టించు కాలకూటము
బెట్టిదమగు వెట్టతోడ విక్రమదేవా!

నోరెఱుఁగని పసిపాపల
గారామున బుద్ధిగఱపఁగావలెఁ గానీ
కారాలును మిరియాలును
పేరొందఁగ నూఱరాదు విక్రమదేవా!

పరధనముల కాసింపక
పరకాంతలఁ దల్లులట్లు పరికించి మదిన్
తిరిగెడు నాతఁడె సత్కవి
విరివిగ స్తుతియింతు(రి) వాని విక్రమదేవా!

అదురును బెదురును గాంచక
కుదురుగ బ్రతుకంగవచ్చుఁ గువలయమందున్
పదిమందికి నోడఁబాటగు
విధమునఁ జరియించునతఁడు విక్రమదేవా!

ధనమున్న లేక యున్నను
మనమునఁ బరితృప్తియున్న మనుజుఁడె ధనియౌ
ధనముండి తృప్తిగలుగమి
వినఁబడుగా లేమి యంచు విక్రమదేవా!

పరమాణుశక్తి గాంచిన
పరమార్థము జనుల జంపఁ బాల్పడుటౌకో
పరమాణురూపుఁ గృష్ణుని
వెరవునఁ గనుఁగొనుటగాని విక్రమదేవా!

పదముల కర్థము భావము
కొదుకక తాఁ జెప్పినంత కోవిదుఁడగునా

మదిఁ గసికరంబు చూపని
విదితాత్ముల మెత్తు రెవరు విక్రమదేవా!

చమ వెంత కలిగియుండిన
సదయాత్ముఁడు కానివాఁడు జనుఁడనఁబడు నే
హృదయంబు లేక పదుగుర
బెదరించెడువాఁడు పశువు విక్రమదేవా!

కాలము విలువను దెలిసిన
పాలకు పరిపాలనమున భద్రము లొదవున్
కాలంబు విలువ నెఱుఁగని
బేలను దెగనాడు జనము విక్రమదేవా!

జననివలె జనుల దుఃఖము
కనిపాపఁగ నెంచువాఁడె కాంచు యశంబున్
జనతాదుఃఖము వాపని
పెనుపరితన మేటికయ్య విక్రమదేవా!

మృత్యువువలె భీకరమై
నిత్యము దుర్బుద్ధితోడ నెగడెడు ప్రభుతన్
సత్యాగ్రహ సాధనమున
భృత్యుండును గూడఁ గెలుచు విక్రమదేవా!

తన నమ్మిన సత్యార్థము
తనువుండినయంతదాఁక ధైర్యముతోడన్
జనములకు వినుచు నాతఁడు
పెనుపొందును విజయమొందు విక్రమదేవా!

హింధూశబ్దము కర్థము
ఎంచ సహింసాపరుఁడగు టెఱిఁగిన యతఁడే
యందఱను జూచి తనవలె
వీందయి సత్కీర్తి గాంచు విక్రమదేవా!

ఏసుక్రీస్తు విధంబున
ఈసును విడనాడి నతఁడె యెల్లెడ జయమున్
చేసేతగాంచి ప్రజలను
వేసరకుండంగఁ గాచు విక్రమదేవా!

పరమార్థచింత యుండిన
పరమాత్ముని మనసుసందె పరికింప నగున్
గుఱుతెఱిఁగి కాంచువారలు
విరజాజిని తేఁటులట్లు విక్రమదేవా!

సమయోచిత చాతుర్యము
అమలినమతిఁ జూపువారికగు గార్యంబుల్
సమయోచిత చాతుర్యము
విమతులకలవడుట యరిది విక్రమదేవా!

ఏ దేశపు విద్యార్థుల
కాదేశపు భాషలోనె యఖిలార్థంబుల్
ఆదేశికులే కఱపినఁ
బేదఱికపు భావమడఁగు విక్రమదేవా!

పనిలేక యొరుల యింటికిఁ
జనరా దెన్నండు గూడఁ జనవెంతున్నన్

వికటానిదొసఁగు మాటలు
వినఁజేయఁగరాదు సుమ్ము విక్రమదేవా!

ఖన్నెజ్ఞఁబడినఁ గానీ
కన్నెజ్ఞఁగఁబడినఁగాని కాఋనటంచున్
తెన్నరసి స్వానుభవమున
విన్నాణులు పలుకుచుంద్రు విక్రమదేవా!

కృతిపతి యెవ్వండగునో
క్షితిపై నాతండె బ్రతుకు స్థిరతర కీర్తిన్
కృతిపతులు కాని వారల
పితరులు తరియింపరయ్య విక్రమదేవా!

సానం బెట్టిన రత్నము
దానము నొనరించి నట్టి దాతయు కృశతన్
బూనియె జగతీ స్థలమున
వీనున్ మిగులంగలారు విక్రమదేవా!

చనినారెందఱో రాజులు
చనె నెన్నియొ రాజ్యములును క్షణకాలములో
నినుఁబోలెఁ గీర్తిఁగాంచిన
వినయాన్వితు లరుదుగాని విక్రమదేవా!

ఆఱింటిఁ గెలిచి యేడిటిఁ
జేరంగానీక దరికిఁ జిత్తమునందున్
శ్రీరాము నిలిపి కొలుచుట
వేరలు నీ సములు గారు విక్రమదేవా!

ఎంతటి శత్రువునైనను
శాంతముతోఁ బలుకరించి సాయంబిడఁగా
స్వాంతమునఁ దలఁచుచుందువు
వింతగదా నీదుచరిత విక్రమదేవా!

చాప్రిచాలని బట్టను
వాలాయము దాల్చి నీవు పరిభూతాగరిమన్
లీలకునైనను జూపక
హేలవముగఁ గంటి సిరిని విక్రమదేవా!

చిఱుతిండులు తిననొల్లక
మెఱచిని భుజియింపఁబోక యిహసౌఖ్యంబుల్
పోరపాటునైనఁ గోరక
విరచింతువు సుకృతులెన్నొ విక్రమదేవా!

ఏనుఁగులును గుఱ్ఱములును
మానితయానములు నున్న మక్కువ నెపుడున్
వానిపయి నరుగ నొల్లవు
వేనికిఁ గల దీనిరీహ విక్రమదేవా!

కవివై విద్వాంసుఁడవై
భువికిని నాయకుఁడ వగుచు భూపతులందున్
అవునసెడి రాజపీవని
వివరింపం బడితివయ్య విక్రమదేవా!

విజయమ్ము విశ్వదాతా!
విజయమ్ము కళాప్రపూర్ణ! విజయము సుకవీ!

విజయమ్మగు తెలుఁగు రాజ్ఞీత!
విజయమ్ము మహానుభావ! విక్రమదేవా!

అష్టోత్తర శతముల్ సం
తుష్టిని నీకొసఁగినాఁడ, తుహినాంశురవుల్
సృష్టిఁ గలయంతకాలము
విష్టపమున నీవు నిలువ; విక్రమదేవా!

కవిరాజు త్వదీయాస్థా
నవరుఁడు పెనుమెచ్చు సత్యనారాయణ రా
జవు నన సుకవులు ప్రజకై
వివరించి లిఖించె దీని విక్రమదేవా!

దశరథసుతభక్తా! ధర్మచింతానుసక్తా!
విశదవిభవకాశీ! విశ్వకళ్యాణరాశీ!
అశమితహితకారీ! ఆర్యమార్గానుసారీ!
నిశితమతివిభాసీ! నిత్యసంపద్విలాసీ!

*
* *

జ్ఞానాంజలి.

శ్రీ జయపుర రాజ్య రమా
రాజత్ప్రతిభావిశేష రంజితచరితా!
ధీజన వందిత పండిత
రాజనుతా! రామకృష్ణ ప్రస్తుతకృష్ణా!

అఖిల లోకవాసుఁ డైనట్టి శ్రీకృష్ణు
భక్తిఁ మ్రొక్కి నరుఁడు ముక్తిఁ గాంచు
మూఢమతులు దీని మూలంబు దెలియరు
కలిత దివ్యతేజ! తెలుఁగురాజ!

ఆలిమాట విన్న నధ్వాన మగునెల్ల
నాలిమాట వినమి నంతెయగును
గాన మనుజుఁడేమి కావింపఁగాలేఁడు
కలిత దివ్యతేజ! తెలుఁగురాజ!

లోకమెల్ల నుత్త కాకుల మూఁకరా
లోకమునకు నెపుడు లొంగబోకు
లొంగి తిరుగు మెపుడు లోకేశునకు నీవు
కలిత దివ్యతేజ! తెలుఁగురాజ!

జగతిలోన నున్న జాతుల నన్నింటి
నమ్మవచ్చుఁ గాని నమ్మరాదు
కూటసాక్ష్య మిచ్చు కూళజాతిని భీతి ॥క॥

వృత్తిలేకయున్న రిత్తగా నుండుము
స్త్రీదరికి నెప్డు వెడలఁబోకు
పాపబోధచేసి బ్రతుకంగ నేలరా ॥క॥

భరతదేశమందు భార్యతా భర్తకు
యంత్రిమట్టు లుండె నంతెగాని
కష్టసుఖములందు గాదయాసాఁబాలు ॥క॥

మంచివారలైన మంత్రుల చుట్టును
జెడ్డవారలెప్డుఁ జేరియుంద్రు
మావిచెట్టుచుట్టు మలయు కంచెలు వోలె ॥క॥

ఎంతధనము కలిగి యొసఁగునో మనుజుండు
అంతమంది యుసురు లతఁడు దీసెఁ
జిన్నచేఁపలెన్నొ చెడఁబెద్ద దగుచేఁప ॥క॥

కవులు పడెడు శ్రమము కవులకే తెలియును
గవులుగానివారి కవగతంబె ?
బిడ్డగనెడుబాధ గొడ్డురా లెఱుఁగునా ? ॥క॥

చెమటయూడ్చి రైతు చేలను బండింపఁ
జూచుచుంద్రు దొరలు చూఱఁగొనఁగఁ
దేంట్లు తేనెఁగూర్పఁ దినఁజూచు నెలుఁగులు ॥క॥

స్త్రీల బుద్ధులెఱిఁగి స్త్రీలను మెప్పింప
రతిరహస్యకర్త చతురుఁడగునె ?
పతుల కాళ్ళకెప్డు బందాలురా స్త్రీలు ॥క॥

కోరికత్న మెప్పునుఁ గోనువారి వెదకదు
కోనెడువాఁడె వెదకుఁ గోరిదాని
గొప్పవారిఁజేరి కొల్తురా రీతిని ॥క॥

పనికిరానివాఁడె పట్టభద్రుండగుఁ
బూర్వపుణ్యమున్నఁ బుడమియందు
దిబ్బమీఁది రాయి దేవుండు గాఁడొకో ॥క॥

వస్త్రవాహనముల భార్యల బిడ్డలఁ
జూచిసరులు మురియు చంద్రుగాని
చూప్ర కందరాని సూక్ష్మునిఁ గనలేరు ॥క॥

వేష భాషలేల వెలుఁగొందు జ్ఞానికి
వేషభాషలకుగు వెఱ్ఱివాఁడు
పరమ హంసయేమి పడసెరా వేషాలు ॥క॥

ధరను గల్గుజనులు తనడబ్బు వల్లనే
బ్రతుకుచుండి రనుచు బావురుండు
జంతుజాల మెవఁడు సాఁకుచు నుండెరా ॥క॥

వెఱ్ఱివానివోలె వెలుఁగొందు సుజ్ఞాని
బాలునట్లు తిరుగు బాటలందు
గాలిసోఁకినట్లు గంతుల నిడుచుండు ॥క॥

ఇతరు దయనుగోరు నతనికి భయముండు
స్వేచ్ఛతోడ బ్రతికి చెలఁగరాదె ?
యితరు నేల కొలువ నీశ్వరుఁడావాఁడు ॥క॥

నీముదోషమెఱుఁగ నెగడీన పిమ్మట
నెదిరిదోషమున్న నెంచుమి మీరాప్త
దోషరహితుఁడొక్క- తోయజాక్షుఁ డనుమ్ము ॥క॥

పెద్దవారమంచు విఱ్ఱవీఁగుచునుంద్రు
పెద్దపదవిగలుగు పెద్దలెల్లఁ
బ్రజల సేవచేయు వాఁడొక్కఁడే పెద్ద ॥క॥

తనదుబాగుఁగోరి తత్త్వంబుఁబోధించు
గురువు తిట్టవచ్చుఁ గొట్టవచ్చుఁ
దల్లిబుగ్గగిల్లి త్రాగింపదా యుగ్గు ॥క॥

ఒకరిమెచ్చుఁగోరి యొనరింపకేపని
నాత్మమెచ్చుకొన్న దాచరింపు
మాత్మసాక్షికన్న నన్యంబులేదురా ॥క॥

మేడలందునున్న మేలైన గుణమేమి ?
గుడిసెలందె నీతి గుదిరియుండుఁ
బేరుపెద్దదైన వెలుఁగుండఁగాఁబోదు ॥క॥

జ్ఞానియెప్పుడు దన్ను జ్ఞానిగాఁ దలఁపఁడు
చిన్నవానికన్నఁ జిన్ననును
అందుఁగలుగుమర్మ మారసి తిరుగుమా ॥క॥

ఉర్వినొకఁడు నీకు నుపకారమొనరింపఁ
జచ్చుదాఁకవాని జపము సలుపు
చిన్ననాఁటినీరు చెలఁగి క్రొబ్బరియీదె ॥క॥

పంచకావ్యములను పఠియించు మాత్రాన
పండితుం డగుగాఁడు పంచజనుఁడు
భాగవతుఁడైనమన్మ పండితుఁడనఁ నొప్పు ||క||

కోపటించు నెప్పుడు గొనఁబోకుమరువిడి
యప్పుచేసి తినక పప్పుఁగూడు
పగటివేళ నెప్పుడు పన్నుండఁబోకుమీ ||క||

ఏమటివాని చెంత నెఱియంగ నెన్నండు
ప్రల్లదంపుఁ బల్కు పల్కఁబోకు
పల్కబడినచుమన్మ బాగోగు లాడఁగూడు ||క||

పాలికాఁపు వానిఁ బనిచెప్పి కారించి
జీత మిచ్చు వేళఁ జేరఁ జీరి
పిచ్చుకుంచమునను బెట్టకు ధాన్యంబు ||క||

పాలలోన నీళ్ళు పడఁబోసి యొరులకు
నమ్మఁబోకు మయ్య నమ్మ రెవరుఁ
బిల్లి కనులుమూసి పీల్చిన నేమాయె ||క||

పంచముండు వాఁడు పచ్చితురక వీఁడు
అనెడు భేదబుద్ధి నరయఁబోకు
మనుజులెల్ల విష్ణు తనయులే యగుఁజుమీ ||క||

జీవహింస యన్నఁ జేపల మృగములఁ
దినుచు నుంటగాదు దీనజనుల
కొప్పి యిచ్చి వారి నణఁచుటయౌచుమీ ||క||

న్గాలు వేదములను నమలి గ్రంథంగ వచ్చు
శాస్త్రజాలమెల్లఁ జదువ వచ్చుఁ
గల్లలాడకుండ వెళ్ళుటే కష్టంబు ॥క॥

జగతిలోన నున్న జనుల చుట్టరికంబు
ప్రేమవల్లఁ గాదె పెంపుసెందుఁ
ప్రేమలేకయున్న వేఱేమి లేదురా ॥క॥

తెలిసినట్టి నరుని దెలియఁ జెప్పఁగ వలె
మూర్ఖునకును నేల బోధచేయ
దృష్టియున్నవాఁడె దీపంబుగాంక్షించు ॥క॥

పరుల ధనము విద్య పరికించి యెన్నండు
నీను చెందకయ్య యించుకైన
నీకు లేనిదాని నిందింపఁ బోకుమీ ॥క॥

పిన్నతనమునందె పెండ్లాడఁ బోకుమా
విద్యనాశమొందు విఱుగు గుణము
గుణము విఱిగెనేని గూర్పఁగారాదురా ॥క॥

ఎల్ల వేళలందు నీవు సంతోషాన
నగు మొగంబుతోడ నెగడవలయు
సంతసంబె సుమ్ము సద్బ్రహ్మరూపంబు ॥క॥

చాకివాని ఋణము లోకంబులోవేఁడు
దీర్చలేఁడుగానఁ దిట్టకతనిఁ
జాకి లేక యున్నఁ జాకిరీకెవఁడురా ? ॥క॥

కడుపులోనఁ బెట్టి కాపాడి పిమ్మటఁ
జనువుసంధ్యలిచ్చి సాఁకు నట్టి
తల్లికంటె వేఱు దైవంబులేదురా ॥క॥

సత్యనిత్యమీవు సల్పఁ జాలుదువేని
రాజ్యమేల నీకు పూజ్యమేల ?
కవులు లేని జగము గాదొకో గ్రుడ్డిది ॥క॥

భరతదేశమందుఁ బరఁగిన పండితుల్
సహనబుద్ధి లేక సంచరింత్రు
సహనబుద్ధి లేని సంసారమించునా ॥క॥

పాఠశాలలందుఁ బఠియించు వేళలఁ
పిల్లవాండ్రు సలుపు నల్లరులకు
గురువు లెపుడు దాము గోపింపఁగారాదు ॥క॥

గురుని గాంచి నంత గొణఁగకు లోలోన
గురుఁడు గాఁడె బ్రతుకుఁ దెరువుచూపు
జ్ఞానదీప మిడెడు సద్గురు మ్రొక్కురా ॥క॥

కులముచేత నేను గొప్పవాఁడ నటంచుఁ
బొంగఁ బోకు మెపుడు కుంగి పోదు
గొప్పవారికెల్ల గొప్పవాఁడీశుండు ॥క॥

ఆత్మదేశమందు నాత్మీయ భాషపై
భక్తిశ్రద్ధలుంచ వలయునయ్య
దేశసేవ మించు దీక్షయొక్కటి లేదు ॥క॥

అన్యకాంత నెపుడు నరయకు కన్నెత్తి
యన్య ధనము కెపుడు నాశపడకు
ఆశలేనివాఁడె త్యాగి సుజ్ఞానియు ॥క॥

అన్నదమ్ములందు నయినచోఁ బోరాట
కోర్టుకెక్కనెపుడుఁ గోరకన్న
కోర్టుకెక్కి తేని గుల్లయౌ నిల్లిల్లు ॥క॥

పదుగురేగునపుడు పకపకనవ్వకు
బ్రహ్మచర్యమెపుడు వదలఁబోకు
పెండ్లికాకమున్ను వేయకు తమలంబు ॥క॥

చెడితినన్న వేళఁ జేరరుబంధువుల్
చెలిమికాఁడుపోఁచుఁ జేరఁజీరి
చెలిమిమించునట్టి శ్రీలేదుధాత్రిపై. ॥క॥

సృష్టిలోనఁగల్గు చిత్రముల్ పొడఁగాంచి
మూఢజనుఁడు ముదము పొందలేఁడు
తత్త్వమెఱుఁగువాఁడు తన్మయత్వముఁజెందు ॥క॥

పనులుచేయునపుడు బాధలఓర్వరా
తొందరనుఁ జెంది దేని జెఱుపఁబోకు
పేదవానినెపుడు ప్రేమించిచూడురా ॥క॥

ముసలివారిఁగాంచి మొగము చిట్లింపకు
చెడ్డవారితోడఁ జేరఁబోకు
తరుణివచ్చినంత తల్లినిదూఱకు ॥క॥

రాజసేవఁజేసి బ్రతుకంగఁ గోరకు
స్వేచ్ఛతోడ బ్రదుకు వెరవుసూఁడు
ముతకలైన నేఁత ఫుట్టములే గట్టు ॥క॥

సతము లోకమెఱిఁగి చరియించువారికి
గురువుతోడ నేమి ఫలము గలుగు
లోకమెఱిఁగితేని లోటేమిరా నీకు ॥క॥

మింటికెగురు పక్షి నంటి పట్టగవచ్చుఁ
బట్టవచ్చు మత్స్య వ్యాఘ్రములను
బట్టరాదు సుమ్ము పడఁతుల భావంబు ॥క॥

కట్టఁగుడువ నీకుఁ గలిగినం జాలురా
యధిక ధనముకొఱకు నాశపడకు
మధిక సంచయేచ్ఛ యర్హంబు గాదురా ॥క॥

లోభమునకు నెప్పుడు లొంగఁగాఁబోకుము
లోభమునను మించు లొచ్చులేదు
లోభివాని యెఱచి రోయును గాకులు ॥క॥

కామమునకు సతము గాకుమీ యగ్గంబు
కాముకుండు మోక్షగామి కాఁడు
కామమునకు మించు గడిదొంగ లేఁడురా ॥క॥

శ్రద్ధతోడ నీవు చదివెడు వేళను
దిక్కుడుంగములకుఁ దిరుగఁబోకు
దెసలవంకఁ జూడ దీక్షకు భంగమౌ ॥క॥

వింటిమిత్రుఁ గాంచి వికసించుఁ బద్మంబు
చంద్రుఁగాంచి కలువ సంతసించు
మైత్రి గలుగు వారి మాదిరి యిట్లుండు ॥క॥

క్షణములోనఁ బోవు సంక్రాంతి మబ్బుల
ట్లల్పజనుల యుబ్బు లణఁగుచుండు
నల్పబుద్ధివాని కజ్ఞాన మెచ్చురా ॥క॥

ప్రొద్దుపోవకుండ నిద్దుర మేల్కాంచి
నిత్యకృత్యములను నెఱపి పిదప
దేవదేవుపూజ దీక్షతోఁ జేయుమా ॥క॥

పంటిలోన నుండు పలలంబు బాధయు
నింటిలోన నలుపు నింతిపోరు
ననుభవించునాతఁ డవనిపై లేఁడురా ॥క॥

చెడ్డవారిఁ గూడి చెరలాడ కెన్నండు
నిన్నుఁ గూడ నట్లె యెన్నుచుంద్రు
తాటిక్రిందఁ బాలు త్రావినఁ గల్లంద్రు ॥క॥

పదము గణము వెదకి పద్యంబు వ్రాసెడు
వాఁడు సుకవిగాఁడు వసుధయందు
యుద్ధమందుఁ బాఱు యోధుండు యోధుఁడా ॥క॥

చంద్రుఁడొకఁడె చాలు సమయింపఁ జీకటుల్
చుక్కలెన్నియున్న లెక్కయేమి
కులము నుద్ధరించు కొడుకొక్కఁడే చాలు ॥క॥

క్షత్రియందు లేదు కటికి జాతను లేదు
మట్టియందు లేదు మాధవుండు
భావమందె కలఁడు పరికించి చూడురా ॥క॥

అఱుగకున్న వానికన్నంబు విషమగు
జదువకున్న యగును జదువె విషము
ముసలివాని పాల ముద్దియ విషమగు ॥క॥

న్యాయబుద్ధితోడ నార్జించు ధనమది
కొంచెమైనఁగాని కోటిసేయుఁ
గుటిలబుద్ధితోడఁ గూర్పకు ధనమును ॥క॥

కట్టరాదు సుమ్ము కడుపెద్ద లోఁగిలి
పెద్దయెడ్లఁ గూడ విలువరాదు
పెద్దపెదవిదానిఁ బెండ్లాడరాదురా ॥క॥

ఇతర కాంతతోడ నేకాంత మాడకు
పాముతోడ నాడఁ బఱుగులిడకు
పనులు సేయకుండ బద్ధకింపఁగఁబోకు ॥క॥

కొట్టఁబోకు మెప్పుడు మట్టమధ్యాహ్నంబు
మేఁతమేయకుండ మెలఁగు నెడ్లఁ
బసర ముస్సురనినఁ బండదురా భూమి ॥క॥

కులము కులమటంచుఁ గొందఱు మూఢులు
క్రుమ్ములాడుచుంద్రు కులము కొఱకు
గుణము గలిగెనేని కులముతోఁ బనియేమి ॥క॥

విరసుఁడై నవాని వియ్యంబు నందకు
శక్తిమీఱునట్టి సాకె యుడకు
అప్పువాలఁబడ్డ నావల గతిలేదు ॥క॥

పాలిడ కెగఁజేఁపు పసరంబు బాదకు
దానిబిడ్డపాలు డాఁచునట్టి
బిడ్డమీఁదఁ బ్రేమ వేరలకుండదు ॥క॥

చదువుతోడి పాటు సాములు నేర్వఁగా
సాము నేర్వకున్న సాఁగదెపియు
సామువల్లఁ గాదె సాఁకుట దేశంబు ॥క॥

బలము లావు నేల ప్రజ్ఞయే యుండినఁ
గల జగంబు లెల్ల గెలువవచ్చుఁ
జంపె నందజాతిఁ జాణక్యుఁ డొక్కఁడె ॥క॥

తల్లికడుపునుండి తాఁబుట్టునప్పుడు
జ్యేష్ఠుఁడౌచు బుట్ట స్వేచ్ఛ లేదు
స్వేచ్ఛలేని జన్మ చెందఁగా నేలరా ॥క॥

ప్రియునిఁగాంచఁగానె పెలఁదికి డెందంబు
ఆర్ద్రమగునుగాదె హరుసమునను
జంద్రికరము సోఁక స్రవియించు నెలరాయి ॥క॥

క్రూరుఁ డెవ్వఁడేని గొట్టఁగా వచ్చిన
శాంతభావమునన సరిది చెప్పు
శాంతిచేతఁ గాదె జయమొందె క్రైస్తవు ॥క॥

కన్నె సమ్మ్రువాఁడు సన్న మమ్మ్రోడువాఁడు
కన్నగాఁడు మఱియు కటికివాఁడు
నర్వమీఁద జూడ నొక్కటే తెగ సుమీ ॥క॥

పద్యమల్లువాని భావంబు చందంబు
హృద్యమౌచు నున్న నించు కవిత
అర్థమందు దీప్తిఁగంము దీపంబట్లు ॥క॥

సత్కవిత్వ మొకటి సంగీత మొక్కటి
నేర్చుకొన్న రావు నిక్కవముగఁ
బూర్వజన్మ సుకృతముననె యవి లభించు ॥క॥

ఒకని మెప్పుఁగోరి యొనరింపఁగాఁబోఁడు
కావ్యమొక్కటైనఁ గవివరుండు
కోకిలంబు వేనికొఱకు హాయిగఁ బాడు ॥క॥

చాఁపక్రింది నీళ్ళచందాన కాలంబు
తెలియ రాకయుండఁ దిరిగి చనును
గాన వేగిరంబ కావింపు హరిపూజ ॥క॥

ఓపికుండఁగానె యొనరింపు పనులెల్ల
వెనుక నేది కూడ మిణుకలేవు
దీపముండఁగానె దిద్దుకో యిల్లెల్ల ॥క॥

పని యొకండు నీవు పొనరించుటకు మున్నె
చెడకయుండఁ జూచి చేసికొనుము
చేయి కాలినంత జెట్లాకు లేలరా ॥క॥

ఒడికిఁబోవు ముందె పాకాలు వర్జించు
మిల్లు గాలిఁదప్పుచు చల్లార్పఁగా దాలి
నూయి నెవ్వఁడేని దీయఁగా నెంచునా ||క||

పంటిలోన విషము పామున కుండును
గంటిలోన విషము జ్ఞాతికుండు
నొంటినిండ విషమె యుండును ఖలునకు ||క||

తల్లివోలెఁ గాచుఁ దండ్రివోలె హితంబు
గఱపు భార్యవోలెఁ గరఁచు మనసు
యశము నించు వెసల ననిశంబు సద్విద్య ||క||

సభలలోనఁ బలుకు సమయానఁ బురుషుండు
బెదురు నదురులేక వెలుఁగవలయు
నదురు బెదురులున్న నపహాస్య మగుఁజుమీ ||క||

దేశములను దిరిగి దీపించుఁ బురుషుండు;
దీప్తి హానిచెందుఁ దిరిగి వనిత;
దేశమెఱుఁగకున్న ధీ యెట్లు పెంపొందు ||క||

ఖ్యాతిగాంచు నరుఁడు కష్టాల వల్లనె
అఱుగఁదీయ నించు మలయజంబు
పుటము పెట్టుకొలఁది పుత్తడి వెలుఁగొందు ||క||

మానవాళి యెల్ల మాధవుసంతుగా
తలఁచువాఁడె విప్రతల్లజుండు
రణముచేయువాఁడె రాచవాఁడగుఁజుమీ ||క||

రోగమున్న యప్పుడు భోగంబుఁ గోరకు
చిత్తశుద్ధితోడ శివుని గొలుము
ఉత్తచేతితోడ నుద్యోగిఁ జూడకు ॥క॥

ఏటినీటి కెదుర నీదఁగాఁ బోకుము
కూడులేక యింట మాఁకఁబోకు
పాడలేకయున్నఁ బ్రిక్కలెగుర నీకు ॥క॥

సజ్జనులను గూడి సహవాస మొనరింప
వారిగుణము నీకుఁ బట్టువడును
పూలలోని త్రాడు పూలతో వాసించు ॥క॥

చెఱుగు మొలక యెత్త ఛేదింపువెంటనే
వ్రేళ్ళుబాఱు నీకుఁ 'కాళ్లు' చాఁపి
కళ్ళుమిడక యెట్లు నెళ్ళురా గుజ్జంబు ॥క॥

దీక్షలేకయున్నఁ దీఱఁబోదే పని
దీక్షితునినె ప్రోచు దేవుఁడెలమి
దీక్షఁగాదె వ్రాసె దీనిని రెన్నాళ్ళ ॥క॥

సాధువేషమూని సంసారములు గూల్చు
జోగికాళ్ళఁ జేరి భోగవతులు
పొలము లూరులందుఁ బొర్లుదుర్ కుమతులై ॥క॥

అవియె శబ్దములును నవియె భావములైనఁ
బదుగురొక్క కథనె పాడనిమ్ము
కూర్పునేర్పుచేతఁ గ్రొత్తవౌ కావ్యముల్ ॥క॥

పొట్టగడవకున్న ముష్టెత్తు; కాదేని
నిట్ట్రుపాసమేని నెమ్మినుండు
మిల్లడుండఁబోకు మెప్పుడు నత్తింట ||క||

విద్యయున్న నొక్క విప్రుఁడే కాదురా
శూద్రుఁడైనఁగాని శోభఁగాంచు
విదురుఁ డెన్నఁబడుట విద్యచేతనెకదా ||క||

ఎవ్వఁడేని నిన్ను నేదేని యొకమాట
యన్నయట్టు లొక్కఁడనినవెంటఁ
జుట్టు బుట్టు మనక చిఱునవ్వు నవ్వుమీ ||క||

పల్లెటూళ్ళయందు వాసంబు చేయుచో
నజునినైన వాని యబ్బనైన
గూళజనులుపట్టి కోర్టులకెక్కింత్రు ||క||

నగల నాణెములను దగిలించు నన్నాళ్ళె
మగల మగువలెంతో మమతఁగాంత్రు
నిక్కమైనప్రేమ నెలఁతలకుండునా ||క||

ప్రియుఁడు ప్రియము గూర్చి ప్రేమించి తిఁ
కొలఁది నెలఁత మిగుల వలచిపొలచు
వలపు కత్తెగూడు వాఁడెపో ధన్యుండు ||క||

ఆఁడుబిడ్డపుట్ట నంపఱు నిందింత్రు
పుట్టు గుట్టులెల్ల రట్టు పెట్టి
యాఁడుబిడ్డలేని యవతారమున్నదా ||క||

ప్రక్క బక్క రైతు పండించుకొనుచేను
భాగ్యమున్న దంచు బదులు పెట్టి
లాగఁజూడకయ్య దాఁగదు పాపంబు ॥క॥

చంటిబిడ్డ కేఁడు చనియెడుసందాఁక
భార్యతోడ మాఱు పలుకఁబోకు
పచ్చికాయఁగోఱుక భావ్యంబుకాదురా ॥క॥

జూదగానితోడ వాదంబులాడకు
అంకుటాలితోడ బొంకఁబోకు
కత్తితోడసాము గావింపఁబోకుమా ॥క॥

వాయసమ్మునొద్ద వరశౌచభావంబు
తాగుఁబోతునొద్దఁ దత్త్వచింత
పేడివానియొద్ద బీరంబునుండునా ॥క॥

మాటుపెట్టకుండ మందుద్రిమ్మెడుస్త్రీయు
చాటుగోటులేని సానిదియును
హాటుబూటులేని యాంగ్లేయుఁడుండునా ॥క॥

మూలగాలివీవ మునురు తప్పదుసుమ్ము
తుమ్మ రొంపపాలి సొమ్ము సుమ్ము
కొండగాలివీవ కురియదు వర్షంబు ॥క॥

భూమినిచ్చినిన్నుఁ బోషించి నాతని
రామకృష్ణయంచు రాత్రిపవలుఁ
దలఁచుచుండవలయు దైవంబుగానెంచి ॥క॥

భూమినిచ్చువాఁడు పుత్రినిచ్చినవాఁడు
దైవసములటంచుఁ దలఁపవలయు
దాతకన్న వేఱ దైవంబులేఁడురా ॥క॥

గంజిలేకయేడ్చు కాంది శీకులఁగాంచి
జాలిలేక తఱుము క్రూరునకును
గోటులేరులున్న గోటేమిలేదురా ॥క॥

జారకాంతఁగాంచి జారుండుమోహించి
నుగ్గిచిక్కిచచ్చు దిక్కులేక
మంటఁగాంచి భ్రమసి మడియదా శలభంబు ॥క॥

పెండ్లిగాకయున్న వెలయుము వడుగుగాఁ
గులముకొఱఁత దానిఁ గోరఁబోకు
సెంటునందు నుల్లి చేర్చుట తగదురా ॥క॥

బిడ్డలున్నవెనుకఁ బెండ్లాము పోయిన
మాఱుపెండ్లియెప్పుడు కోరరాదు
గోడకిడినయండ యూడక యుండునా ॥క॥

పన్నుమీఁదఁబన్ను బాధించి కట్టుచుఁ
గలధనంబుఁబీల్చి జలగలట్లు
దొరల పొట్టఁబెట్టు దోషులనేమందు ॥క॥

పొత్తములను గూర్చి హత్తించు వేళల
సొమ్మునరిది ప్రేమఁ జూచునెవఁడు
రమణమూర్తి నతనిఁ బ్రణుతించి మ్రొక్కరా

కన్నతల్లి చచ్చెఁ గట్టుచేఁ దలతెగి
కొడుకు చచ్చె విసపుఁ గూడు మెసవి
తల్లిపిల్లలకును దగవిదుఘనమేల ||క||

భక్తిగల్గుటకును వయసుతోఁ బనియేమి ?
భగవదిచ్ఛయున్న భక్తి గలుగు
భక్తికలుగునాఁడు ప్రహ్లాదుఁ డెంతుండె? ||క||

ఎత్తువారి యింట నెనఁగెడు బిడ్డండు
పరిభవంబు సైఁచు వాఁడు గాఁడు
ధ్రువుఁడు చిన్నవాఁడె రోషించె గురులపై ||క||

సౌఖ్యపడుదు మంచు సంసారమునయందుఁ
దలఁచుచుండువారు విరసమతులు
తానమాడ నబ్ధిఁ దరఁగలు తగ్గునా ||క||

పిల్లవాఁడె యైన గొల్లవాఁడైనను
జదివినంత కవిత ముదము గూర్చు
ద్రాక్ష నాల్కసోఁక దివ్వ మూరకుండునా? ||క||

తనదు దేశజనులు దనియని పాండిత్య
గరిమమేల దాని పరువదేల?
తండ్రిఁ బ్రోవనట్టి తనయుండు తనయుఁడా? ||క||

కాసు వీసమీని మోసగాండ్రను గాంచి
మూఢమతులు తలచు మొ్రక్కుచుందు్రు
చలువరాతి కేల చక్కిలిగింతలు? ||క||

ఉష్ణదేశమందు నుండెడి వారలు
బూట్లు తొడుగుకొనఁగ నేల?
ఎండతాఁకు మేను దండిగా మెఱయును ॥క॥

చేత సొమ్ము లేక చేయకు జోరంబు
ఈఁత రాక పోకు మేటి నీటఁ
జేత గాని పనిని జేయకు మెన్నండు ॥క॥

గురుని శిక్ష లేక మెఱయఁడు శిష్యుండు
తెలివి యెంత యుండి తేటపడిన
సానఁ బట్టకుండ సరికాదు రత్నంబు ॥క॥

చాటులంచమిచ్చి యోటర్ల కోసమై
మెంబరగుచు నరుఁడు మెలఁగరాదు
మట్టిబొమ్మ చీరఁ గట్టినఁ బల్కునా ॥క॥

మెంబరయినవాఁడు మెదపక పెదవిని
గూరుచుంటకంటెఁ గొదువలేదు
సిగ్గుచేటుగాదె పగ్గెచాలని పని ॥క॥

ఒకనిక్రింద నుండు నుద్యోగికెన్నండు
స్వేచ్ఛయుండ దెట్టి వేళయందు
స్వేచ్ఛ నిచ్చు కృషిని చేసికో నిరతంబు ॥క॥

సజ్జనుండు తాను జలిపెడు కార్యంబు
నెగ్గకున్న మరల నెగడుచుండు
అదుము కొలఁది బంతి యాకసం బంటదే? ॥క॥

చెడ్డవాఁడు తాను జేసెడు కార్యంబు
నెగ్గకున్న వెంట నేలవంటు
మట్టిముద్దవైన మట్టిలో మన్నాను ॥క॥

శరదృతువునయందు స్వచ్ఛమౌ గగనంబు
సరణిగాఁగ నుంపు జ్ఞానియెడఁద
కాళరాత్రిగాదె కుటిలుల హృదయంబు ॥క॥

గొప్పకులమునందుఁ గుత్సితుండౌ కుజ్జు
పుట్టి పెరుఁగఁబోఁడు పుడమియందుఁ
బద్మరాగఖనిని బ్రభవించునా గాజు? ॥క॥

చదువుకొనెడువానిఁ జదువఁగా నీయక
చెంత కొందఱుండి చెఱుపుచుంద్రు
మేయు ఖరము జెఱుపఁ గూయు గాడిదలట్లు ॥క॥

దేశనాయకుండు తివిరి కాఁ గోరుచోఁ
ద్యాగియౌటకన్న దారిలేదు
త్యాగి యోగులకును భోగుల లెక్కేమి? ॥క॥

భాగ్యవంతుఁ డెప్పుడు పడయంగ నేరఁడు
నిత్యమైన యట్టి సత్యపథము
గొందెనుండు గూబ పొందునే వెలుతురు? ॥క॥

ఒక్కయతని పాటు పెక్కండ్రు తినుచుండ
నెట్లు వృద్ధిఁగాంచు హిందుజాతి?
జెల్లము రవచుట్టు వేలాది చీమలా? ॥క॥

తినఁగఁ దిండి లేక తిప్పలు పడుచుండి
పూర్వవైభవములు పొగడికొండ్రు
చేతగాని వారు నీ! యేమి కర్మమో? ||క||

కాలనియమమునను గమనించు వారికి
రోగమేల వచ్చు రోజు రోజు
నియమహీనునకును భయమొల్ల తప్పురా ||క||

పసులు పంకజములు పరిమిరాజు ఋతువేళఁ
గలియుచుండుఁగాని కర్మమేమొ
కూళజనుల కొక్క వేళని లేదురా ||క||

మాతృభాషయందు మాటాడ నేరని
వానివిద్య యేల జ్ఞానమేల?
యింట గెలువలేక యెటుగెల్చు రచ్చల ||క||

మనుజుఁ డొకఁడు దాను మాటాడు వేళను
నడుమ నింక నొకఁడు నుడువరాదు
వ్రాయువాని కలము పట్టుకోరాదురా? ||క||

తినఁగఁ దిండిలేక కనెదరు బిడ్డలఁ
బందులట్లు జనులు వందలుగను
దిక్కులేక తిరిగి తిరిపెంబు నెత్తుచు ||క||

ఆస్తిలేని మనుజుఁ డధిక సంతానంబు
కనుటకంటె నూరకొనుట మేలు
బలుసుకూర దినుచు బ్రతుకువారుందురా? ||క||

హిందు దేశమందు హీనులై బ్రతికెడు
ఒక్కవాడు సంతు పడయకుండఁ
దెలిసినంత పట్టు తెలుపుచుండిరుగరా ॥క॥

పొట్టకేమి లేక వట్టివేదాంతముల్
చెప్పికొంచుఁ దిరుగు చెడ్డజనులఁ
భ్రష్టులైనవారు దండింప వలయురా ॥క॥

ఘనుఁడు పలుకు వేళఁ గావింత్రు నీచులు
శుష్కవాదములను జోద్యమేమొ
జంగమయ్యఁగాంచి శ్వానంబు లఱవవా ॥క॥

కూడుగుడ్డకేని కొఱగాని చదువులు
చదువనేల? బడికిఁ జనఁగనేల
కాళ్ళుపిసికియేని కాసునార్జింపుమా ॥క॥

కర్మచేఁత బ్రహ్మ గావించు సృష్టిని
విష్ణువూనె నెన్నొ వేషములను
కర్మవిడిచిపెట్టఁ గాదురా యేరికి ॥క॥

ముక్కుమూసికొంట మోఱకుఁ దనమురా
ముక్కుమూఁత నేమి మోక్షమబ్బు
తపసుచేఁత గూడఁ దానగు కర్మంబు ॥క॥

గీతయెల్ల నీవు గిలకొట్టి చూడుమా
కర్మయోగమునకె ఘనత హెచ్చు
కర్మలేకయున్నఁ గాదురా యేదియు ॥క॥

అర్జునుండు శంకనందిన సమయాన
నేమి బోధచేసెం గృష్ణమూర్తి
కర్మయోగమెకాదె కావించె గీతల ॥క॥

పుట్టినట్టిచోట నిట్టంగావలెనను
చెడ్డతలఁపు నెపుడు చెందకన్న!
దినము గడచుచోటె జననభూమని యెంచు ॥క॥

ఇంగిలీషువార లెచ్చటఁబుట్టిరి?
యేలలేదె మనదు హిందుభూమి?
సౌఖ్యమున్నచోటె జన్మభూమగుఁజుమీ ॥క॥

నీచవృత్తి నెపుడు నెగడఁగాఁ బోకుము
పెద్దచూపె లోనఁబెట్టుకొనుము
సింహ మెప్పుడేని జింకలఁ జీల్చునా? ॥క॥

గుఱ్ఱిడిగవ్వయైన గడ్డిపోఁచైనను
విడువకుండ ధనము పెంచవలయు
క్షణముగూడ విడక చదువఁగా వలయును ॥క॥

రాజపుత్రుఁడౌచు రాణించు నాతఁడు
దైన్యవృత్తిలేక తనరవలయు
దైన్యవృత్తియున్న ధరణీశుఁ డెట్లౌను ॥క॥

పల్లెపల్లెయందుఁ బంచాయతులు పెట్టి
మనల మనమె యేలికొనఁగవలయు
సఖ్యపడిన జనులు సాగని దేముండు? ॥క॥

కృషిని మించునట్టి వృత్తియొక్కఁడు లేదు
కృషికువల్లఁగాదె యెల్లజనులు
కుడువఁగూడుఁ గట్టగుడ్డలు గాంతురు ||క||

లంచమడిగి జనుల వంచింపఁ బోకుమీ
లంచగాఁడు మఱియు రంకులాఁడు
జాతినొక్కటంచుఁ జాటింత్రు మానవుల్ ||క||

కూలద్రోయకున్న ఘోషాయటంచును
జీఁకటిండ్లమూల స్త్రీలనెపుడు
గడ్డిగాదె లనెడు కథలుండ వప్పుడు ||క||

నగలకొఱకు ధనము తగలఁబెట్టఁగరాదు
తగవులకును గాలు ద్రవ్వరాదు
ఇచ్చివగవరాదు తృణమాత్రమైనను ||క||

మెచ్చఁగోరి యెపుడు మేలుచేయఁగరాదు
పొగడికలకు నెపుడు పొంగరాదు
కుడిచియింట నరక కూర్చుండఁగారాదు ||క||

విడువఁబోక జలము విఱిగిన ప్రేలిపైఁ
దీపిమాటలాడు దేబె గనకు
కంచుగరుడసేవ గావింపగానేల ||క||

మీసములనుబట్టి మెలివెట్టఁగారాదు
తగని వేషములను దాల్పరాదు
రాజరాజు చెలిమి రాణింపఁ గాఁబోదు ||క||

పుట్టినింటఁ బడతి యట్టె యుండఁగరాదు
గుట్టు నెప్పుడు బైటఁబెట్టరాదు
పుట్టలోనఁగఱ్ఱ పెట్టిపొడువరాదు ॥క॥

పయనమందు డబ్బు పైనిడిపోరాదు
శయనమందు గొడవ సలుపరాదు
అయనమందు నొకఁడె యరుగఁగా రాదురా ॥క॥

శత్రువలఁతియైన క్షమియింపఁగారాదు
ఏమిచేయునంచు నెంచరాదు
పాముపిల్లయంచుఁ బాలిడి పెంతురా ॥క॥

తప్పుపని యొకండు తాఁజేసి లోకులు
చెప్పికొనక యుండఁ జేయుటెట్లు ?
లోకములను మాయ మూఁకుడుకల్గునా? ॥క॥

క్షుద్రుఁడైనవాఁడు క్షుద్బాధ నేడ్చిన
బట్టెఁడన్నమేని పెట్టఁబోరు
కుక్క యేడ్చెనేని మిక్కిలి పెట్టరు ॥క॥

ప్రబలుఁడైనవాని బ్రతిమాలి బ్రతిమాలి
విందులాచరింత్రు వివిధగతుల
మావటీఁడు గజముఁ బ్రోవఁడే బ్రతిమాలి ॥క॥

కాముకునకు సిగ్గు కాంచనార్థికి దయ
కలికమునకునైనఁ గానరావు
చదువు గోరువాఁడు సౌఖ్యంబుగోరఁడు ॥క॥

కడుపునిండ నిడక పడఁదన్ని వాజిని
బండి తోలువాని బట్టితెచ్చి
కండె తుండెములుగ ఖండించఁగావలె ||క||

అధికమైనపజ్ఞ యమరిన మనుజుండు
అణఁగి మణఁగి యుండు నవనియందు
పండినట్టివెన్ను పైకుండఁగాఁ బోదు ||క||

చేనుపండుచుంచుఁ జేయకు మప్పును
దానికీకు ముప్పు దాఁపరించు
మెఱపుచూచి చెఱువు చెఱుపంగవచ్చునా ||క||

మాఁడిమాఁడి చెట్టు నీడలిచ్చెడునట్లు
నీళ్ళ నిచ్చునట్లు నీరదములు
ఘనులు మేళ్ళుతాము గావింతు రొరులకు ||క||

ఇంటికేఁగఁ గానె యిల్లాలు తినుటకుఁ
బెట్టకున్న దానిఁ గొట్టువార
లెట్టి జన్మమెత్తి యేపాట్లు పడుదురో ||క||

అధికభోజనంబు నాచరింపఁగరాదు
అధిక సంగమంబు ననువుగాదు
అధిక నీరపానమైనఁగూడదు సుమ్ము ||క||

మొదలు చెడ్డబేర మొదవింపఁగారాదు
తెలియనట్టి పనిని దెలుపరాదు
తన్నుమాలినట్టి ధర్మంబు గూడదు ||క||

సాహసంబు లేక సాగదే కార్యంబు
సాహసికుని మించు శక్తి లేదు
సాహసానఁ బెత చంపదే క్రొంగసు ||క||

ఇష్టమానసముల నెసఁగఁ జేసెనేని
స్వర్గలోక మగును జంతువులకుఁ
దగవు లాడువేళ తప్పక ప్రయాసంబు ||క||

ఇంగ్లీషువారి యత్నంబులన్నియుఁ
జేయఁగలుగునాఁడె చేయవలయు
నాత్మదేశమేలు నట్టియత్నంబులు ||క||

ఆంగ్లజాతిఁగాంచి యాదరించినట్టి
కార్యజాతమెంతో కలదు మనకుఁ
దెలిసి తిరుగవలయుఁ దెల్లంబుగా దాని ||క||

పూర్వ గౌరవంబు పొగడుక ప్రీతికొను
నట్టివాఁడు వట్టి మట్టిబొమ్మ
వత్త గొప్పఁజెప్పు బండిత బ్రతుకింపుఁ ||క||

పిలువనట్టిపనికి వెడలఁగారాదురా
చెప్పనట్టిపనిని జేయరాదు
కొఱవితోడఁ దలను గోఁకికోఁదీఱదు ||క||

నిలిపియుంచరాదు మలమూత్రముల నెప్డు
జబ్బులెన్నొ దానఁ బ్రబ్బుచుండు
నభిఘురించకుండ నన్నంబు దినరాదు ||క||

భరతదేశమందుఁ బండెడు ధాన్యముల్
పెక్కులుండఁగాను వెఱ్ఱిజనము
తురకకూడు కొఱకుఁ బరువుల నెత్తును ॥క॥

పట్టుపలుకు వీడ భావ్యంబు గాదురా
పట్టుపలనుగాదె వ్రాసినావు
రెండునాళ్ళలోన పండిసీశతకంబు ॥క॥

చాకుముక్కయైన సల్పనేరని వాఁడు
ఖడ్గతలంబులేలు కాంక్షనుండు
ఉట్టి కెగురలేక యుప్పరం బెగురునే ॥క॥

శుభ్రమైన గుడము శోభిల్లుచుండఁగాఁ
జాకు పంచదార వాడ నేల
భార్యకన్నఁ బరపుఁ బడఁతియే రుచిగదా ॥క॥

స్నానమాచరింప చన్నీళ్ళతోడనే
పచ్చికూర తినఁగ భద్రమగును
కాయగూరలందుఁ గలదురా బలమెంతో ॥క॥

పచ్చిపాల యందె బలమెచ్చుగా నుండుఁ
బుచ్చుకొనుట లెస్స పచ్చిపాలు
నేయికన్న వెన్న నిజముగా బలమిచ్చు ॥క॥

కూరలందు మిగులఁ గారంబు గూడదు
పులుసు మిగుల వాడఁ బొలుపు తగ్గుఁ
దీపి యందె మిగులఁ దేజంబు గలదురా ॥క॥

తెలుఁగుబాసు తిరుగ మరచిపోవుచున్నారు
కాఫి టీయుఁ ద్రాగి [illegible]
పేఁడి నీళ్ళ చల్లు [illegible] ||క||

పథ్యమును చుం. పేజు [illegible] పండ్లు లేక
వలయునంత తినుచు పథ్యమును
పథ్యముగును [illegible] ||క||

కూరను లేక యింట మాఁడుచుండుట కంటె
వలసపోయినైన బ్రతుకవలయుఁ
దెలివియుండెనేని దేశమంతయుఁ దిరుగఁ జెల్లు ||క||

బుద్ధి బలము లేని భుజబలమేటికి
పాఁడిపంటలేని పల్లె యేల
కూర లేని యట్టి కూడేల రుచియించు ||క||

మందుగుండులేని మారణ హోమంబు
పందిఁ బొడువలేని బంటుతనము
కందిపప్పులేని విందును మెఱయునా ? ||క||

రాటమింటనున్న రాదురా లేమిడి
మాట మంచిదైన మాఱులేదు
చాటులేనివాఁడె సజ్జనుఁడౌ జుమీ ||క||

చన్నుఁబాల నిడుట సౌందర్య హానంచుఁ
బోతపాలు పోయు మాతలెల్ల
ప్రీతి నీతిలేని పీనుఁగు ముండలు ||క||

కలముచేతఁ బట్టి గడగడ లాడించుఁ
గవివరుండు లోక గణమునెల్లఁ
గవికి జడియనట్టి భువియేడ నున్నది ||క||

వైద్యు లెంతమంది వర్ధిల్లుచుందురో
జబ్బులన్ని ధాత్రిఁ బ్రబ్బుచుండు
ముఱికినీరు హెచ్చఁ బురుగులు హెచ్చురా ||క||

కష్టసుఖము లనినఁ గావడికుండలు
ఒకటివెంట నొకటి ప్రకటమగును
ఖేదమోదములకుఁ గేలొగ్గఁగారాదు ||క||

కార్యకారి కెంతొ కాలంబు గల్గురా
కార్యశూన్యునకును గాలమేడ ?
కార్యకారిగామి శౌర్యంబుగాదుపో ||క||

ధనము గల్గువాఁడె దైవంబు గురువును
ధనము గల్గువాఁడె ఘనుఁడు బుధుఁడు
కాన ధనముఁగూర్పఁ గావలె మనుజుండు ||క||

పుట్టఁజేసినట్టి యట్టిఁడే పోషించుఁ
బ్రిప్పిలాటయేల తిండికొఱకు
నంచు మాటలాడ నర్హంబు గాదురా ||క||

వాయి, కడుపుఁ గట్టి రోయంగ నెల్లరు
ధనముఁ గూర్ప నేమి ఘనతగల్గుఁ
ఒరుల మోపు మోయు వానికి సుఖమేమి ||క||

దొంగతనముకంటె దోసిలొగ్గుట మేలు
పొలియుటుత్తమంబు ముష్టికంటెఁ
ప్రాణహానిమేలు మానంబువిడుకంటె ॥క॥

సద్వివేకహీను స్వామిని సేవించి
బ్రతుకుచుండుకంటె వనములందు
మానవృత్తినూని మసలుటమంచిది ॥క॥

మానహానియొకటె గాని సోకరునకు
నఖిలహానియగును యాచకునకు
నన్నభోజియెవఁడు యాచించు నొరులను ॥క॥

రోగమేదికూడ లోఁగింపఁగాలేదు
పాములేని భయము పఱుపలేవు
పేదతనమెసుమ్ము పీడించు మనుజుని ॥క॥

ఆశయొకటిగాదె యర్థికిఁ బేదకు
భేదమాచునెందు వెలుఁగుచుండు
నాశలేకయున్న నందఱుధనికులె ॥క॥

ఎఱిఁగి యెఱుగనట్టి యింగ్లీషుముక్కల
నాలిగింటినేర్చి నరులు తాము
ఉభయభ్రష్టులౌచు నూరేఁగుచున్నారు ॥క॥

పెరటిలోనఁబండు పెండలముండఁగా
"పోర్కు" కొనఁగనేల మూఢమతికి?
పుల్లకూరమైనఁ బొరిగింట రుచియించు ॥క॥

సద్విమర్శలేక సలిపిన కార్యముల్
మూలహాని తెచ్చు ముఖ్యముగను
ముంగిఁ జంపలేదె మున్నొక్క మనుజుండు ||క||

నీతిలేనివాఁడు నిందలపాలగు
నీతి గలుగు వాఁడు నెగడుఁ గీర్తి
నీతిలేక యున్న నీకేమి లేదురా ||క||

ఒకరి పనినిగూర్చి యూరేగు వేళలఁ
బైన ఖర్చు నిడ్డఁ బద్దు వ్రాసి
వారిముందుఁబెట్ట వడలురా బరువెల్ల ||క||

పరీక్షలేక యేల బలుబుగ్గ మీసాలు
పెంచి తిరుగుచుండు వెఱ్ఱివాఁడు
బారెఁడేసి లేవె నీరిలో రొయ్యకు ||క||

వఱపు కఱవు లెప్పుడు వచ్చునో తెలియఁగా
ధాతకేనిగాని తరముగాదు
భాగ్యరేఖ నరుఁడు పడయుట తెలియదు ||క||

కరుచు చేసికొనెడు జ్ఞానంబు గలిగిన
యతని కెంతయున్న నధిక మగును
అతిగ వ్యయముసేయు నాతఁడె నిఱుపేద ||క||

వచ్చు ధనము రెండు వంతులుగాఁ జేసి
సగము ధనమె ఖర్చు సలుపవలయు
మూఁడు పాళ్ళకంటెఁ గూడదు ఖర్చిడ ||క||

వ్యసనములకు లొంగు వానికి నరకంబు
స్వాగతంబు నిచ్చు క్షణము క్షణము
వ్యసనములను గెల్చు వాఁడెపో ధన్యుండు ॥క॥

తీర్థయాత్రలంచుఁ దిరుగాడ నేటికి
జ్ఞానమున్న యట్టి మానవుండు
ఆత్మశుద్ధి లేని యాత్రల నేమగు ॥క॥

చిన్నతనమునందుఁ జెప్పిన నీతులు
పిల్లవాని యెడఁద యెల్ల హత్తెఁ
గ్రొత్తకుండ రంగు గూర్చిన వెలుఁగొందు ॥క॥

కాలు జారెనేని క్రమ్మఁజెఁ గూడును
నోరు జారెనేని తీరరాదు
మానమూను వానిమాట మాణిక్యమౌ ॥క॥

భ్రాంతి నొసలి నడుమ బొట్టిడ నేమాయె?
గుడిసెలందుఁ దూరు కుటిల జనుఁడు
కొంగ జపము సల్పుకొనుటెందుఁ గంటిమి? ॥క॥

నీచుఁ డెప్పుడేని నెగడఁడు ఘనుఁడౌచు
ఘనుఁడు నీచుఁడగుచుఁ గ్రాలఁబోఁడు
ఉల్లి యుల్లి సుమ్ము మల్లి మల్లియ సుమ్ము ॥క॥

గురువులొక్కరీతిఁ గఱపిన పాఠాలు
మంచివారియందు మించి మెఱయు
క్షేత్రమునను బట్టి చెలువొందు విత్తులు ॥క॥

పనులఁ దోమకుండఁ దినరాదు వేనిని
గనులు త్రిప్పి స్త్రీలఁ గాంచరాదు
ఘనులయొద్ద నెపుడుఁ బనిలేక పోరాదు ||క||

పరుల కాజ్ఞ యిచ్చి పరఁగుట కంటెను
బరునియాజ్ఞ మెలఁగ భద్రమగును
లొంగి తిరుగువాఁడె లోకాలఁ గెలుపొందు ||క||

ఏ దినంబు కార్య మా దినంబున యందె
నిలువయుంచకుండ సలుపునట్టి
మనుజుఁ డెపుడు గాంచు మఱిమఱి విజయాలు ||క||

మంచిపనులు సేయఁ గంచియలెన్నియో
దారి కడ్డమగుచుఁ దగులుచుండు
వాని సరకుగొనని వాఁడెపో జయమొందు ||క||

ధర్మకార్యములను దగ సల్పువారికి
విఘ్ననాథు లెదుట వెలయుచుండ్రు
విఘ్నములను దాఁటి విజయంబు గొనవలె ||క||

ఎప్పుడేని గాని యేదేని వాగ్దాన
మిచ్చువాఁడు ముందె యెంచవలయు
ఎంచి చేయు పనికి నేహానియును రాదు ||క||

చిన్నపనికి గాను జెన్నపట్నముదాఁకఁ
దేపతేప కురుక తిరుగరాదు
తిరుగ నేర్చినట్టి చరణంబు కుదురునా ||క||

పెద్దవేషమూని పెండ్లిండ్లకోసమై
పద్దు వ్రాయుచుండ్రు బచ్చులెందుఁ
దప్పు నొప్పులేని పద్దెమ్ము లెందును ॥క॥

దోసతోఁటమోటెఁ దుంటతూఁగు చెంబునె
కన్య నీయవలయుఁగాని యెపుడు
బిడ్డ గొడ్డులేని వివాహంబు గూడదు ॥క॥

పూసలందుఁ ద్రాడు పోలిక మనుజుండు
పొసఁగ మెలఁగవలయుఁ బుడమియందు
విజ్ఞవీఁగి తిరుగ వెఱ్ఱిదియందురు ॥క॥

ఒక్కఁడేడ్చుచుండ నొక్కఁడు నవ్వఁగ
జగము చరితమెల్ల జరుగుచుండుఁ
బొద్దు గుంకుచుండఁ బొడమదే జాబిల్లి ॥క॥

ఇచ్చకాలు చెప్పి యెసఁగెడు వారలే
రాజులొద్ద దఱచు రాణగాంత్రు
చీము నెత్తురున్నఁ జేయరు ప్రభుసేవ ॥క॥

అచ్చుయంత్ర వితతి పెచ్చుపెరిఁగినట్లె
చెత్తపొత్తములును జెందె వృద్ధిఁ
గుక్కగొడుగులట్లె కొన్నాళ్ళ కవి క్రుగ్గు ॥క॥

కట్టుబట్టఁజూచి కంగారు పడరాదు
గుట్టు, మట్టు తెలిసి కొనెదుదాఁక
బెద్దగంగడోలు వృషభానకుండదా ॥క॥

అందగాఁడుగాని యర్భకుఁగనుగొని
మొరలునవ్వఁ బితలు మురియుచుందురు
కాకిబిడ్డకాదె కాకికిరత్నంబు ॥క॥

కులమునందు నొకఁడు గుణవంతుఁడుండినఁ
గులమువారలెల్లఁ గొమరుగాంత్రు
కోడలెఱుప్పుడైనఁ గోవెల్ల నెఱుపౌను ॥క॥

కపిని క్షైదుఁబెట్టఁ గాదురా వ్యాకృతి
కవిని ఒట్టియడ్డఁ గ్రాలుచుండుఁ
గవుల కంకుశంబు గానఁగారాదుపో ॥క॥

పిల్లుదాఁటకుండ నెన్నెన్నొ విషయాలు
చూచిచిల్లుద్రావాయు సూరివరుఁడు
సూర్యుఁడైనఁ గనని చోటులు కవిగాంచు ॥క॥

జ్ఞానిఁ గాంచఁగానె వానికి మ్రొక్కుమా
చిన్నపెద్ద యంచు నెన్నఁబోకు
ఏగుఁగెంతయున్న నెఱచి నిందింతురా ॥క॥

కెక్కలుద్భవిల్లి పిక్కటిల్లు చెదలు
పోల్కగాఁగ జగతిఁ బాడముచుంద్రు
బుల్లిబుల్లిగాంధు లల్లాడ నీనాఁడు ॥క॥

ఒక్కకానికైన నుద్యోగి కాఁగోరు
రెక్కయార్చి బ్రతుకఁ డొక్కఁడైన
బాదిమునుండు నెలుక పోవునా బయటికి ॥క॥

[illegible]
[illegible]
[illegible] ॥క॥

కాళ్ళు పైకిఁ బెట్టి [illegible]
దీతువు జతకంబు [illegible]
బుడమినుద్ధరింప [illegible] ॥క॥

కుడిచి కూరుచుండఁ [illegible]
దోసఁగు [illegible]
ఒడిన మచ్చు [illegible] ॥క॥

ఓగులోనె మోగు లోనఁగూడుచుండును
ఇంచుకేని రామ నంచి యున్నను
గోరుచుట్టుమీఁద చే రోకలిపడును ॥క॥

భార్యతోడఁ బడక బైరాగియగువాఁడు
దిక్కులేక చచ్చుఁ దిరిగి తిరిగి
మంద వీడు కోఁతి మడియదా వెఱ్ఱెత్తి ॥క॥

రాచబాటనుండి ప్రక్కఁగాఁ బోవలె
నడుమ నచుమువాఁడు పడును బాధ
ఉడుపమెక్కియుదధి యుత్తరింపఁగరాదు ॥క॥

పెద్దసభల కీవు వెడలి కూర్చుండుచోఁ
దగిన యాసనమె కోసఁగవలయును
అనువుగానిచోట నధికత్వమేటికి ? ॥క॥

చిన్నతనమునందు శృంగార గ్రంధముల్
చదువఁబోకు నీదు మదిచలించు
నీతిలేని నవల చేతఁబట్టఁగరాదు ||క||

ఈఁగ వల్ల నెల్ల రోగముల్ ప్రభవిల్లు
నీఁగ వ్రాలినట్టి యిల్లులేదు
ముఱికి లేకయున్న ముసరరావీఁగలు ||క||

భద్రమగుచు నుండ భాస్కర లవణాన
నింగిలీషు మందు నేల వాడ ?
మహిని బెరటి చెట్టు మందుకు రాదుగా ||క||

పాలు పంచదార బహువిధ భోజ్యముల్
కరము దినుచు రాచ కార్యములను
జూడనట్టి ఱేండ్లు క్షోణిభారముగదా ||క||

అద్దమందు వదన మగపడునట్లుగాఁ
దానె పుత్రుఁడౌచు ధరణిఁ బుట్టుఁ
దన్నుఁబెద్దకొన్నఁ దనయుండుగుణియౌను ||క||

చెవికి నోరుగట్టి చెనఁటులు బోధించు
చెడ్డమాటలకును చెవులనొగ్గి
మంచివారినెల్ల మరలింత్రు ప్రభువులు ||క||

అధిక గుణములున్న యాతని యొద్దను
జెడ్డయొక్కటున్నఁ జెఱుపుగాదు
చంద మామయందు జానొంద దేమచ్చ ? ||క||

నరుని బాగుచేయ నారాయణుండు తా
వివిధ కష్టములను బెట్టుచుండుఁ;
గొడుకు కురుపుఁగ ర్తిఁ గోయఁడే జనకుండు ||క||

పుత్రుగన్నవాఁడు పుణ్యాత్ముఁడని చెప్పు
గ్రంధజాలమేక కంఠముగను
నూఱుమందిలేరె కౌరవేశ్వరునకు ||క||

గురువునందు భక్తి గుదిరిన వానికె
శాస్త్రజాలమెల్ల సరవినబ్బు
నేకలవ్యుఁడెట్లు వృద్ధిగాంచెనో చూడు ||క||

కార్యసాధకుండు కావించు పనులను
ఒక్కదానివెంట నొక్కటిగను
ఓపికున్నవాని కుర్వి బంగారమూ ||క||

చేవలేనియట్టి లావేమి లాభంబు
చేవగల్గు పనులు చేయవలయుఁ
జేవలేని బ్రతుకు సీకాకు కాదొక్కొ ||క||

ప్రశ్నమొకని నడుగఁ బ్రశ్నోత్తరమొకండు
చెప్పుకంటె వేఱ సిగ్గులేదు
తెలివి తక్కువైన దీర్ఘమా నాఁకలి ||క||

ఒకఁడు వ్రాయునట్టి యుత్తరం బెన్నండు
తొంగి చూడరాదు దొంగ యట్లు
దొంగబుద్ధివాని దూషింత్రు లోకులు ||క||

పురుషుఁ డన్యకాంతఁ బొందఁగా వచ్చునా?
మొలఁత మగని విడిచి మెలఁగరాదె?
ఏమిసంప్రదాయ మేమిశాసన మిది? ॥క॥

కార్యఫలము నొందఁ గాంక్షించు మనుజుండు
తేఁటి తేనెగొ్రలు తీరుగాను
ఎదరికందకుండఁ గృషిచేసికొనవలె ॥క॥

పరమశాస్త్రములను బరిపూర్ణుఁడగు వాఁడు
తొణఁకు బెణఁకులేక తులఁగలించుఁ
గుండనిండ నీరముండినఁ దొణఁకునా ॥క॥

అందముండఁబోవ దైనింటి వారికి
ధనము సున్న యగును దాతలకును
బుద్ధిలేని వారె పుడమినిఁ బాలింతు్ర ॥క॥

సంఘసభలు తఱచు జరుగుచునుండిన
దోషజాలమెల్లఁ దొలఁగిపోవు
సంఘశక్తికన్న శస్త్రంబు లేదురా ॥క॥

మాటిమాటికేల మందులు మ్రింగఁగాఁ
బ్రకృతిచేతఁ బోవు బాధలెల్ల
బ్రకృతి మించునట్టి వైద్యుండు లేఁడురా ॥క॥

వయసు వచ్చినంత వంకరకాళ్లైన
దిన్నఁదనముచేతఁ దేజరిల్లుఁ
బాకివాఁడు మెఱయు భాగ్యంబు కల్గిన ॥క॥

నేమమింతలేని నామంబు లుంచిన
వెంగళప్ప యంచు వెక్కిరింత్రు
నేమమున్నవాని నిందింపఁగాఁ బోరు ॥క॥

ఎదిరి వేషఁజేయ నెఱుఁగరాక వేషలు
గంగిరెద్దువోలెఁ గట్టనేల?
భక్తవరుని కేల బాహ్యవేషంబులు ॥క॥

సర్వలోకములకు జననియై భాసిల్లు
నమ్మవారి కేల యజుల బలులు
తల్లి పిల్ల యెఱచి తాఁదిన నెంచునా ॥క॥

ఆడి తప్పరాదు హరిహరాదులకైన
నాడి తప్పువాని గాడిదండ్రు
మాటతప్పుటకంటె మరణంబు మేలౌను ॥క॥

కాల్వగట్టులందుఁ గాలిబాటలయందుఁ
బచ్చగడ్డిమీఁద నుచ్చ మలము
విడిచిపెట్టరాదు వెఱ్ఱివాఁడైనను ॥క॥

అధిక వినయముండు నాతని నెన్నండు
నమ్మియుండరాదు సుమ్ము ధాత్రి
నధిక వినయముండు నాతండె ధూర్తుండు ॥క॥

ఒకనిఁ జెఱుప నాత్మ నూహించు నాతండు
తప్పకుండఁ జెడును ముప్పుమీఁడి
తాను ద్రవ్వ గోతఁ దాఁబడు నిక్కంబు ॥క॥

ఎవ్వఁడేని మనుజుఁ డేదేని పాపంబు
చేసెనేని యద్ది చెఱచువాని
నిప్పుగల్గు కట్ట నీఱగు నిక్కంబు ||క||

చెడ్డవారితోడఁ జేరిన వారికిఁ
గీడు తప్పకుండ మూఁడుచుండు
బంధమొందెఁ గంధి పంక్తికంఠుని గూడి ||క||

అగ్నియందుఁ బడ్డ నబ్ధిలోఁ బడ్డను
పర్వతాగ్రమందుఁ బడినఁగాని
పూర్వపుణ్యఫలము పురుషుని రక్షించు ||క||

సాహసంబులేక సాగదే కార్యంబు
సాహసంబు వదలఁ జనదు సుమ్మ
సాహసాన వ్రాసె శతకంబు రెన్నాళ్ళ ||క||

వారకాంతలుండు వైవాహికోత్సవ
మందు ముందు నడువ వందలుగను
ద్రోపులాడు జనులు దోషంబు నందరా ||క||

వారకాంత లన్నఁ బడిచచ్చి వారికై
పొలము పుట్రలమ్మి పోసి ధనము
కూడులేక తుదకుఁ గుందెద రీనిచులు ||క||

వారకాంత నొసట వ్రాయఁగా లేదురా
పడుపువృత్తిచేతఁ బ్రతుకు మనుచు
సంస్కరింపరాదె సానుల సుజనులు ||క||

రామ రామ రామ యేమి పాపముగదా
మానమమ్మి బ్రతుకఁ బూనుకొనుట
మానమమ్ముకంటె మడియుటే మేలుగా ॥క॥

ఆటవెలఁదులార! యా గానకళఁ బ్రోవ
స్రష్ట మిమ్ము జగతి సృష్టిచేసె
నంతెకాని మానమమ్మఁగాఁ గాదమ్మ ॥క॥

భావమునకు నచ్చు వారినేఁ బెండ్లాడి
ప్రణయరాజ్య పట్టభద్రలగుచు
ఖ్యాతి నందరాదె గానప్రా వేశ్యలు ॥క॥

పల్లె త్రోవముక్కోనఁగఁ బల్లెటూళ్లయందు
“బ్రిష్టు” లెందులకును వాడవలయు
వరడు పులిని జూచి వాఁతఁ బెట్టుకొనినట్లు ॥క॥

సారమింతలేని సంసారమునయందు
సారభూత యొక్క సతియె సుమ్ము
పతికిఁ దగిన సతియె పరఁగిన స్వర్గమౌ ॥క॥

“సోక్రటీసు” వంటి శుద్ధ వేదాంతికి
మొట్లమారి దాని పొందుఁ గూర్చి
మాలదైవమేమి మడిమాన్యములుఁ బొందె ॥క॥

శఠుని వంచవలయు శాఠ్యంబుచేతనే
మంచితనముచేత మరలఁబడఁడు
లొట్టపిట్టనూల శోకలిచేఁ బోవు ॥క॥

సాధ్యపడని పనులు సాధింపఁగా రాదు
పట్టుదల వహించి ఒట్టుపట్టి
బోడిజుట్టునెల్ల మోఁకాళ్ళ ముడివైతు ||క||

నృపుల సమ్ముఖమున నెరసులెంచఁగ రాదు
దాన నిజము ముప్పు దాపరించు
నింటి దీపమనుచు నెవ్వఁడు ముద్దాడు ||క||

ఎందరు లోటులున్నఁ బగఁగప్పిపుచ్చుచు
నెదుటివానిలోటు లెంచరాదు
తీఁగతీయఁగానె తెళ్ళదా డొంకెల్ల ||క||

పదుగు రొక్కపనిని బాగ యోజించుచో
సందునొకనిఁబిలిచి ముందునకును
జెంతఁ జేరియెప్పుడుఁ జెవికొఱుకఁగ రాదు ||క||

తేనె యిడినకత్తి తెఱఁగున దీపించు
వానిజోలి కెప్పుడు వలదుపోవఁ
గండుకీఁడు పట్టఁ గఱవదా చేతిని ||క||

కార్య మేదియేని కాసంతకాఁగానె
సంతసాన నెపుడు గంతులిడకు
మిల్లు నలుకఁగానె యెల్లాను పండుగ ? ||క||

మందబుద్ధివాఁడు మంత్రియైయుండిన
రాజతంత్రమంతఁ బ్రముఖుఁడగునె?
తెడ్డుపాకగుణము తెలిసికోఁగల్గునె? ||క||

జరుగుఁబాటుగల్గు [illegible] బోటు
తక్కువవస్తువుకొన్నను తగవుసుమ్మి
చేదనాటికినుక చెదవృలచేటురా ॥క॥

కాలు [illegible] కలుగక పూరాగ
ఘనులకైన ప్రేమి కనుల ముందె
ప్రాప్తులమ్మ్లపోటఁ బుడకలున్నటుగల్గు ॥క॥

సత్యవిత్తమల్లఁ జాలిఁగఁ జాలురా
రాజ్యమేలు తలఁపు రామునికు
రాజకంబె ఘనుఁడురా సత్యవిక్రమము ॥క॥

ఆతతాయినెన్న డాదరింపఁగరాదు
ముక్కు చెవులుగూడఁ జెక్కవలయు
రాలఱువ్వవానిఁ బూలఱువ్వఁగరాదు ॥క॥

ఎట్టిరూపు గోరి యీశ్వరుఁ గొల్తురో
యట్టిరూపుతోడ నతఁడు పొల్చు
నెట్టిపేరఁ బిలుతు రట్టులే యో యను ॥క॥

పంచదారతోడ వర్తకుఁ డెన్నెన్నొ
చిత్రవస్తువులను జేయునట్లు
విష్ణువెల్లకడల వెలయురా వేల్పుల ॥క॥

కనక మొక్కటైనఁ గరఁగించి చేయుట
వేఱువేఱుగతుల వెలయునట్లు
భిన్నరూపములను విష్ణుండు వెలయురా ॥క॥

తానుజేయు దోసఁగు తప్పని చెప్పెడు
వాఁడులేని యట్టి పట్టునందుఁ
బాప మెఱుఁగనట్టి వాఁడెపో సాధువు ||క||

ఇసుక, పంచదార యేకమై యున్నచోఁ
జీమ పంచదారె చెలఁగితీయు
చెడుగువీడి మంచి సేకరించు బుధుండు ||క||

చెడ్డవస్తువూన్చి దొడ్డదానిని గూర్చు
చేటవోలె సుగుణి చిత్తమెప్పుడు
సుస్వభావముననె శోభిల్లుచుండురా ||క||

వ్యసనసక్తకంబు వదలిన యప్పుడె
జడతవీడి నరుఁడు జ్ఞానియగును
రాగి యెన్నఁడేని యోగిగా మాఱునా ||క||

జగము మెచ్చుకోరి సత్కార్యముల నెన్నొ
నరులు తఱచుగాను నడుపుచుంద్రు
కష్టమింతరాఁగఁ గాళ్ళను చాతురు ||క||

స్ప్రింగుమంచమట్లు వంగుచు లేచుచు
నంటగాని జనుల కుండఁబోదు
తిరముగాఁగనుండు దేవదేవుని భక్తి ||క||

సాధుసన్నిధికిని జనియున్న యప్పుడె
లౌకికుండు మెఱియు వీఁకతోడఁ
గాలిమిసన్న యపుడె వెలుఁగొందు నినుమట్లు ||క||

ఊఁతఁగాంచి యెంతొ యుత్సాహముఁ బోయి
చేఁపలెన్నొ యందుఁ జిక్కుకొనును
జగములందు నట్లె జనుఁడును జిక్కురా ॥క॥

సన్ననూకనేల జాఱిచి జల్లెడ
ముతకనూకఁ గొనెడు వితముగాను
మంచివిడిచి చెడ్డ మన్నించు నీచుండు ॥క॥

చమురులేక యెట్లు సనిమీఱ దీపంబు
వెలుఁగఁబోదొ యట్లు పృథ్వియందు
మాధవుండులేక మనుజుండు బ్రతుకండు ॥క॥

రాతిపై నినీరు ప్రీతితోఁబోసిన
నెట్లుగర్భమునకు నేఁగఁబోదొ
యట్లె మొఱకునాత్మ నంటదు సద్బోధ ॥క॥

నరునిదేహమందు నారాయణుండు దా
నంటియంటకుండ నడరుచుండుఁ
బిచ్చికారిఁగట్టు వెలయదా భిన్నమై ॥క॥

మట్టిముద్దమీఁదఁ బెట్టవచ్చును ముద్ర
రాతిమీఁదఁ జెందు లాఁతివిధము
భక్తునంటుబోధ పామరు నంటదు ॥క॥

మనుజుఁడెట్టిరీతి మనవలె నందువో
యట్టిరీతినీవ యరుగవలయు
నీకుఁగానిదాని నేర్పకు మేరికి ॥క॥

ప్రాఁకియలమిక్కొన్న చీఁకటి పదుప్పులు
చిన్న దీపముననె చెదరునట్లు
భగవదాజ్ఞచేతఁ బాయురా పాపాలు ॥క॥

స రి గ మ ప ధ ని స లు సరిగవీణెనుగూర్చి
పాడుటెంత శ్రమమొ మతముగూర్చి
చెప్పినట్లుతాను జేయుటకష్టంబు ॥క॥

చెడ్డమంచికంపు స్వీకరించియుగాలి
వానినంటకుండఁ బరఁగునట్లు
క్షితినినంటకుండ సిద్ధుండు తిరుగురా ॥క॥

మతముమీఁదభక్తి మలసిన యాతఁడు
ఇతరమతమునెప్పు డేవఁగనఁడు
సర్వసమతలేక జ్ఞానంబు మెఱయదు ॥క॥

కోడలధికభక్తి గురువులఁ జుట్టాలఁ
గొలుచుకొనుచు ధవుని గొలుచునట్లు
లాత్మదేవుఁగొల్చి యన్యుల దూఱకు ॥క॥

చాకివానియొద్దఁ జాలబట్టలుగల్గు
నొక్కఁడైనవాని దుండఁబోదు
స్వయముచింతలేని జనుఁడెసూ చాకలి ॥క॥

పాపమెన్నఁడేని దాఁపఁగా దాఁగదు
మూలమూలలంటి పోవుఁగాని
పాదరసముదిన్నఁ బట్టదా నోరెల్ల ॥క॥

బంకమట్టి ధాత్రి బహుభాండరూపముల్
పొందునట్లు హరియుఁ బొందుచుండు
మూర్తులెన్నొవాని మూలంబు నెఱుఁగురా ॥క॥

గొప్పవాని చెప్పు గోపంబు గలుగదు
కలిగెనేని క్షణము నిలువఁబోదు
నీటిమీఁదివ్రాలు నిలుచునా తిరముగా ॥క॥

భాగవతుని గాంచ భక్తి పుష్టికెచ్చు
దానముక్తి గలుగుఁ దప్పకుండ
గాంధిఁగాంచ దేశ గౌరవం బుదయించు ॥క॥

బంధ ముక్తి లేక పరఁగుచు మనుజుండు
చేరు చోటు గనక చిక్కుచెందు
బంధ ముక్తుఁడొక్క పరమేశ్వరుఁడెచుమ్ము ॥క॥

గురువు లెందఱేని దొరకుదుర్ ధాత్రిపై
నర్హ శిష్యుఁడుంట యరిదిగాని
గురువు శిష్యవిధము గుఱుతించి తిరుగురా ॥క॥

యోగివర్తనంబు యోగికే తెలియును
యోగిగానివాని కూహయెట్లు ?
నూలువర్తకుండె నూలు నాణెమెఱుంగు ॥క॥

స్వార్థ రహితులైనవారి యత్నంబులు
కొఱఁత లేకయుండఁ గొనలుసాఁగు
నదులయందునెట్లు నాఁచుద్భవించురా ॥క॥

చిన్నబిడ్డవోలెఁ జెన్నారు భక్తుండు
వస్తువాహనములు వానికేల
కుత్తుకెత్తియార్చు నుత్తగొడ్డవనిపై ॥క॥

శుష్క వాదములను సారిదిచేయు నతండు
భక్తిరసము చవిని బడయకుండుఁ
దేనెగొల్లనట్టి దేఁటి "జుమ్మ"నుగాదె ॥క॥

ద్రాక్షఫలము రుచిని దానెఱింగినవాఁడు
చింతపండుమీఁదఁ జిత్తమిడఁడు
బ్రహ్మమెఱుఁగువాఁడు బాహ్యంబు కోరఁడు ॥క॥

పద్మనేత్రు కృపకుఁ బాత్రుఁడైన నరుండు
కోరఁబోఁడు వస్తుకోటినెప్పుడు
కోరునెట్లురాజు కోమలి నీచను ॥క॥

భక్తుఁడైనవాఁడు వైరాగ్యచింతచేఁ
దన్నానంగు భగవదర్పితముగ
విడిచిరాక చీము మడియదే శర్కర ॥క॥

తన మతంబెగొప్ప దనుకొను మూఢుండు
పెఱమతమ్ము లెఱుఁగు విధములేక
కూపమందునున్న కూర్మంబు పోలిక ॥క॥

బరువు కలుగువైపు వంగును త్రాసున
బరువులేనివైపు పైకిఁబోవు
సుజన కుజనులిట్లు శోభిల్లుచుందురు ॥క॥

గీటురాతిమీఁద గీచిన తోఁచునే
పైఁడి యిత్తడియును బైలఁబడును
సుజన కుజనులందు నిజమెల్ల తెలియురా ||క||

ఒక్కరీతిగానె యుండురా వసుధలో
జ్ఞానిబోధలెల్లఁ బూని వినిన
చిలుక పలుకులెల్ల వలెఁప నొక్కచెక్కితి ||క||

ఐంద్రజాలికునకు నాప్తుల మన్ననల్
కలుగనట్లు మతము గజిబిజివాని
నాదరింపరెందు నాప్తులౌ జనములు ||క||

సత్యమైన జ్ఞాన ఝుంఝూనిలము లేఁగ
వర్ణభేదమడఁగు వసుధయందు
గాలివాన లేఁగ క్ష్మాజ భేదము లేదు ||క||

పాపియైనవాఁడు భగవంతు నమ్మిన
రూపుమాయు వాని పాపసమితి
సూర్యరశ్మిసోఁకి శోషిల్లు గుంటలు ||క||

మెఱకమీఁదఁ జేఁప మెలఁగెడు నట్లుగ
సత్సమాధియందు జ్ఞానియుండు
జ్ఞానిజాడ తెలియ శక్యంబుగాదురా ||క||

జాఱుపాట్లులేక జయమొంద లేఁపురా
భక్తిమార్గమందుఁ బంచజనుఁడు
పడకయుండనెట్లు నడచురా బాలుండు ||క||

బాతునీరమందుఁ బలుమార్లు మునిఁగినఁ
జెమ్మదానికింత చెందఁబోదు
సిద్ధుఁడట్టె జగతి జీవించుచుండురా ॥క॥

సంచితార్థమెల్ల జలజాక్షుసన్నిధి
ధారవోసిజ్ఞాని ధన్యుఁడగును
తైలువేయు వాఁడు లక్షలు వెచ్చించు ॥క॥

మలిన దర్పణమున మార్తాండు కరములు
సొరకయుండునట్లు మొఱకు నెడఁద
బోధమెంచుకేనిఁ బొలుపొందఁ బోదురా ॥క॥

అచ్ఛదర్పణమునయందు నిను కరముల్
సొచ్చినంత మిగుల శోభఁగాంచు
మంచివాని యెడఁద మించురా సద్బోధ ॥క॥

సత్కవిత్వమిట్లు సలుపఁగా నెవ్వాఁడు
అడ్డులేనిధార యధిక కరుణ
నిచ్చినాఁడో వాని నెంచరా సతతంబు ॥క॥

వేషధారియైన విద్యార్థి కేపాటి
చదువుకొనుటయందు శ్రద్ధయుండు ?
ముసిఁడిపండునందు పసయేమి యుండురా ॥క॥

పయసమేఁగు వేళఁ బామరుల్ కొందఱు
విధవ యెదురుగాఁగ వెళ్ళఁబోరు
విధికృతంబునందు విధవలు లేరురా ॥క॥

ధనముతోడ నెవరుఁ దప్పిగర్వమునుఁ బడి
పుట్టలేదు తుదిని బొంది చనఁడు
నడుమవచ్చు సిరికిఁ బడఁబాటులేలరా ॥క॥

నెత్తిమీఁద ఘటము నిల్పి నృత్యముఁ జేయు
వాని భావ మంత దానియందె
భక్తి హృదయ మందుఁ బద్మాక్షుమీఁదనే ॥క॥

నీచుఁ డొక్కవేళ నెగడిన పైపైని
చెడుగునందె వాని చిత్తమందు
శవముగాంచి వ్రాలు సరగున గృధ్రంబు ॥క॥

ఘనత నొందియున్న మనుజుండె యొకవేళఁ
జిన్న చెడ్డపనికిఁ జీకుఁ జెందుఁ
బులుపు సోఁకినంత విఱుగవే క్షీరముల్ ॥క॥

కమ్మ, రెడ్డి, రాజు, కాఁపను భేదముల్
గలుగ దేశ సభలు వెలుఁగునెట్లు ?
దేవసృష్టిలోన లేవురా భేదముల్ ॥క॥

పల్లెపల్లెయందుఁ బరపతి సంఘముల్
వెలసి మెఱసెనేని పేదవారు
కూడులేక యుండ మాఁడరు ధాత్రిపై ॥క॥

కూటి కుండయొద్దఁ గుమరుగాఁ గూర్చుండి
వంటచేయ ధాత వ్రాయలేదు
స్త్రీల నొసట వారిఁ జీకాకుపెట్టకు ॥క॥

ఊహాకందరాని యుద్యోగములఁ గూర్చి
వ్యర్థమైన శ్రమము పడఁగరాదు
అందనట్టి పండ్ల కఱ్ఱులెత్తఁగనేల ||క||

స్వీయభాషయందె ప్లీడరుల్ వాదించు
భాగ్యమాంధ్రభూమి పడయునాఁడు
నిక్కమైన స్వేచ్ఛ నెలకొను నానాఁడె ||క||

కార్యకరణమందు కంగారుపడరాదు
తొందరొందఁ బనులు డిందు సుమ్మ
కాపునకుఫ్రవాఁడు కంగారు చెందునా ||క||

పరవిమానమందుఁ బయనించునట్లుగా
సర్వ భారతమున నరులకెల్ల
జీవితంబులేఁగు శీఘ్రగమనముతో ||క||

శాంతి దాంతు లుడిగి సకలమానవులకుఁ
బోరులధికమయ్యె నూరనూరఁ
గోట్లు హెచ్చుకొలఁది కుట్రలు హెచ్చురా ||క||

వెంటఁ బడవలెన్నొ వ్రేలాడఁ బొగయోడ
కొనుచు నేఁగునట్లు జనులనెల్ల
మాయ కంధినుండి మళ్ళించుకొను హరి ||క||

అర్థమెఱుఁగకున్న హరినామకీర్తన
మనుజుఁ దప్పకుండ మనిచితీరు
మనుచుఁగాదె మందు తనపేరు తెలుపకే ||క||

పాత్రిణముప్న నరుని వలతు రెల్లరుగూడ
శవముఁగాంచ నెవఁడు చనును జగతిఁ ?
బక్షిలేనియట్టి పంజరమేటికి ? ||క||

గురువునమ్మకున్నఁ గుదురదు జ్ఞానంబు
గురువుమనుజుఁడనుచుఁ దలఁపఁబోకు
గురువు గురువు గురువు గుఱుతించి మ్రొక్కరా ||క||

అవనిభక్తుఁడొకఁడె యవధాని యనఁజెల్లు
నెన్నిపనుల నాతఁ డెసఁగిన హరి
పూజనతము జరుప్రు; బుద్ధిచెదరనీక ||క||

ఎవ్వఁడెట్టు లెంచు నీశ్వరుఁ డట్లుండు
వడుగు స్తనముఁ గాంచి కుడుమనుకొను
కవి తలంచు నిమ్మ కాయలటంచును ||క||

వసుధకన్న వేఱు పఱుపు లక్కఱలేదు
పడియె నీరెయగును బానకంబు
కరమె దిండు సుమ్మ జ్ఞానికి శయనింప ||క||

మంత్ర మౌషధంబు మానావమానముల్
ధనము సంగమంబు దానములును
నాయు వింటిగుట్టు చేయకువెల్లడి ||క||

ఉదర పూరణంబె మదినెంచి తిరుగకు
సార్థమేమిదాన జన్మమునకుఁ ?
గాకి కన్ననీకు ఘనత యేముండురా ? ||క||

నామ మిడినయంత నారాయణుఁడుగాఁడు
భక్తిలేనియట్టి పామరుండు
తలను 'టోపి' దాల్ప దాసరి దొరయౌనె ||క||

సత్యమార్గమందుఁ జరియించువానికిఁ
గంటకంబు లెచటఁ గానరావు
చెప్పులిడ్డ కాళ్ళఁ జెఱచునా వేఁడిమి ||క||

ఖ్యాతిగోరి దేని గావింపఁగా రాదు
కోర్కెయున్న నణఁగు గుణము లెల్లఁ
కోర్కెలేనిసేఁత పేర్కొను తనయంత ||క||

మూర్ఖు లెద్దియేని బోధించి చెప్పిన
నరగ నద్ది యెపుడు నలుపఁబోకు
దున్న యీనె నసఁగ దూడఁ గట్టఁగఁ బోకు ||క||

కావ్యమందు నొక్క కాసంత తప్పున్నఁ
గావ్యఘనత యెల్ల గంగఁ గలియు
బొల్లియున్న మేను బొలుపెట్లు పొందురా ||క||

ఒక్కపనిని జేయుచుండుచో నది మాని
మాఱుసేయరాదు మాఱుసేఁత
రెండునాళ్ళపూఁట నిండె నీ శతకంబు ||క||

ఆలోచన

జగతిలోనఁ దాను జన్మించు టేటికో
యేమి సలుపవలెనొ యెల్ల యపుడు
దెలిసి తిరుగువాఁడె దీపించు లోకాన ||క||

మనుజుఁ డెపుడు దాను మాటాడు ప్రతిమాట
యాఁచి యాఁచి మఱియుఁ దూఁచి తూఁచి
పలకవలయు దాన భద్రంబు లొడఁగూడుఁ. ॥క॥

ఆఁచి యుంచలేఁడ యాలోచనలు లేని
నరుఁడు తనదు నాల్క కరము దాన
మానహాని గలుగు మర్యాద నశియించు ॥క॥

ఫలము తలఁపకుండఁ బనిచేయఁగా నెంచు
వంచకుండు చెడక వఱలు నెట్లు?
కానకుండ గోయి కంచెను దాఁటుటా ॥క॥

మంచి యోజనలకు మనసొగ్గు మానుజుండు
సత్యపథముచేరి చక్కఁగాను
చేటుజెందకొందు మాటికి సౌఖ్యముల్ ॥క॥

అ ణ ఁ కు వ.

తానె తెలివి గలుగు ధన్యుండ ననుచును
గర్వమొందు నరుఁడు గాసిచెందు
నొకనిమించు తెలివి యొకనికి నుండురా ॥క॥

తాను మూర్ఖుడంచుఁ దలపోయు సుజ్ఞాని
చెడ్డ గర్వమునకు శిక్షచేయు
గర్వ మణఁగఁగానె కళ్యాణములు గూడు ॥క॥

సాధువర్తనంబు జ్ఞానంబునకు వన్నె
కూర్చుచుండు మిగులఁ బేర్చుచుండు
శుభ్రమైన బట్ట సుందరాంగికిఁబోలె ॥క॥

నీతిమంతు పలుకు నిజమును గై సేయు
మితము భాషణంబు మిగుల నతని
తప్పిదముల నుండి తప్పించు మెప్పించు ||క||

తనదు తెలివి నమ్మి దర్పంబు చెందక
చెలిమికాని పలుకు చెవులఁ జేర్చి
మంచి ఫలితములను మనసారఁ గొనవలె ||క||

తనదు పొగడికలను వినఁబోఁడు నమ్మఁడు
చంక లెగురనీఁడు జ్ఞాని నంచు
నణఁగిమణఁగియుండు నధికుండు ధాత్రిపై ||క||

వినయమునను గొప్పగుణములు శోభిల్లు
మేలిమునుఁగునందుఁ గ్రాలుగాదె
సుందరాంగకముల సౌందర్య మెంతయు ||క||

గర్వి దేసలఁ గాంచి కరముల నూఁచుచు
నొరులు తన్నుఁ గాంచ నూహచేసి
మేఁకపోతువోలె మెలఁగుచు నుండురా ||క||

పేదవారిఁ గాంచి ప్రేమింపఁగాఁ బోక
నెత్తి నెగురవేయు నిక్కి గర్వి
పెద్ద లతనిఁ గాంచి పెదవులు విఱువరా ||క||

శీలమున్నవారి సిద్ధాంతముల గర్వి
గడ్డిపరకలట్లు గణన యిడక
తనదు మోజనములె తాఁబట్టి ప్రేలాడు ||క||

పంభవాశి పహాచుఁ పనఁ పాప పొగడక
పపులవలప ... పపపి పొంది
తుదకు ఒత్తుకచేటు ...బుగాఁ గాంచు ॥క॥

హా ని కి

వగవరాదు చిన్నపనికోప కొన్నంపు
ముందుపనిని గూర్చి ముఱియరాదు
ప్రస్తుతమును గూర్చి ప్రయత్నింపఁ గావలె ॥క॥

ఈ క్షణంబు పిది యింకెవ్వరాని కాలంబు
గర్భమందు నేచి కలవొ పిపఁ
దెలియఁబోదుగానఁ జలుపుమా యోగంబు ॥క॥

దేనిఁజేయ నీవు పూనితివో యద్దాని
శీఘ్రకాలమునను చేసికొనుము
నిలువయుంచఁబోకు కల పని క్షణమేని ॥క॥

ఒద్ధకంబె నీకు బాధలు, లేమియుఁ
గలుగఁజేయుచుండు నిలుకపెగను
మంచిపనులచేఁత మఱి సంతసం బిచ్చు ॥క॥

శ్రద్ధ యనెడు బలము రానీదు కొఱఁతల
శ్రమము పడెడి వారి జయము సిరియు
విడక కొలుచుచుండు వేయువిధంబుల ॥క॥

ఎవఁడు ఒద్ధకంబు నవలఁగాఁ ద్రోయునో
వాఁడె ధనము, నుచ్చపదవి, ఖ్యాతి
గౌరవంబుఁ బొందుఁ; గాంచఁడు కొఱఁతల ॥క॥

యోజనమున బుద్ధి; యుత్సాహశక్తిచే
మనసు; పనుల మేను; గనఁగ శ్రమము
సలుపు నతఁడు ధాత్రి సౌఖ్యంబు లందురా ||క||

తనకుఁ దానె భారమనిపించు సోమరి
తలను జీవితంపు ఒరువు దాల్చుఁ
గృత్యమెఱుఁగరామి నిటునటు తిరుగాడు ||క||

అంబుదంబు నీడ యట్టుల యాతని
దినములెల్ల వేగఁ దెరలి చనును
జేయఁ డతఁడు మఱపు చెందని పనియొండు ||క||

వ్యాధినొందు నతఁడు వ్యాయామ మదిలేక
పరిశ్రమింపఁ గోరి ప్రాలుమాలుఁ
దలఁపులెల్లనుండుఁ గలుగవొక్కటి గూడ ||క||

నారికేళ మతఁడు గోర్లఁగోరునుగాని
కొనరి పెంకు పగులఁగొట్ట లేఁడు
బద్ధకంబు కల్గు వానికి సుఖమేడ ? ||క||

అతని యిల్లుచూడ నవకతవకయౌను
నాశనంబువాని ననుచుకాఁడు
కనును వినును గాని కాదొక్కటియుఁ జేఁత ||క||

కోరుచుండు నెన్నొ గొంతెమ్మ కోర్కులు
చక్కఁజేయఁ జాలఁడొక్క పనిని
బద్ధకంబె వాని పాలిటి మిత్రుండు ||క||

బద్ధకంబువీడి బహుచాకచక్యాన
జీవితంబు సఫలఁ జేయువాఁడు
ఇంద్రపదవినొంది యిహలోక సుఖమొందు ॥క॥

సద్గుణ లిప్స.

శ్రేయమొందనీకు చిత్తానఁ గలఁతేని
నీదునూహలెల్ల నింగిదాఁకఁ
బెరఁగఁజేసి కరము వృద్ధినిఁ గాంచుమా ॥క॥

ఇప్పుడు నింగినంటు వృక్షంబు నొకయప్డు
నేలనణఁగియుండి నెగడెఁజుమ్ము
ఆకురాలఁజెట్టు లంకూరములనెత్తు ॥క॥

నీదు కృత్యమందు నీవె యగ్రిస్థాన
మందఁ దలఁతువేని యన్యజనుల
నిన్నుమించనీకు మెన్నకు నెఱసుల ॥క॥

మంచిపనులనిన్ను మించెడు నాతని
దూరదృష్టిలేక తూలనాడి
యణఁగఁ ద్రొక్కఁబోకు మన్యాయవర్తివై ॥క॥

మంచిదారినొరుల మించనెంచెడువాఁడు
ఉత్సుకతను జనుల నొనరఁజేసి
పటువు పంతమిడిన వాఁడుగా జయమొందు ॥క॥

అడ్డులెన్నియున్న ననసూయుఁడగువాఁడు
వృద్ధిచెందితాళ వృక్షమట్లు
ఖరకరాచ్ఛకాంతిఁ గన్నుల నిలుపును ॥క॥

గొప్పగొప్పవారి గూర్చి రాత్రులయందు
సూక్ష్మబుద్ధివాఁడు స్తుతియొనర్చి
పగళులందుఁదాను వర్తించు నారీతి ||క||

సద్గుణములలిప్పఁ జాలనుండినవాఁడు
పన్నుగపిలనెన్నొ పన్నిపన్ని
వాసినొసరఁజేసి ప్రఖ్యాతిఁగాంచుమా ||క||

ఈర్ష్యయున్నవాని హృదయంబు కఱకయి
క్రక్కుచుండుఁజేదుఁ బ్రక్కవాని
ప్రాభవంబువాని స్వాస్థ్యంబు చెఱుచురా ||క||

ఈర్ష్యకలిగి యొరుల 'హే'యను నాతండు
కుళ్ళికుళ్ళియింటఁ గుమిలికుమిలి
కంటఁదడినిబెట్టి మంటిపైఁ బొరలురా ||క||

పరునిమంచివానిఁ జెఱచును; ద్వేషంబు
క్రౌర్యమతనియెడఁదఁ గ్రాఁచుసతము
చిత్తశాంతివాని చెంతకు రాఁబోదు ||క||

మంచితనముమీఁద మఱిప్రేమ యుండమి
నీర్ష్యగలుగువార లెంచుచుందురు
పరులుగూడఁ దమ్ము వంటివారేయని ||క||

తన్ను మించువారి నెంచును గుంచింప
వారుసలుపుట్టిన పనులకెల్ల
జెడ్డయర్థములను జెప్పు నీర్ష్యాళువు ||క||

కలిగియుండు వాల మొలకువ తుంటరి
తనము చూపుటకును దఱచునీర్ష్య
చెందియుండునట్టి చెన్నంటి మనుజుండు ॥క॥

ఏవచెందియుండు రీ ష్యార్థుఁ గనిజనుల్
తన కుతంత్రములనె తానుజచ్చు
తనదు నల్లికలను జనిపోదె సాలీఁడు ॥క॥

దూ రా లో చ న.

కోరిచేయుమెప్పుడు దూరయోజనములు
సద్గుణముల కవియె సాధనములు
మానవునకు నవియె మార్గదర్శకములు ॥క॥

నీదునాల్క కీవు నెటికళె మిడియుంచి
పెదవులకును రక్ష పెట్టవోయి
దాన శాంతికెప్పుడు హానివాటిల్లదు ॥క॥

ఒరుల తప్పిదముల నూహించినగువేళ
నీదు తప్పిదముల నెమకిగనుము
నడువఁగలిగి నగుము పడువాని గతిగాంచి ॥క॥

వదరుఁబోతు తనము వలదురా యెన్నండు
తాపమునకు నద్ది కూపమగును
మానమునకుఁజాలు మాణిక్య మొందుండె ॥క॥

వదరుఁబోతుతనము వ్యథనుగల్గించురా
సంఘమునకు నెల్ల క్షణములోన
మాని ప్రల్లదములు పరిహాస్యమూలముల్ ॥క॥

నిన్నునీవయెపుడు నెన్నుకోఁ బోకుము
ఎదిరికద్ది మిగుల సేవఁ గొలుపు
నితరుఁ దూలనాడుటే హాని గూర్చురా ||క||

సరసమాడరాదు పసిమీఱియెన్నండు
మృదువుమీఱఁ దొంటి మితత చెడును
నాల్క నాఁచుకొనెడు నరుఁడుత్తముండురా ||క||

దుర్వ్యయంబు సేఁత దుఃఖమూలంబగు
వయసులోనఁ గూర్పవలయు ధనము
వార్ధకమున కదియె పనికి వచ్చునుగాదె ||క||

చెడ్డపనుల కెల్ల క్షేత్రంబు లోభంబు
మితము వ్యయముసేఁత మేలిగొనము
నీదుశ్రద్ధ యెల్ల నీపనిపై నుంచు ||క||

ఆటపాటలన్న హర్షంబు కడుఁజెంది
ధనము వ్యయముసేఁత తగవుగాదు
కనక హీననరుఁడు గవ్వకు కొఱఁగాఁడు ||క||

సిరుల పెంపు నీదు స్థితిఁ గప్పఁగానీక
మితము వ్యయము గూడ మ్రింగునట్టి
కోరికలను దరికిఁ గూర్పకే తిరుగుము ||క||

లేనిపోని సౌఖ్యమూనఁ గానెంచినఁ
గొంతకాలమునకు వంతచెంది
జీవనమ్ము లేక చీకాకు పడవలె ||క||

పెఱల యనుభవముల గురితించి జ్ఞానినై
భంగములను గాంచి భంగముడిగి
దినము దినము మిగుల దీపించి తిరుగుచు ॥క॥

సత్పరీక్షచేసి సరిసమ్ము పెఱవాని
కారణమ్ములేని కలఁత నొంది
యందఁబోకు మెపుడు నపసమ్మకమ్మును ॥క॥

న్యాయవర్తనుండె యాదర్శకుఁడు నీకు
హృదయ మందువాని నెల్ల యపుడు
ద్రవ్యరాశిపోలె దాఁచియుంచి కనుము ॥క॥

కీడు మేళ్ళు మఱియు చీడలు దుఃఖముల్
తేబరములు నొక్కరీతినుండు
జనుల కెల్లవానిఁ జెనకువాఁడె సుగుణి ॥క॥

స్థైర్యమొక కొలె కష్టజాలంబు సహియించి
నరుని దరికిఁజేర్చుఁ బరువుఁజేర్చు
నొంటివేఁడి యాఁకలోర్చి చను నెడారి ॥క॥

ఉన్నతాత్ముఁ డెపుడు ఖిన్నుండు గాఁబోఁడు
పెద్దదైవమునకు చేతు లొగ్గి
విధివిలాస మతఁడు వివిధంబుగా నెంచు ॥క॥

స్థిరుని గష్టరాశి కలవరపఱుపదు
దెబ్బదెబ్బ కతఁడు తెప్పిరిలును
ఒడ్డునఁ గల కొండ నుదధి కలంచునా ॥క॥

స్థైర్యమూను వాని చరణాలపైఁ బడు
విధివిధాన మెల్ల; వెలయు నతఁడు
కొండకొమ్మ వోలె దండిగా శిరమెత్తి ||క||

చేరి యెదురుకొనుచు జీవితక్లేశముల్
కదన వీరునట్లు బెదురులేక
వానిఁ దోలఁగఁ ద్రొక్కఁ బనుపడు జయములు ||క||

పైని బడెడు కష్టపంక్తి దా నొత్తిడి
క్రింద నోర్మి దింపు పొంది స్థిరుఁడు
దుస్సహాతల నెల్లఁ దోలఁగించుకొను చుండు ||క||

పిఱికివాఁడు తనదు పిఱికితనమ్ముచే
బేదతనమునకును బెండు వాఱు
తిట్లు మొట్లు వాఁడు తినునట్టి వంటకాల్ ||క||

కీడు సోఁక పంద గిజగిజ లాడురా
దారి తెన్ను లేక దడను జెంది
గాలితాఁక రెల్లు గడగడలాడదా? ||క||

కష్టములకుఁ బంద కటకటంబడుచుండు
దుఃఖములకు మిగులఁ దూలిపోవు
వేఱు యాశలేక వీధిని బడిపోవు ||క||

సంతుష్టి.

మనదు నునికి నెడఁద మనవాంఛితమ్ములు
సద్దయా స్వరూప చారుమూర్తి
తగినయట్లు యిచ్చి తనుపురా బెంగేల? ||క||

[illegible]ముకై[illegible] య[illegible] ప్రా[illegible]తేమ్ము[illegible]కు
న్యాయమైన యత్న యత్నములకు
ఫలము ప్రాప్తి గలుగ భగవాను దయయుండె ||క||

[illegible] యత్నములను మఱి ప్రయత్నములను
గలుగఁ తపాటువల్లఁ [illegible]ంచుచుండుఁ
[illegible]ష్టసౌఖ్యములను గడిచి[illegible] లేక ||

[illegible]కృతంబు [illegible] [illegible]
సుఖము లేదు భాగ్యభోగముల్
సంక[illegible]స్తోత్రములు చ[illegible] భోగముల్ ||క||

వినుఁగుఁ నొంటబోయు [illegible]
శ్రాంతిలేని దుఃఖసమితిఁ [illegible]
తనదు కష్టపాటు తలపోయుగా లేక ||క||

పైకి సంతసముగఁ [illegible] [illegible] [illegible]
నాకు లేదటంచు నవయఁబోకు
వానిలోని దుఃఖవారి మే మెఱుఁగుదు ||క||

కొద్దితోడఁ దృప్తి గొనుటయే జ్ఞానంబు
భాగ్యవృద్ధితోడ బాధ హెచ్చు
మనసు తృప్తినున్న మాణిక్యముల మూట ||క||

అధిక భాషలేల యకలుషాంతరంబు
మనుజ మాత్రునకును మందు కేని
దొరకదంచు నమ్మి తిరుగరా సతతంబు ||క||

జలజనేత్రుఁ డెన్న సౌశీల్యమనునట్టి
పరుగు పందెమిడియె నరులకెందు
నెవ్వఁడే చెందు నిత్యసంతోషంబు ||క||

ప్రత్యాశ — నిరాశ.

భావి లాభకాంక్ష ప్రత్యాశ కల్పించు
నిరిసి విరియనట్టి విరులపోల్కి—
నెండఁడ జడత గూర్చు నెల్లచోట్ల నిరాశ ||క||

నీదు కృత్యమీవు నెఱవేర్చు పట్టున
నాశజంటు కెడఁగ హర్ష దుఃఖ
ములను బొందకుండఁ దిరుగుమా ధీరత ||క||

సత్యసంధు మృతికి జంకఁడు గొంకఁడు
ఆమ్ము చఱచివచ్చుఁ గ్రమ్ములాడఁ
దప్పుఁజేసినవాఁడు తలఁకునా హరికేని! ||క||

చిత్తశాంతిఁబెడి తత్తరిల్లఁగఁ బోకు
నాశమీఁదనాశ నతుకుపఱచి
బ్రింగుడు పడఁబోకు మూఢవిశ్వాసాల ||క||

భయము వల్లఁగాదె భంగమౌ గార్యాలు
భయము చెందనేల భద్రమతికి?
ధైర్యమూని చేయఁదగనెగ్గు పనులెల్ల ||క||

సంతోష దుఃఖములు.

హృదయ మొఱఁగనట్టి ముదమొందఁగా బోకు
కుములఁ జేయునంత కుందుగనకు
మధిక హర్షదుఃఖ మనర్థంబు గాదురా ||క||

సొదలు చెప్పువాని సొదలకు విత్రైన
చెమట త్రోవఁబట్టి నడువరాదు
చెట్టతనము నిన్ను క్షీణింపఁగాఁజేయు ॥క॥

కష్టజాలమెల్లఁ గంజాక్షు కరుణారా
నెంచువాఁడెవఁడో? యెంచిచూడ
కష్టములకుఁ గ్రుంగఁ గారాదు రాయెన్న ॥క॥

నరుని జీవితానఁ దఱచుగాఁ గష్టాలు
సంభవించు వాని నరకుఁ గొనక
తిరుగువాఁడె చూడ ధీరుండు వీరుండు ॥క॥

ఈదురంచుఁ దలఁచు నేర్చుడీ మానవు
సిరులు చేరఁబోవు సిలుఁగు లేదవు
సిలుఁగు లాడవవాఁడు జీర్ణించిచచ్చురా ॥క॥

పిడుగు నెత్తిమీఁద బడుచున్న యప్పుడుఁ
దలఁక కధికతుష్టిఁ దలనునొగ్గి
స్థిరతఁజూపువాఁడె క్షేమంబులనుగాంచు ॥క॥

అతనికోప మతని నణఁచురా చెడగొట్టి
చుట్టుముట్టి యిండ్లఁ బట్టణముల
బడఁగఁగొట్టు పెద్ద సుడిగాలివోలెను ॥క॥

ఊరకుండు మీవె యుద్రేక మొదవుచో
నెట్టి పనిని గూడ ముట్టికొనక
కడు తుపానులోనఁ గంధిపైఁ బయనమా ॥క॥

కోపమునకు శిరము నేప్రొద్దు నొగ్గెడు
మానవుండు చెడును మాటలోనె
కోపి యోపలేక కోల్పోవుశక్తుల ॥క॥

అలుగు జ్ఞానహీనుఁ డవహేళనములకు
పాత్రుఁ డవలఁద్రోయు వానినెల్ల
గోప మణఁచుకంటె గుణమేమియునులేదు ॥క॥

కనికరము,

కరుణగల్గువాఁడు కనికరమన్ బూల
పేదవారిమీఁద వెదనుజల్లు
మాధవుండు పూల మహినిండఁజల్లఁడా ॥క॥

కనికరమునుగల్గు జనుఁడోము ఁ బేదల
కరుణలేనివాఁడు కటికవాఁడు
కటికవానినేల కరఁగించు ఛాగార్తి ॥క॥

ధవుఁడు లేక మరియుఁ దల్లిదండ్రులు లేక
కట్టుగుడ్డలేక కార్లువారిఁ
జేరఁ జీరి కరుణ జీవన మొసఁగుమా ॥క॥

పేదవాఁడు వ్యాధి బాధితుఁడై యుండఁ
గనియుఁ గననియట్లు చనఁగఁబోక
చేతనైన చేత చేయురా దయఁబూని ॥క॥

గుంట కనులతోడ నింటింటఁ దిరుగాడు
పేదవారిఁగన్న నీదుమనసు
కరఁగి నీరుగాదె కరుణాప్రవాహమై ॥క॥

న్యాయము మితభోగ త్యాగవినయములు
చెఱుపకుండ నీవు చేయుదేని
సిరులు నీకు నెపుడు సిలుఁగులఁ గూర్పవు ॥క॥

భావమందు శుద్ధి పల్కులఁ దీపును
పరువమందు నెంతొ మురిపెమునను
సొగసు చూపుగలుగు సుదతికి మ్రొక్కరా ॥క॥

శుభ్రవస్త్రములని సోమరిగాకుండ
మితముగాఁగఁ దినుచు సతము సరళ
భావమైన సతికి భావాన మ్రొక్కరా ॥క॥

గీతములనుపాడి కీలించి పూవులు,
జౌచి తెఱఁగి పలికి యణఁగి యుండి
సౌఖ్యశాంతులున్న సతులకు మ్రొక్కరా ॥క॥

చెడ్డనడత లేక గడ్డుతనములేక
వినయశీలములను వెలయు స్త్రీల
కన్న వేఱుస్వర్గమున్నదా యెటనైన? ॥క॥

గలుగకుండఁ బనులు పొరిగింట్ల కేఁగక
మగనియడుగులకును మడుగు లొత్తి
నిందలుడిగి తిరుగు నెలఁతకు మ్రొక్కరా ॥క॥

ఆడి పోయకుండ నాఁడుబిడ్డలఁ గూర్చి
యత్త కెఱఁగి మగని యాజ్ఞఁబూను
తరుణికన్న వేఱ దైవంబులేదురా ॥క॥

ప్రణయ మూర్తి యువిద పన్నీటిపువ్వంటి
జవ్వనమును వ్యయము సలుపఁబోక
చక్కనైన దారిఁ జనవలె మనవలె ||క||

కఱకుఁజూపు గలుగు మొఱకులఁ గనఁబోక
వారు పల్కుకొంటె పలుకువినక
శీలవతిగ బ్రతుకు స్త్రీరత్నముత్తమ ||క||

నోరు విప్పినపుడు శ్రీరంగనీతులు
చేఁత చేయునపుడు చెడిపెపనులు
గలిగి తిరుగరాదు కాంతల కెన్నండు ||క||

చుట్టనోటఁబెట్టి చొల్లును గార్చుచుఁ
దిరుగరాదు చుమ్ము తీవబోఁడి
తేనెబానలోనఁ దేయాకు నిడరాదు ||క||

పలుకులందుఁ దేనె తలఁపుల మృదులత
బట్టకట్టునందుఁ బరమరక్తి
కలుగునట్టి కాంతఁ గనుఁగొని మ్రొక్కరా ||క||

ప్రణయమునకు నిండ్లు పరిశుభ్రతకు దిండ్లు
సాహసమున్న పండ్లు చెఱకు తుండ్లు
చదువుకొన్న చెండ్లు సరిక్రొత్త పూఁబోండ్లు ||క||

సుగుణరాశియైన సుదతి నర్ధాంగిగాఁ
బడయఁ గల్గువాఁడె భాగ్యశాలి
నామెఁ దల్లియనెడు నర్భకుల్ ధన్యులు ||క||

గాంధి తిలకువంటి గారాబు బిడ్డలఁ
గాంచి దేశగరిమ మించఁజేయు
తరుణికన్న వేఱె ధన్యురా లెవ్వతె ॥క॥

దేశమునకెగాదు దేవునకునుగూడ
జన్మకారణంబు సతియకాదె
సతుల మతుల నెఱిఁగి సాఁకరా సతతంబు ॥క॥

విద్య నిచ్చు తరుణి విత్తమ్ము నిడుసతి
యగుటఁ జదువు ధనము మగువసొమ్ము
అట్టి స్త్రీకి మ్రొక్క నఘములెట్లుండురా ॥క॥

జాతు నెఱిఁగి మఱియు సత్త్వాలఁ గనుఁగొని
గార్హ్య పత్య మీవు గడపెదేని
స్వర్గమట్టులుండు సంసారమంతయు ॥క॥

సారహీనమైన సంసారమందున
సుఖము పొందనెంచు సుజనవరుఁడు
తన్నుఁబోలె సతిని నెన్నుకోవలెఁ జుమీ ॥క॥

సుగుణరాశియైన సుదతిసద్భర్తయుఁ
బుత్రకులును గూడఁ బుణ్యతములు
తల్లులకును దల్లి తరుణికి మ్రొక్కరా ॥క॥

పొదుపుగలిగి మఱియుఁ బొందికయును గల్గి
యిల్లు దీర్చునట్టి యింతికంటె
వేఱె త్రాత యెవరు వివరించిచూడఁగా ॥క॥

కార్యకాశంబు గలిగిన పూఁబోఁడి
భార్యయగుటకన్న భాగ్యమెద్ది?
స్త్రీలజాతు లెఱిఁగి యేలుకో నేర్పుతో ॥క॥

గురువులకును గురువు కోమలియే సుమ్ము
ఆదిగురువవైన యమ్మ నెఱిఁగి
పూజచేసి తేనిపోవురా పాపముల్ ॥క॥

కష్టములనుగూడఁ గళ్యాణములు చేసి
భర్తకష్టములను బాపివైచి
పరిణయ నాకమందు వరుఁదేల్చు స్త్రీధన్య ॥క॥

ఎడఁద నెడఁదయందు నేకంబుగావించి
కష్టసుఖము లొకటిగాఁగ సలుపు
రామగన్నవాఁడె రాముండు ధాత్రిపై ॥క॥

చిత్తశుద్ధిగలిగి శీలంబు మంచిదా
సుదతిఁ బెండ్లియాడ శుభము లొదవు
నాప్తురాలుగాని యర్ధాంగిఁ గోరకు ॥క॥

లేనిపోనినింద మానినిపైఁబెట్టి
కష్టపెట్టుచుంట కాదునీకు
తల్లి చెల్లెలట్లు తరుణిని గాంచరా! ॥క॥

ఒప్పిదమున భార్య తప్పిదమునుదీర్చి
చక్కఁబఱచుకొనుట చనును జతికిఁ
గార్యమునను దీర్పఁగడఁగుట దోషమా ॥కం॥

ఇంతికుండు సహజమ్మృదులత తలపోసి
సున్నితంపు సొబగు నెన్నికనిక
మందలింపఁబోఁడు మర్యాదవిడి భర్త ||క||

తల్లిదండ్రులట్లు తరుణియుఁ బురుషుని
ప్రేమఁ బాలుగొనుట, వెజ్జీమొజ్జీ
తగవు లెన్నొకలుగుఁ దత్త్వంబు తెలియరా ||క||

వెన్నెలందుఁదేలు కన్నెల సొఁగును
పిల్లలందుఁగల్గు విన్నఁదనము
దెలిసి మురియువాఁడె పరకవియనొప్పు ||క||

గాజుగ్లాసులోనఁ గళలూరు దీపంబు
కరణిఁ, గవులయందుఁ గవిత మెఱయుఁ
బరులు దానివెలుఁగు పరికించి మనవలె ||క||

గుడులు గోపురములు గూలినఁ గూలినఁగూలును
సత్కవిత్వమెపుడు చచ్చిపోదు
అక్షరములుక్షరమునందునా యెపుడేని ||క||

సత్కవిత్వమల్లఁజాలినఁ జాలురా
రాజ్యమేలు తలఁపు రాదునీకు
రాజుకంటె ఘనుఁడురా సత్కవీశుండు ||క||

జయతు జయతు నిత్యం వెల్లపూడ్యన్వవాయో!
వితరణగుణధుర్యో రామకృష్ణాభిధేయః
జయతు జయతు నిత్యం దుర్గమాంబాద్వితీయో
స్సుకవిజనవిధేయో తెల్గురాట్కావ్యగేయః

పండితరాజు వచనకృతులు

ఉత్తర రామాయణము 1943
గోరువంక 1948
మొగలిరేకు 1918
గాంధిశీలము 1948
నవకథావలి 1947
మనస్విని 1947
రత్నసుందరి 1947
ప్రతిజ్ఞ 1951
విజ్ఞాన సాగరుఁడు 1934
రతి రహస్యము
తపోభూమి 1945
నవజీవనము 1949
ఆంధ్రౌన్నత్యము 1954
వ్యాసావళి 1930

తెలుఁగురాజు కృతులు

రెండవ భాగము

(త్వరలో)

1 పతిభక్తి
2 రాజానందము
3 హరికారికావళి
4 పద్యకథలు
5 కీచక వధ
6 కరుణకము
7 జ్ఞానాంజలి (రెండవ భాగము)

—• ప్రతులకు •—

“ శ్రీవిక్రమ విలాసము ”

తణుకు.

రాయల ముద్రణాలయము, తణుకు. — 1954